తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-8-2017 బుధవారం సంపుటి :23 సంచిక : 182 పేజీలు :12 వెల : 5.00

ముంచుతున్న జీఎస్టీ!

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పనులకు బ్రేక్
కేంద్రం నుంచి అరకొర నిధులే
రూ.19 వేల కోట్లు పైనే లోటు
ప్రాజెక్టుల నిర్మాణాలపైనా ప్రభావం



ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 1: కేంద్రం విధించిన గూడ్స్ సర్వీస్ టాక్స్(జీఎస్టీ) విధానం రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పనులపై ప్రభావం చూపుతోంది. తెలంగాణ రాష్ట్రంనుంచి వేలకోట్ల రెవెన్యూ కేంద్ర ఖజానాలో జమ అవుతున్నప్పటికీ రాష్ట్ర ఖజానాకు అరకొరనిధులే కేంద్రం నుంచి అందుతున్నాయి.మొత్తంగా ఈ జిఎస్‌టివల్ల కేంద్రం నిధులు అధికంగా పెరుగుతున్నా, రాష్ట్రాలు ఇబ్బందులకు గురవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసినట్లుగా జిఎస్‌టి వల్ల నష్టపోయిన రాష్ట్రాలకు సమాన స్థాయిలో నిదులు భర్తీ చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినప్పటికీ అవి ఎప్పటికి అందుతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇది నేరుగా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల అమలుపై తీవ్రప్రభావం చూపుతున్నది.సకాలంలో నిధులు లభిస్తేనే ఆయా పనులకు నిధుల విడుదల చేసేందుకు వీలుకలుగుతుంది కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో జరుగుతున్న లోటుపాట్లను వివరించి కేంద్రం నుంచి తగిన తోడ్పాటును ఆశించినప్పటికీ ఫలితం కనిపించడం లేదు, పలు పనులకు నిధుల కొరత ప్రభావం చూపకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు అవసరమని రాష్ట్రం కేంద్రాన్ని అభ్యర్థించింది. కొన్ని రకాల వస్తువులపై పన్ను మినహాయుంపులను కూడా తెలంగాణ అభ్యర్థించింది. ఈ మేరకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ఎంపీలు పలుసార్లు కేంద్ర పెద్దలను కోరారు. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీని కలిశారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కూడా ప్రధాని నరేంద్రమోడీని కలిసి వినతి కూడా చేశారు. కేంద్రం మాత్రం ఎలాంటి హామీని ఇంత వరకు ఇవ్వలేదు. నీటిపారుదల, మిషన్ భగీరథ పనులతో పాటు ఇతర శాఖల్లోని ఇంజనీర్ల వర్క్సుకు జీఎస్టీ ప్రభావం తీవ్రంగానే ఉంది. ఇంజనీరింగ్ పనుల నిర్వహణకు కావాల్సిన మెటేరీయల్, యంత్రాలను కొనాలంటే వాటి ధరలు జీఎస్టీతో అత్యధికంగా పెరుగుతోంది. దీంతో ప్రభుత్వ నిధుల కేటాయింపుల్లో లోటు ఏర్పడే అవకాశం ఉంది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని పనులపై రూ.19వేల కోట్ల వరకు ప్రభుత్వంపై భారం పడవచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం చేనేత, బీడీ పరిశ్రమ, గ్రానైట్, వస్త్ర పరిశ్రమ, నీటిపారుదల, మిషన్ భగీరథ పనులను జీఎస్టీ నుంచి మినహాయించాలని కేంద్రాన్ని కోరుతున్నది.ఈ విషయంపై కేంద్రం నుంచి ఎలాంటి హామీ రాలేదు. వర్షాకాలంలో కాంట్రాక్టర్లు పలు ఇంజనీరింగ్ పనులు సహజంగానే నిలిపివేస్తారు.వర్షాలు పడనప్పుడు ఆ పనులను చేపట్టవచ్చు కూడా. కానీ ఇంజనీర్లు నిర్మాణ పనులను నిలిపివేశారు. ఇరిగేషన్ శాఖలో రూ.2,800 కోట్ల బిల్లులు ఆపేశారని, అదే మిషన్ భగీరథల పనులకు సంబంధించి ఏ బిల్లులు ఆపడం లేదని తెలుస్తోంది. 2018లోగా మిషన్ భగీరథ పనులు పూర్తి కావాలని సిఎం కెసిఆర్ కోరుతున్నారు. ఈ మేరకు పనులు పూర్తి చేసేందుకు అధికారులు, ఇంజనీర్లు యత్నాలు తీవ్రంగానే చేస్తున్నారు. ప్రతి ఇంటికీ నల్లా నీరు ఇస్తేనే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని సిఎం కెసిఆర్ స్వయంగా ప్రకటించిన నేపథ్యంలో మిషన్ భగీరథకు ప్రాధాన్యత పెరిగింది. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నట్లుగా ప్రజాహిత పనులకు జీఎస్టీ మినహాయింపులు ఇస్తేనే రాష్ట్రప్రభుత్వం అదనపు భారం పడకుండా ఉంటుందని

≫2



నీతిఆయోగ్ వైస్‌ఛైర్మన్ పనగారియా రాజీనామా

న్యూఢిల్లీ, ఆగస్టు1: నీతిఆయోగ్ వైస్‌ఛైర్మన్ అరవింద్ పనగారియా మంగళవారం తన పదవికి రాజీనామాచేసారు. సెప్టెంబరునుంచి ఆయన తిరిగి కొలంబియా యూనివర్సిటీ అధ్యాపక విభాగానికి వెళతారని అంచనా. అక్కడ ఆయన ఇండియన్ పొలిటికల్ ఎకానమి విభాగంలోప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. 2015 తొలినాళ్లలోనీతిఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా పనగారియా బాధ్యతలు స్వీకరించారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు ముఖ్య ఆర్థికవేత్తగాను, ఆర్థికశాస్త్ర ప్రొఫోసర్‌గాను పనిచేసారు. వర్సిటీఆఫ్‌మేరిల్యాండ్ కాలేజ్‌పార్క్‌లో ఆయన ప్రొఫెసర్‌గా పనిచేసారు. ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, యుఎన్‌సిడిఎడి వంటి సంస్థల్లో వివిధ హోదాల్లో పనిచేసారు. ఆర్థిక శాస్త్రంలో ప్రిన్స్‌టన్ వర్సిటీనుంచి పిహెచ్‌డి పొందారు. కొలంబియా

≫2

సాగు నీరు పుష్కలం



పెండింగ్ ప్రాజెక్టుల కింద ఈఏడాది ఆరున్నర లక్షల ఎకరాలకు నీరు
శ్రీరాంసాగర్ పునరుజ్జీవానికి 2 వేల కోట్లు!
10న సిఎం కెసిఆర్ శంకుస్థాపన
ఈప్రాజెక్టు కింద చివరి ఎకరానికీ నీరందించేలా ప్రభుత్వ నిర్ణయం
మీడియా సమావేశంలో నీటిపారుదల మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ) పునర్జీవన పథకానికి ఈనెల 10న ఉదయం 11 గంటలకు పోచంపాడు వద్ద సిఎం కేసిఆర్ శంకుస్థాపన చేస్తారని, 12 గంటలకు అక్కడే రైతులతో భారీ బహిరంగసభ జరుగుతుందని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. ఎస్సారెస్పీ పునర్జీవన పథకానికి రూ. వెయ్యి కోట్లు, ఆధునీకరణకు మరో వెయ్యి కోట్లు ప్రభుత్వం కేటాయించిందని ఆయన ప్రకటించారు. మంగళవారం టిఆర్‌ఎస్‌ఎల్పీలో ఏర్పాటుచేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మొత్తం ఈ 2వేల కోట్లతో పనులు చేపట్టి ఎస్సారెస్సీకి మొత్తం 14.5 లక్షల ఎకరాలకు అంటే చివరి ఎకరం వరకు రెండుపంటలకు సాగునీరు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈప్రాజెక్టు ద్వారా లబ్దిపొందనున్న ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, నల్గొం డ జిల్లాల రైతులు ఈసభలో పాల్గొంటారన్నారు. కాళేశ్వరం వరదకాల్వను రిజర్వాయరుగా మార్చుకొని దానిద్వారా ఎస్సారెస్పీ పునర్జీవన పథకానికి చిన్నచిన్న లిఫ్టుల ద్వారా నీటిసరఫరా సాగుతుందన్నారు. ఎస్సారెస్పీ తెలంగాణకు 112 టిఎంసిల సామర్థ్యం కలిగిన అతిపెద్ద నీటివనరని, ఉమ్మడి పాలకుల నిర్లక్ష్యం వల్లదాని సామర్థ్యం 80టిఎంసిలకు తగ్గిందన్నారు. ఎప్పుడో 1964లో చేపట్టిన ఈ ప్రాజెక్టును ఉమ్మడి పాలకులు పట్టించుకోలేదని ఫలితంగా సాగునీళ్లకు కాదుకదా..తాగునీటికే గతిలేకుండా పోయిందని మొసళ్లు కూడా బయటకు వచ్చాయన్నారు. 'మేడిగడ్డ పాయింట్ వద్ద నీళ్లు లేవనే సమస్యే ఉండదని, లక్షలాది క్యూసెక్కుల నీరుసముద్రం పాలవుతుందని కాలం అయినా.. కాకపోయినా.. వానపడినా.. పడకపోయినా.. అక్కడినుంచి నీటిని తీసుకోవచ్చని హరీష్‌రావు స్పష్టం చేశారు. ఎస్సారెస్పీ స్టేజ్-1 కింద 9.64 లక్షల ఎకరాలకు నీరిస్తామని అప్పటి ఉమ్మడి పాలకులు చెప్పారు కానీ ఒక్కరోజు కూడా ఇవ్వలేదన్నారు. ఎస్సారెస్పీ పునరుజ్జీవన పథకానికి భూసేకరణ అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి జవసత్వాలు ఇచ్చేలా సిఎం కేసిఆర్ ప్రత్యేక దృష్టి సారించి వరుస నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు.
టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉమ్మడి పాలకులు అస్తవ్యస్తం చేసిన విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టామని హరీష్‌రావు గుర్తు చేశారు. ముందు పగటిపూటే 9 గంటలు విద్యుత్ సరఫరా చేసి.. ఇప్పుడు 24 గంటల విద్యుత్ సరఫరాక పూనుకున్నామన్నారు. ఎరువులు విత్తనాల కొరతలేకుండా కేసిఆర్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. ఉమ్మడి పాలకుల హయాంలో ఎరువుల కొరత గురించి వార్తలు రాసిరాసి విలేకరుల చేతులే అరిగిపోయాయని ఆయన పేర్కొన్నారు. మూడేళ్లుగా ఈపరిస్థితి లేదని 5 వేల ఎకరాలకొక వ్యవసాయ విస్తరణాధికారి చొప్పున 2 వేల మందిని నియమించామన్నారు. రైతులకు సంబంధించి రూ.17 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. కోటి ఎకరాలకు సాగునీరిచ్చే లక్ష్యంతో కేసిఆరే స్వయంగా ఇరిగేషన్ ప్రాజెక్టులను డిజైన్ చేశారన్నారు. గ్రామాల్లో వ్యవసాయానికి పునర్జీవనం పోసేందుకు మిషన్ కాకతీయ పథకం ద్వారా

≫2



గురుకుల డిగ్రీ లెక్చరర్ల పరీక్షకు తొలగిన అడ్డంకి
స్టే ఎత్తివేసిన హైకోర్టు


హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. రాష్ట్రంలోని గురుకుల డిగ్రీ కళాశాలల్లో ఖాళీల భర్తీ కోసం నిర్వహించాల్సిన డిగ్రీ లెక్చరర్ల రాత పరీక్షకు మార్గం సుగమనమైంది. ఈ అంశంపై ఉన్న స్టేను సోమవారం హైకోర్టు ఎత్తివేసింది. దీంతో రెండో వారాలలో పరీక్షను నిర్వహించేందుకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ సన్నాహాలు చేస్తోంది. రాష్ట్రంలోని గురుకుల డిగ్రీ కాలేజీల్లో 500లకు పైగా లెక్చరర్ల భర్తీకి టిఎస్‌పిఎస్సీ గతంలో నోటిఫికేషన్ విడుదల చేసింది. గత జులై 30వ తేదీన ఈ పరీక్షను నిర్వహించ తలపెట్టింది. అయితే ఈ ఉద్యోగాల్లో మహిళలకే

≫2



10లో

పాక్ ఆపద్ధర్మ ప్రధానిగా షాహిద్ అబ్బాసీ
ఎన్నుకున్న పార్లమెంటు



సిసిఎంబి ఫౌండర్ డైరెక్టర్ డాక్టర్ భార్గవ కన్నుమూత

ఉప్పల్ (హైదరాబాద్), ఆగస్టు 1 ప్రభాతవార్త: సిసిఎంబి వ్యవస్థాపక డైరెక్టర్, పద్మభూషణ్ డా.పుష్పమిత్ర భార్గవ(89) మంగళవారం సాయంత్రం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మంగళవారం మృతి చెందినట్లు సిసిఎంబి శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. గతంలో ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ప్రస్తుతం ఆయన ఉప్పల్ ప్రశాంత్‌నగర్ కాలనీలోని నివాసంలో ఉంటున్నారు. సిసిఎంబి డా.పి.ఎం.భార్గవ మాడ్రన్ బయాలజీ, బయోటెక్నాలజీపై అనేక పరిశోధనలు చేశారు. దేశంలోనే మొదటిసారిగా హైదరాబాద్‌లో 1977లో సిసిఎంబి అధునాతన ల్యాబ్‌లతో ప్రారంభించడంలో ఆయన ఎంతో కృషి చేశారు. 1928 ఫిబ్రవరి 22న అజ్మీర్‌లో జన్మించిన డా.పి.ఎం.భార్గవ విద్యాభ్యాసం వారాణాసి, లక్నో, అలహాబాద్‌లో జరిగింది. లక్నో యూనివర్సిటీ నుంచి ఎమ్మెస్సీ పట్టా అందుకున్న

≫2



మంగళవారం సిట్ విచారణకు హాజరైన నటుడు నందు

ఏం తేలింది?

డ్రగ్స్ కేసులో ముగిసిన సినిమా వ్యక్తుల మొదటి దఫా విచారణ
చివరి రోజున హాజరైన నటుడు నందు
కెల్విన్ సహా ఇతర నిందితులపై ఛార్జిషీట్ దాఖలుకు సిద్ధమతున్న ఆబ్కారీ శాఖ

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన మాదకద్రవ్యాల మాఫియాపై అబ్కారీ శాఖ మొదటి దఫా విచారణ ముగిసింది. మంగళవారం జరి గిన చివరి రోజు విచారణకు యువ హీరో నందు హాజరు కాగా అతడిని సిట్ అధికారులు మూడు గంటల పాటు భిన్న అంశాలపై ప్రశ్నించారు. కాగా డ్రగ్స్ మాఫియా వ్యవహారంలో తొలి అంకం విచారణ పూర్తవడంతో ఈ కేసుకు సంబంధించి నిందితులపై ఛార్జిషీటు దాఖలు చేసేందుకు అబ్కారీ శాఖ సన్నద్ధమవుతోంది. ఈ కేసులో మొదటి ముద్దాయిగా వున్న కెల్విన్ మార్కన్సన్ అలియాస్ కెల్విన్‌తో పాటు అతని ముఠా సభ్యులు జీషాన్, అబ్దుల్ వాహీద్, అబ్దుల్ కుద్దూస్‌లతో పాటు నెథర్లండ్‌కు చెందిన మైక్ కమింగా, నగర వాసి పియూష్ ఇంకొందరు నిందితులుగా వుండడం తెలిసిందే. డ్రగ్స్ మాఫియాపై అబ్కారీ శాఖ మూడు వేరు వేరు కేసులు నమోదు చేయగా ఈ కేసులకు సంబంధించి 17 మందిని అరెస్టు చేసి, వీరి వద్ద నుంచి పెద్ద ఎత్తున కొకైన్, ఎల్ఎస్‌డి తదితర మాదకద్రవ్యాలను కూడా స్వాధీనం చేసుకోవడం విదితమే. దీని తరువాత వెలుగు చూసిన ఆధారాల కారణంగా టాలీవుడ్‌కు చెందిన 12 మంది ప్రముఖులను, ఇతర రంగాలకు చెందిన మరో 17 మందిని అబ్కారీ శాఖ విచారించింది. ఈ విచారణ పూర్తవడంతో తదుపరిగా నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేసేందుకు రెడీ అవుతున్న అబ్కారీ శాఖ ఇదే సమయంలో విచారణ కోసం వచ్చిన వారిని సాక్షులుగా పేర్కొనే అవకాశాలు వున్నాయి. ఇదిలావుండగా డ్రగ్స్ మాఫియా వ్యవహారంలో పట్టుబడ్డ మూడు ముఠాలలో కెల్విన్ ముఠాతో లింకులున్న వారిని విచారించిన అబ్కారీ శాఖ మలి దఫాగా పీయూష్, కమింగా ముఠాలతో సంబంధాలున్న వారిని విచారించే అవకాశాలున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా వెలుగు చూసిన డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపుతున్న అబ్కారీ శాఖ నెల రోజు హడావిడి తరువాత ఎట్టకేలకు మొదటి దఫా విచారణను ముగించింది. జులై రెండవ తేదీన బోయిన్‌పల్లి ప్రాంతంలో నైజీరియన్ కెల్విన్ ముఠా మొదటగా పట్టుబడడం తెలిసిందే. దీని తరువాత మల్కాజిగిరిలో పియూ ష్ అనే మరో స్మగ్లర్ దొరికిపోవడం విదితమే. ఈ రెండు ఘటనల తరువాత డచ్ వాసి మైక్ కమింగా పట్టుబడ్డాడు. ఇలా నెల రోజుల వ్యవధిలో మూడు వేరు వేరు ప్రాంతాలలో మాదకద్రవ్యాల స్మగ్లర్లు దొరికిపోయారు. ఇందులో కెల్విన్ ముఠా టాలీవుడ్‌కు మాదకద్రవ్యాలు సరఫరా చేసినట్లు ఆరోపణలు రావడం తెలిసిందే. ఈ నేప థ్యంలోనే 12 మంది టాలీవుడ్ ప్రముఖులను అబ్కారీ శాఖ వరుసగా విచారించి కెల్విన్ ముఠాతో వారికున్న లింకులను నిగ్గు తేల్చింది. ఇందులో ప్రముక దర్శకుడు పూరి జగన్నాథ్‌తో పాటు క్యారక్టర్ నటుడు సుబ్బరాజు, యువ హీరోలు నవదీప్, తరుణ్, హీరోయిన్లు చార్మి కౌర్, ముమైత్ ఖాన్‌లకు డ్రగ్స్ స్మగ్లర్లతో సంబంధాలున్నా యని అబ్కారీ శాఖకు ఆధారాలు లభించినట్లు వార్తలు కూడా వచ్చాయి. ఈ క్రమంలోనే పూరితో పాటు సుబ్బరాజు, తరుణ్‌ల రక్త నమూనాలను, తల వెంట్రుకలను, గోళ్లను అబ్కారీ శాఖ సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపారు. కెల్విన్ ముఠా టాలీవుడ్ ప్రముఖులతో పాటు జంట నగరాలలోని పలు కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు కూడా మాదకద్రవ్యాలను సరఫరా చేసిందని అబ్కారీ శాఖ తేల్చింది. ఈ క్రమంలోనే ఆయా పాఠశాలల

≫2



డిగ్గీ ఔట్

తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తొలగింపు
రామచంద్ర కుంతియాకు బాధ్యతలు
షిండే వస్తాడనుకుంటే.. ఇలా చేశారేంటని అయోమయంలో కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జీగా ఉన్న దిగ్విజయ్‌సింగ్‌పై వేటు పడింది. మంగళవారం దిగ్విజయ్‌ను ఇంచార్జీ పదవి నుంచి తొలగించి, ఆయన స్థానంలో మరో సీనియర్ నేత ఏఐసిసి కార్యదర్శి రామచంద్ర కుంతియాను తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీగా నియమిస్తూ ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఒక ప్రకటను విడుదల చేసింది. కుంతియాకు సెక్రటరిగా మరో నాయకుడు సతీష్ జార్కీహోలీని నియమితులైయ్యారు. సంచలన వ్యాఖ్యలకు కేంద్రబిందువైన దిగ్విజయ్‌సింగ్ తన పదవీ కాలంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. తెలంగాణ సర్కారు వైఫల్యాలపై తెలంగాణ కా ంగ్రెస్ నేతల కంటే ఎక్కువగా ఇంత కాలం దిగ్విజయ్‌సింగ్ వ్యాఖ్యలు చేసి సర్కారుపై ఆధారాలతో సహా విమర్శలు గుప్పించారు. ఐసిస్ సానుభూతి పరుల విషయంలో, ఇటీవల వెలుగు చూసిన డ్రగ్స్ రాకెట్ కేసు, మియాపూర్ భూకుంభకోణం, పోలీసు వాహనాల కొనుగోలు విషయంలో ఇలా పలు సందర్భాల్లో ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అవడంతో పాటు తెలంగాణ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాయి. కెటిఆర్‌పై దిగ్విజయ్‌సింగ్ చేసిన ట్వీట్‌లు సంచలనం

≫2

కాళేశ్వరం ప్రాజెక్టుకు గ్రీన్ ట్రిబ్యునల్ గ్రీన్‌సిగ్నల్

2లో

బాలుని బలిగొన్న బడి బస్సు



మల్లిక్ (ఫైల్)

సరూర్‌నగర్ (హైదరాబాద్), ఆగస్టు 1 ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు స్కూల్ బస్ కింద పడి ఓ పసి బాలుడు దుర్మరణం పాలయ్యాడు. ఈ విషాదకర సంఘటన నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. చంపాపేట్ నారాయణ స్కూల్‌లో వైస్ ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న రమేష్

≫2

ఖరారైన భద్రాద్రి ఆలయ తుది నమూనా

మాస్టర్ ప్లాన్ అద్భుతంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేసిన చినజీయర్‌స్వామి

సిఎం ఆమోదముద్ర పడగానే టెండర్లు



భద్రాద్రి ఆలయ నమూనాను పరిశీలిస్తున్న చినజీయర్‌స్వామి. చిత్రంలో మంత్రి తుమ్మల తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: భద్రాద్రి ఆలయ అభివృద్ధి తుది నమూనా సిద్ధమైంది.ఆలయ మాస్టార్‌ప్లాన్‌ను పరిశీలించిన చిన జీయర్‌స్వామి అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. భద్రాద్రి ఆలయాన్ని టెంపుల్ సిటీగా మార్చాలన్న సిఎం కేసిఆర్ సూచనల మేరకు అరిటెక్ట్ ఆనంద్‌సాయి నమూనాలను రూపొందించారు. ఈనమూనాలు ఆగమశాస్త్రం ప్రకారం లేవని..కొన్నిమార్పులు, చేర్పులు చేయాలని ఆలయ వేద పండితులు సూచించారు. వారి సూచనలను పరిగణలోకి తీసుకున్న అర్కిటెక్ట్ ఆనంద్‌సాయి తుది నమూనాలను ఖరారు చేశారు. ఆనమూనాలను చిన జీయర్‌స్వామికి చూపించారు. సోమవారం రాత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరరావు, ఆలయ ఈవో శ్రీనివాస్తఓపాటు వేద పండితులు హైదరాబాద్‌లో చిన జీయర్‌స్వామిని కలిశారు. సిద్ధమైన భద్రాద్రి ఆలయ తుది నమూనాలను జీయర్ స్వామికి చూపించి ఇంకా మార్పులు, చేర్పులు ఉన్నాయెమో సూచించాలని కోరారు. ఆలయ నమూనాను పరిశీలించిన చినజియర్ స్వామి అద్భుతంగా ఉందని కొనియాడటమేకాకుండా మాస్టర్ ప్లాన్‌పై సంతృప్తిని వ్యక్తం చేస్తూ చిన్న సూచనలు చేశారు.
మూడు ప్రాంగణాలకు సంబంధించి మొదటి ప్రాంగణాన్ని మాత్రం రాత్రి కట్టడంతో నిర్మించాలని చినజీయిర్ స్వామి సూచించారు. ఇక రెండు, మూడు ప్రాంగణ నిర్మాణాలు ఇటుకలతోనైనా కట్టవచ్చని దాన్ని పెద్ద పట్టింపులు ఏవీ ఉండవన్నారు. అలాగే అర్కిటెక్ట్ ఆనంద్‌సాయి, వేద పండితులు తీసుకొచ్చిన మాస్టర్‌ప్లాన్‌పై తన సందేశంతోపాటు సంతకం చేశారు చినజీయర్ స్వామి. యాదాద్రి తరహాలో భద్రాద్రిని కూడా టెంపుల సిటీగా మార్చాలన్న సిఎం ఆదేశాల మేరకు శరవేగంగా మాస్టర్‌ప్లాన్ రెడీ చేశామని..తుది నమూనా సిద్ధమాయ్యక మరోమారు చినజీయర్ సలహా తీసుకోవాలన్న కేసిఆర్ సూచన మేరకు ఆయన్ను మంత్రి తుమ్మల కలిశారు. తుది నమూనాపై జీయర్‌స్వామి సంతృప్తి వ్యక్తం చేసినందుకు నాగేశ్వరరావు సంతోషం వ్యక్తం చేశారు. దేవాలయ పునర్నిర్మాణం ఆగమన శాస్త్రం ప్రకారం చేస్తున్నామని..మూఢ వీధుల నిర్మాణానికి సంబంధించి కొందరు ఇళ్ల కోలోతున్న వారికి మెరుగైన ప్యాకేజీని అందించాలని ఆయలయ ఈవోను మంత్రి ఆదేశించారు.
కాగా భద్రాద్రి మాస్టార్‌ప్లాన్‌కు చినజీయర్‌స్వామి కూడా సమ్మతి తెలపడంతో దీన్ని వెంటనే సిఎం కేసిఆర్‌క పంపించాలని ఆర్కిటెక్ట్ ఆనంద్‌సాయి, అధికారులను మంత్రి ఆదేశించారు. భద్రాద్రి తుది మాస్టర్‌ప్లాన్‌కు సిఎం కేసిఆర్ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వాల్సి ఉంది. సిఎం ఆమోదముద్ర పడగానే.. ఆవెంటనే టెండర్లను ఖరారు చేయాలని మంత్రి ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టుమాసంలోనే పనులన్నీ పూర్తిచేసి టెండర్లకు వెళ్లాలని మంత్రి సూచించారు. వీలైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను కూడా పూర్తిచేసి త్వరలోనే టెంపుల్ సిటీకి శంకుస్థాపనకు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

కాళేశ్వరానికి గ్రీన్ ట్రిబ్యునల్ గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్ ఆగస్టు 1, ప్రభాతవార్త: కాళేశ్వరంప్రాజెక్టు పనులకు గ్రీన్‌ట్రిబ్యునల్‌లో ఊరట లభించింది. ఈ ప్రాజెక్టు పనులకు పర్యావరణ, అటవీ అనుమతులు లేవని తక్షణం ఈ పనులు నిలిపివేయాలని కోరుతూ గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ సంపత్‌కుమార్ ధర్మాసనం గ్రీన్ ట్రిబ్యునల్ పిటిషనర్ వాదనను తోసిపుచ్చింది. ఈ ప్రాజెక్టు పనులను నిలిపివేయాలని ఇప్పటికిప్పుడు ఆదేశాలివ్వలేమని స్పష్టం చేసింది. పిటిషనర్ లేవనెత్తిన అంశాలపై ప్రభుత్వం ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోతే అప్పుడు మధ్యంతర ఉత్తర్వులపై విచారణ జరుపుతామని తెలిపింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది. కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టు అయినప్పటికి ఎలాంటి పర్యావరణ అనుమతులు తీసుకోలేదని పిటిషనర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషనర్ తరపు న్యాయవాది దీనినే ప్రముఖంగా ప్రస్తావించి పనులను నిలిపివేస్తూ ఆదేశాలివ్వాలని కోరారు. అయితే కాళేశ్వరం పనులు గతేడాది జనవరిలోనే మొదలయ్యాయి. జనవరిలో పనులు మొదలయితే ఇప్పుడు ట్రిబ్యునల్‌కు వచ్చారేంటి అంటూ ధర్మాసనం వారిని ప్రశ్నించింది. అయితే పిటిషనర్ లేవనెత్తిన అంశాలపై పది రోజుల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ఆదేశించింది.

10న పోచంపాడులో కెసిఆర్ బహిరంగ సభ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు1: టిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈనెల 10న పోచంపాడులో మరో బహిరంగ సభ నిర్వహించేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది. ఈసారి రైతులతో భారీ ఎత్తున నిర్వహించాలని భావిస్తున్నారు. ఈ సభకు 5 లక్షల మంది వరకు రైతులను తరలించేందుకు అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ మేరకు మంత్రులకు ఈ బాధ్యత అప్పగించారని అంటున్నారు. ఈ సభ దా ్వరా రైతులకు ఇచ్చే ఎకరాకు 8వేల రూపాయల పథకం విధివిధానాలను ప్రకటించడంతో పాటు రైతు సంఘాలు,సొసైటీల ద్వారా ఈ పథకం అమలు తీరును వివరించాలని యోచి స్తున్నారని అంటున్నారు.ఇదే సమయంలో పోచంపాడు ప్రాజెక్టు అభివృద్ధి పనులపై మాట్లాడే అవకాశం ఉందని తెలుస్తోంది.

వచ్చే జూన్ నాటికి ఇరిగేషన్‌కు 12500మె.వా విద్యుత్: మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్ ఆగస్టు 1, ప్రభాతవార్త : వచ్చే ఏడాది జూన్ నాటికి రాష్ట్రంలో ఇరిగేషన్ అవసరాలకు 12500మెగావాట్ల విద్యుత్ అవసరమవుతుందని మంత్రి హరీష్‌రావు తెలిపారు. మంగళవారం జలసౌధలో విద్యుత్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. 2018 జూన్ వరకు కాళేశ్వరం పంపింగ్ స్టేషన్లు పనిచేస్తాయని ఆలోగా విద్యుత్ సరఫరా సంబంధించిన పనులను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అవసరమైన విద్యుత్ సరఫరాకు సంబంధించిన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్యాకేజీల వారీగా పంపింగ్ స్టేషన్ల పనులను లక్ష్యంగా పెట్టుకుని పూర్తి చేస్తున్నామన్నారు. ఈ సమయాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సంస్థలు తమ పనులను వేగవంతం చేయాలని చెప్పారు. వచ్చే ఏడాది డిసెంబర్ వరకు ప్యాకేజీ-6 పనులను పూర్తి చేస్తామన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పంప్‌హౌజ్‌ల పనులు పుంజుకున్నాయని వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తవుతాయని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 6,8ప్యాకేజీల పంప్‌హౌజ్ నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనుల్లోనూ రిజర్వాయర్ల మీదుగా వెలుతున్న 220కెవి,132కెవి, 33కెవి విద్యుత్ లైన్లను తరలించాలని చెప్పారు.

ఏం తేలింది?

యాజమాన్యాలను మందలించి మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన పలువురు విద్యార్థులకు కౌన్సిలింగ్‌తో సరిపుచ్చింది. కెల్విన్ ముఠా చిట్టా చాలా పెద్దదిగా వున్నా అబ్కారీ శాఖ దీనిని నిశితంగా పరిశీలించి కొందరిని మాత్రమే విచారణకు పిలిచింది.
కెల్విన్ ముఠా విషయం ఇలావుంచితే పీయూష్ ముఠా నేరాలు మరో రకంగా వున్నాయి. సంపన్న వర్గాలను, మధ్య తరగతి వర్గాలను టార్గెట్ చేసుకున్న పీయూష్ ముఠా చాలా మందికి డ్రగ్స్ అలవాటు చేసిందని తేలింది. పీయూష్ ముఠాతో మీడియా సిబ్బందికి సంబంధాలున్నాయని కూడా వార్తలు వచ్చాయి. ఈ ఉదంతంలో మీడియా సిబ్బందికి అబ్కారీ శాఖ నోటీసులు జారీ చేసినా వారిని విచారించలేదు. అసలు పీయూష్ ముఠాతో లింకులున్న వారిని ఎవరిని కూడా విచారణకు పిలవక పోవడం గమనార్హం. పీయూష్ ముఠా తరువాత హైదరాబాద్‌లో పట్టుబడ్డ మరో బడా డ్రగ్స్ స్మగ్లర్ డచ్ దేశానికి చెందిన మైక్ కమింగా. ఇతను జంట నగరాలలోని బడా కంపెనీలు ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ కంపెనీలలోని ప్రముఖులకు మాదకద్రవ్యాలు అందించే వాడని అబ్కారీ శాఖ తేల్చింది. పీయూష్, కమింగా ముఠాలతో సంబంధాలున్నవారు హైదరాబాద్‌లో చాలా మంది వున్నారని అబ్కారీ శాఖ భావిస్తోంది. వీరందరిని మలి దఫా విచారణకు పిలిచే అవకాశాలున్నాయి. రెండవ దఫా విచారణ ఎప్పుడన్నదీ ఇంకా వెల్లడి కాలేదు. వారం పది రోజుల్లో రెండవ దఫా విచారణ మొదలుకావచ్చని తెలిసింది. ఈ విషయంలో అబ్కారీ శాఖ గోప్యత పాటిస్తుండడం గమనార్హం. ఇదిలావుండగా డ్రగ్స్ కేసులో అరెస్టయిన 17 మంది ప్రస్తుతం చంచల్‌గూడ, చర్లపల్లిజైళ్లలో వుండగా వీరందరిపై చార్జిషీటు దాఖలు చేసేందుకు ఏర్పాట్లు చేయసాగారు. 90 రోజుల్లో ఛార్జిషీటు దాఖలు చేయాల్సి వుండడంతో ఆలోపే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అబ్కారీ శాఖ అధికారులు నిర్ణయించారు.

నాకు డ్రగ్స్‌తో సంబంధాలు లేవు...నేను అమాయకుడిని

కాగా సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరైన యువ హీరో ఆనంద్ కృష్ణ అలియాస్ నందు మాదకద్రవ్యాల మాఫియాతో తనకు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించినట్లు సమాచారం. తాను పబ్‌లకు వెళ్లే మాట నిజమే అయినా అక్కడ ఏనాడు డ్రగ్స్ తీసుకోలేదని, ఈ విషయంలో ఎవరి ప్రమేయం ఏమిటన్నదీ తనకు తెలి యదని అతను వెల్లడించాడని తెలిసింది. సిట్ అధికారులు అతన్ని మూడు గంటల పాటు భిన్న అంశాలపై ప్రశ్నించారు. నవదీప్ నిర్వహించే పబ్‌లకు ఎన్నిసార్లు వె ళ్లావు...? కెల్విన్ ముఠాకు నీకు వున్న లింకులేమిటీ..? టాలీవుడ్‌లో ఎవరెవరికి మాదకద్రవ్యాల అలవాటు వుంది...? అని సిట్ అధికారులు నందును ప్రశ్నించారని తెలిసింది. సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలకు కొంత ఇబ్బంది పడ్డ నందు చివరకు ఈ వివాదంతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పాడని తెలిసింది. కాగా విచా రణకు ముందు సిట్ కార్యాలయం వద్ద వున్న అమ్మవారి దేవాలయానికి పూజలు చేసిన నందు విచారణ ముగిసిన తరువాత మీడియాతో మాట్లాడకుండా వెళ్లిపోయాడు.

డిగ్గీ ఔట్

సృష్టించాయి. డ్రగ్ కేసులో కెటిఆర్ మిత్రులపై ప్రభుత్వం చర్యలు ఉంటాయా అంటూ ఆయన చేసిన ట్వీట్లపై దిగ్విజయ్‌కి మతిభ్రమించిందంటూ, రిటైర్ అవ్వాలంటూ కెటిఆర్ వ్యాఖ్యలు చేశారు. దీంతో కాంగ్రెస్, టిఆర్ఎస్ నేతల మధ్యమాటల యుద్ధం నడిచింది. ఇలా పలు సందర్భాల్లో ఆయన వ్యాఖ్యలు సంచలనం సృష్టించడంతో పాటు పార్టీలోనే అంతర్గత చర్చకు దారి తీసాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ఇటీవల డిగ్గీ కొరకరాని కొయ్యలా తయారైయ్యారనే వాదనలు ఉన్నాయి. ఆయన సంచలన వ్యాఖ్యలు ఇబ్బంది పెడుతున్నాయని పలు మార్లు ఎఐసిసి అధినాయత్వంతో మొరపెట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. రాష్ట్ర పార్టీలో గ్రూపులను ప్రోత్సహిస్తున్నారని కొందరంటే, ఒకే సామాజిక వర్గానికే పెద్ద పీఠ వేస్తున్నారని మరికొందరు దిగ్విజయ్‌సింగ్‌పై కొంత ఆగ్రహంతో ఉన్నారు. ఆయన నిర్ణయాల వల్లే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చినా అధికారంలోకి రాలేకపోయిందనే వాదనలు సైతం కాంగ్రెస్ సీనియర్ నేతలు బాహాటంగా విమర్శలు చేస్తున్నారు. మరోవైపు కొప్పుల రాజుకు, దిగ్విజయ్ సింగ్‌కు మధ్య పొసగక పోవడం వల్లే డిగ్గీపై వేటు పడిందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా ద్విగ్విజయ్‌ను పక్కన పెట్టిన ఎఐసిసి రామచంద్రకుంతియాను తెరపైకి తీసుకు రావడంతో పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి స్థాయి నేతను తెలంగాణ ఇంచార్జీగా వేయకుండా కార్యదర్శి స్థాయినేత కుంతియాను ఇంచార్జీగా ప్రకటించడం వెనుక అంతర్యం ఏంటో తెలియక కాంగ్రెస్ నేతలు అయోమయంతో తలలు పట్టుకుంటున్నారు. తెలంగాణ ఇంచార్జీగా నూతనంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సుశీల్‌కుమార్‌షిండే రానున్నారనే ఇటీవల ప్రచారం జరుగుతున్న క్రమంలో కుంతియాకు అవకాశం కల్పించడం వెనుక మతలబు ఏంటనేది అంతుపట్టకుండా ఉంది. రాజకీయ వ్యూహాలు చేయడంలో దిట్ట అయిన తెలంగాణ సిఎం కెసిఆర్‌ను, కాంగ్రెస్ పార్టీ ఎదుర్కోనేలా పురికొల్పే నాయకత్వం కుంతియా నిర్వహించగలరా అనే సందేహం ఆపార్టీ నేతలకే వస్తోంది. ఏదేమైనా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం తీసుకున్న ఈ నిర్ణయం తాత్కాళికమా కాదా అనేది పార్టీ నేతలకే అంతుపట్టకుండా ఉందనేది నిర్వివాదాంశం.

ముంచుతున్న జిఎస్టీ!

ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. అందుకనే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మినహాయింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎదురు చూస్తున్నది. కేంద్రం నుంచి స్పష్టత వచ్చే వరకు ఇంజనీరింగ్ పనుల బిల్లుల చెల్లింపులను నిలిపివేసినట్లు తెలుస్తోంది. బిల్లుల చెల్లింపులు పెండింగ్‌లో పడటంతో ఇంజనీరింగ్ పనులను కూడా కాంట్రాక్టర్లు నిలిపివేస్తున్నారని, దీంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న వివిధ ప్రాజెక్టుల పనులు నత్తనడకన సాగే అవకాశం ఉందంటున్నారు.

వారం - వర్జ్యం

2-8-2017 బుధవారం
హేవళంబి నామ సంవత్సరం,
దక్షిణాయనం,
శ్రావణమాసం, శుక్లపక్షం
దశమి మ. 2.16
అనూరాధ సా. 4.34
రా. మ. 12.00-1.30
దు. ఉ. 11.42-12.33
వ. రా. 10.47-12.33

బాలుని బలిగొన్న బడి బస్సు

యాదవ్ భార్య లలిత, కూతురు మోక్ష (4), కుమారుడు మల్లిక్ (2)లతో కలిసి మీర్‌పేట్ శివాహిల్స్‌లో నివసిస్తున్నాడు. అయితే కూతురు మోక్ష బిఎన్‌రెడ్డినగర్ వెళ్ళే దారిలో ఉన్న వినాయక హిల్స్‌లోని విద్యా భారతి విద్యాలయంలో యుకెజి చదువుతున్నది. అయితే ప్రతి రోజూ మోక్ష ఇంటికి సమీపంలోకి వచ్చే స్కూల్ బస్సులో వెళ్తుంటుంది. ఇదిలా ఉండగా రోజూ మాదిరిగానే మంగళవారం ఉదయం ఇంటి సమీపంలో వచ్చిన స్కూల్ బస్సు (నెం.టిఎస్07యుఇ 3044)లోకి తల్లి లలిత తన కూతురు మోక్షను పంపించింది. అయితే తల్లి వెంట బస్సు వద్దకు వచ్చిన కొడుకు మల్లిక్ బస్సు ముందుకు వెళ్ళడం ఎవ్వరూ గమనించలేదు. డ్రైవర్ కూడా చూసుకోక బస్సును ముందుకు నడపడంతో బస్సు ముందున్న బాలుడి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సమాచారం అందుకున్న మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ రంగస్వామి సంఘటనా ప్రాంతాన్ని సందర్శించి బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ప్రమాదానికి కారకుడైన బస్ డ్రైవర్‌పై 304 ఎ సెక్షన్ కింద కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

లెక్చరర్ల పరీక్షకు తొలగిన అడ్డంకి

అర్హత కల్పించడంపై కొందరు నిరుద్యోగ పురుష అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో గత జులై 30 జరగాల్సిన గురుకుల డిగ్రీ లెక్చరర్ల రాత పరీక్షపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు విధించింది. దీంతో ప్రభుత్వం తరుపున కోర్టుకు తాజాగా వివరణ ఇవ్వడంతో దానితో ఏకీభవించిన కోర్టు ఆ స్టే ని ఎత్తివేయడంతో ఈ పరీక్షకు మార్గం సుతమమైంది. దీంతో త్వరలోనే ఈ పరీక్ష నిర్వహణ తేదీని ప్రకటించనున్నట్లు టిఎస్‌పిఎస్సీ ప్రకటించింది. మరోపక్క గురుకుల విద్యా సంస్థల్లో ఉద్యోగ నియామక పరీక్షల కోసం జారీ చేసిన జీవో 1274ను హైకోర్టు ఇంకా ఎలాంటి నిర్ణయం వెలువరించకపోవడంతో దీనిపై టిఎస్‌పిఎస్సీ వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఇంకోపక్క కొత్త షెడ్యూల్‌ను కూడా టిఎస్‌పిఎస్సీ ప్రకటించాల్సి ఉంది. మొత్తం 500 పోస్టుల్లో మహిళలకే కేటాయిస్తూ టిఎస్‌పిఎస్సీ నోటిఫికేసన్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపైనే పెద్దఎత్తున దుమారం రేగింది. అయితే యువతుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగురుకులాల్లో పురుష లెక్చరర్ల ఉంటే ఏమైనా సమస్యలు వస్తాయనే ముందుచూపుతోనే మొత్తం మహిళా లెక్చరర్లనే నియమించాలని నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం చెప్పిన వివరణకు సంతృప్తి చెందిన హైకోర్టు ఈమేరకు ఆపరీక్షకు అనుమతి ఇచ్చినట్లు భావిస్తున్నారు.

సాగు నీరు పుష్కలం

చెరువుల పునరుద్ధరణ ద్వారా అదనపు ఆయకట్టుకు నీరు అందిస్తుందన్నారు. దేశంలోనే ఏసిఎం ఆలోచించని విధంగా కేసిఆర్ ఆలోచించి వచ్చే ఏడాది నుంచి రెండుసీజన్లకు కలిపి ఎకరానికి రూ.8 వేల చొప్పున రైతులకు పెట్టుబడి సమకూర్చాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి పేర్కొన్నారు.
పండిన పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా కూడా ప్రభుత్వమే బాధ్యత తీసుకుందని, రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్లను ఆధునీకరిస్తుందన్నారు. ఏదైనా పంటకు మార్కెట్‌లో మద్దతుధర లభించకపోతే రావాల్సిన ధర వచ్చేంతవరకు ఆపంటను భద్రపర్చుకోవడానికి వీలుగా 18.5 లక్షల మెట్రిక్‌టన్నుల సామర్థ్యంతో రూ.1024.50 కోట్లతో 330 గోదాములను ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. ఈరబీలో 54 లక్షల మెట్రిక్‌టన్నుల వడ్లు పండాయన్నారు. ఇది చరిత్రలోనే రికార్డు అని, ఇంత భారీ దిగుబడులు వచ్చినా ఎలాంటి సమస్య రాకపోవడానికి కారణం సిఎం కేసిఆర్ ముందుచూపుతో ఆలోచించి గోదాంలు నిర్మించడమేనన్నారు. మిషన్ కాకతీయలో చెరువుల పునరుద్దరణ వల్ల 5లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు పెరిగిందని అధికారులే లెక్కలే వెల్లడిస్తున్నాయన్నారు. ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వం త్రిముఖ వ్యూహంతో ముందుకు పోతుందని, పాలమూరు-నల్గొండ జిల్లాలతోపాటు రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయడం, ఉన్న ప్రాజెక్టులను ఆధునీకరించడం, కొత్త ప్రాజె క్టులను వేగవంతం చేయడం వంటి పద్ధతులను అనుసరిస్తున్నామని హరీష్‌రావు ప్రకటించారు. సిఎం కేసిఆరే స్వయంగా ఇంజనీరుగా మారి వారాలపాటు ఆలోచిస్తూ కొన్ని ప్రాజెక్టులను ఆయనే స్వయంగా రీ-డిజైన్ చేస్తూ తెలంగాణ సోయితో చేస్తున్న కసరత్తును చూసి ఇంజనీర్లే అబ్బురపడుతున్నారనీ హరీష్‌రావు వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఇంకా శాసనమండలిలో ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావులు కూడా పాల్గొన్నారు.



మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయిన బిజెపి ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి

పనగారియా రాజీనామా

వర్సిటీలో తన శెలవుకాలం పూర్తి అయినందున తాను వెనక్కువెళుతున్నట్లు వెల్లడించారు. నీతిఆయోగ్ వైస్‌ఛైర్మన్‌గా పనిచేసిన కాలంలోతనకు ఎవరినుంచి ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాలేదని స్పష్టంచేశారు. రెండున్నరేళ్లపాటు నీతిఆయోగ్ వైస్‌ఛైర్మన్‌గా పనిచేసిన అనంతరం ఆయన తిరిగి న్యూయార్క్‌కకు సెప్టెంబరులో వెళ్లిపోతున్నారు. 64 ఏళ్ల పనగారియా తిరిగి కొలంబియా వర్సిటీకే వెళుతున్నట్లు అక్కడి సంస్థలు వెల్లడించాయి. అమెరికాలో ఉన్నతవిద్యావంతుడైన పనగారియానుప్రధాని నరేంద్రమోడీ జనవరి 2015న ప్రణాళికా సంఘం స్థానంలో ఏర్పాటయిన నీతిఆయోగ్‌కు వైస్‌ఛైర్మన్‌గా నిర్ణయించారు. ఆర్థిక ప్రణాళికల్లో సోవియట్ తరహా విధాననిర్ణయ సంస్థను ఏర్పాటుచేసారు. సమిష్టి సహకార విధానంలో వృద్ధికి వ్యూహాత్మకంగా ఉండేవిధంగా 29 రాష్ట్రాలు సభ్యులుగా ఉండేవిధంగా కొత్త దీర్ఘకాలిక అభివృద్ధి వ్యూహాన్ని నీతిఆయోగ్ నిర్వచిస్తుంది. ఇప్పటివరకూ నీతిఆయోగ్ మూడేళ్ల కార్యాచరణ అజెండాను ప్రకటించింది. ఏడేళ్ల వ్యూహాత్మక కార్యాచరణ, 15 ఏళ్ల విజన్ నివేదికలను నీతిఆయోగ్ ప్రకటించాల్సి ఉంది. 2012 సంవత్సరంలో పనగారియా పద్మభూషణ్ అవార్డు వరించింది. భారత్‌లో మూడో అత్యున్నతపురస్కారం అందుకున్న మేధావుల్లో ఒకరుగా పనగారియా నిలిచారు.

డాక్టర్ భార్గవ కన్నుమూత

ఆయన అనంతరం 1946లో అదే యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. అనంతరం 1950 నుంచి 1953 వరకు సెంట్రల్ ల్యాబోరెటరీ ఫర్ సైనిటిపిక్ అండ్ ఇండ్రస్టీయల్ రిసెర్చ్ (ప్రస్తుతం ఉన్న ఐఐసిటి)లో పనిచేశారు. అనంతరం అమెరికా, లండన్ తదితర దేశాల్లో సైంటిఫిక్ అంశాలపై ఆయన పరిశోధనలు చేశారు. అనంతరం రెండో తరం జెనిటిక్ కోడ్ అంశంపై ఆయన చేసిన పరిశోధనలకు గాను దేశ, విదేశాల నుంచి సుమారు 50 వరకు అవార్డులు స్వీకరించారు. శాస్త్ర సాంకేతిక అంశాలపై డా.పి.ఎం.భార్గవ సుమారు 500 వరకు వ్యాసాలు రాశారు. కేంద్ర ప్రభుత్వం ఆయన చేస్తున్న సేవలు గుర్తించి పద్మభూషణ్ అవార్డు ఇచ్చింది. 2006లో జాతీయ నాల్జెడ్ కమిషన్ వైస్ ఛైర్మన్‌గా నియమితులైయ్యారు. ప్రధాన మంత్రి ఆధ్వర్యంలో ఉండే జాతీయ సెక్యూరిటి అడ్వయిజర్ బోర్డు మెంబర్‌గా కూడా ఆయన పనిచేశారు. సాంఘిక దురాచారాలు, చేప మందు వాటిని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. సిసిఎంబిలో పదవీ విరమణ చేసిన తర్వాత గత మూడు దశాబ్దాలుగా ఆయన ఉప్పల్ ప్రశాంత్‌నగర్‌లోని వీధినెం.3లో స్వంత ఇంటిలో నివాసం ఉంటున్నారు. ఆయన ఇంటికి పలువురు రాజకీయ ప్రముఖులతోపాటు, సైంటిస్టులు వచ్చి వెళ్లేవారు. మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి గత ఏడాది ఆయన ఇంటికి వచ్చి వెళ్లారు. కాగా డా.పి.ఎం.భార్గవ



డా.పి.ఎం.భార్గవ భౌతిక కాయం

మరణవార్త తెలుసుకున్న సిసిఎంబి, ఎన్‌జిఆర్ఐ మాజీ డైరెక్టర్లు, పలువురు శాస్త్రవేత్తలు ఆయన బౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. డా.పి.ఎం.భార్గవకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. డా.పి.ఎం.భార్గవ భార్య మనోరమ భార్గవ గతంలోనే చనిపోయారు. ఆయన కుమారుడు మోహిత్ భార్గవ కెనడాలో స్వంతంగా శాస్త్ర పరిశోధన సంస్థ ఏర్పాటు చేసుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. కుమార్తె ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో ఎన్‌జిఓ సంస్థ నడిపిస్తుందని తెలిపారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు పెద్ద ఎత్తున ఇంటికి తరలివస్తున్నారు. ఆయన అంత్యక్రియలు గురువారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

SINGAM KUIL GREEN TUESDAY
Draw No:112 DrawDate on:01/08/17

SINGAM SERIES
1st Prize Rs.10,000/- S 902815
2nd Prize Rs.7,000/- 78162
3rd Prize Rs.3,500/-
08245 16110 52305 56084 58887
71996 79628 81420 87858 93881
4th Prize Rs.200/-
0944 2473 2811 4279 7267 8239 8298
8598 8677 8917
5th Prize Rs.100/-
1112 1672 3304 3452 4335 6055 7740
7770 8680 9045
6th Prize Rs.50/-
0123 1576 2795 4201 5945 7561 8858
0136 1610 2804 4478 6060 7563 8978
0431 1671 2890 4482 6132 7665 9242
0490 1917 2909 4505 6223 7696 9419
0542 1939 2959 4689 6262 7736 9545
0618 1970 2993 4754 6413 7800 9569
0630 1985 3040 4974 6547 7840 9590
0640 2364 3174 4982 6638 7942 9653
0782 2365 3254 5225 6674 8006 9728
0933 2411 3370 5279 6908 8026 9962
0959 2414 3465 5297 6963 8613
1168 2468 3660 5452 7063 8735
1174 2484 3803 5664 7129 8769
1335 2504 3985 5760 7469 8770
1446 2523 4020 5877 7485 8788

KUIL SERIES
1st Prize Rs.10,000/- K 695379
2nd Prize Rs.7,000/- 44101
3rd Prize Rs.3,500/-
06226 17909 28534 42210 51886
58387 61849 62093 63984 79204
4th Prize Rs.200/-
0432 1705 1973 2474 4259 4960 5927
7905 8738 9409
5th Prize Rs.100/-
0140 3607 3891 4654 6735 8008 8444
8554 9140 9576
6th Prize Rs.50/-
0035 1501 2670 4216 6284 7607 8710
0186 1823 2729 4299 6598 7734 8743
0216 1944 2736 4397 6786 7769 8928
0222 2026 2835 4587 6907 7947 8932
0444 2203 2876 4938 6913 8101 9128
0453 2216 2906 5102 6951 8173 9130
0712 2275 3126 5213 7110 8279 9168
0849 2381 3300 5291 7254 8311 9347
0938 2388 3355 5303 7259 8353 9526
0964 2399 3460 5416 7341 8410 9909
1169 2436 3523 5469 7354 8459
1288 2454 3693 5650 7435 8472
1457 2456 3767 6051 7483 8508
1473 2480 4154 6091 7565 8550
1485 2575 4215 6113 7566 8630

ROSA DEER SUPER TUESDAY
Draw No:112 DrawDate on:01/08/17

ROSA SERIES
1st Prize Rs.10,000/- R 639237
2nd Prize Rs.7,000/- 66905
3rd Prize Rs.3,500/-
08038 12376 13224 40924 58188
59538 75886 84682 88031 94412
4th Prize Rs.200/-
0289 1728 2665 5000 5981 6355 6965
7387 8669 9709
5th Prize Rs.100/-
1924 3171 4852 5415 6757 6824 7963
8712 9102 9329
6th Prize Rs.50/-
0066 2016 3810 4813 6296 7359 9288
0080 2148 3811 4855 6310 7588 9331
0105 2651 3957 5111 6315 8105 9371
0176 2917 3960 5133 6367 8160 9382
0277 3036 4014 5168 6385 8161 9547
0470 3043 4022 5587 6429 8177 9610
0562 3060 4291 5673 6434 8373 9640
0623 3236 4359 5728 6728 8436 9818
0642 3268 4380 5859 6746 8484 9930
0870 3321 4416 5861 6822 8493 9993
0871 3423 4617 5867 6975 8503
1270 3443 4655 5905 6998 8538
1321 3466 4698 5915 7213 8602
1581 3573 4746 6117 7229 9074
1626 3609 4788 6291 7239 9254

DEER SERIES
1st Prize Rs.10,000/- D 834097
2nd Prize Rs.7,000/- 88857
3rd Prize Rs.3,500/-
04523 21789 22875 34837 64378
74396 79413 81477 82006 85996
4th Prize Rs.200/-
0632 1021 1739 2009 4459 4507 4900
5541 6346 8845
5th Prize Rs.100/-
0097 1419 1565 2279 5604 5947 6887
7029 7135 8883
6th Prize Rs.50/-
0083 1059 2762 4768 6064 7548 9076
0183 1276 3197 4896 6257 7636 9158
0366 1535 3272 5024 6415 7701 9213
0381 1548 3491 5171 6432 7753 9282
0412 1574 3613 5275 6562 7758 9414
0438 1824 3634 5335 6585 7786 9429
0465 1988 3906 5403 6664 8078 9440
0508 2046 4181 5562 6943 8232 9487
0604 2127 4249 5607 7018 8233 9936
0651 2212 4373 5612 7034 8343 9985
0713 2227 4544 5686 7181 8386
0853 2490 4626 5689 7268 8462
0937 2498 4684 5812 7512 8628
0966 2639 4712 5911 7515 8697
1032 2652 4730 5973 7529 8833

THANGAM NALLANERAM CHANCE TUESDAY
Draw No:112 DrawDate on:01/08/17

THANGAM SERIES
1st Prize Rs.10,000/- T 930084
2nd Prize Rs.7,000/- 91203
3rd Prize Rs.3,500/-
07927 18451 26928 44241 54194
58916 59251 64076 73020 89919
4th Prize Rs.200/-
0347 1228 1483 1833 1889 5459 7466
8206 9039 9149
5th Prize Rs.100/-
1234 1454 1802 1933 2901 4298 4448
5892 5921 6164
6th Prize Rs.50/-
0034 1328 2730 4048 5777 7205 8962
0074 1389 2889 4231 5914 7438 8985
0290 1511 2921 4501 6189 7807 9037
0315 1569 3251 4605 6292 7912 9097
0398 1715 3438 4703 6373 7930 9203
0442 1730 3496 4724 6409 7980 9232
0451 1830 3502 5046 6436 7990 9647
0678 1890 3656 5152 6642 8126 9775
0711 1905 3698 5198 6668 8152 9804
0846 2048 3775 5233 6669 8153 9922
0877 2321 3835 5525 6829 8193
0991 2345 3907 5692 6866 8405
1028 2635 3959 5707 6946 8409
1047 2685 3988 5714 7088 8560
1147 2702 4021 5717 7149 8926

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 031056
2nd Prize Rs.7,000/- 63961
3rd Prize Rs.3,500/-
00839 17433 25583 27390 35566
43891 49652 54624 59046 73593
4th Prize Rs.200/-
1877 2485 3687 4955 7102 8151 9085
9185 9271 9612
5th Prize Rs.100/-
1649 1743 2602 2697 2711 3826 7410
8129 9192 9713
6th Prize Rs.50/-
0039 1492 3448 4661 6058 7747 9031
0411 1622 3557 4881 6063 7845 9150
0420 1784 3586 4886 6073 7999 9363
0496 1797 3760 5030 6162 8045 9394
0664 1994 3792 5095 6338 8300 9486
0696 2229 3795 5114 6586 8324 9489
0747 2408 3845 5179 6617 8366 9727
0777 2596 4118 5406 6644 8400 9733
1182 2669 4138 5537 6985 8463 9889
1231 2866 4368 5588 7026 8485 9895
1249 2918 4388 5643 7393 8611
1263 2923 4434 5701 7405 8727
1305 3009 4528 5791 7419 8761
1342 3024 4577 5943 7476 8911
1461 3323 4601 5962 7645 9018

KUMARAN VISHNU MOON TUESDAY
Draw No:112 DrawDate on:01/08/17

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 372441
2nd Prize Rs.7,000/- 29825
3rd Prize Rs.3,500/-
00186 01699 28512 30158 60851
64842 66841 82790 85599 97902
4th Prize Rs.200/-
0926 1087 1423 1448 2461 5740 5916
6697 6736 8753
5th Prize Rs.100/-
0692 2300 4764 6597 7682 8315 8604
9195 9531 9738
6th Prize Rs.50/-
0057 1153 2421 3946 5825 7252 8701
0060 1161 2472 4087 5934 7351 8705
0071 1219 2958 4191 6012 7493 8740
0193 1296 3049 4206 6052 7666 8791
0203 1303 3106 4226 6196 7709 9233
0212 1336 3124 4363 6232 7712 9594
0261 1387 3228 4421 6243 7731 9627
0355 1398 3411 4526 6421 7751 9635
0407 1769 3512 4586 6525 7817 9689
0707 1814 3677 4715 6621 7876 9762
0884 2025 3718 4799 6690 7992
1016 2146 3751 5056 6721 8274
1086 2221 3757 5647 6890 8283
1109 2278 3774 5776 7138 8329
1117 2312 3794 5780 7155 8637

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 290316
2nd Prize Rs.7,000/- 24559
3rd Prize Rs.3,500/-
00486 19105 25103 27201 46904
55520 71519 79196 79266 89813
4th Prize Rs.200/-
1598 1754 3334 4541 5734 6794 6819
7204 7852 8328
5th Prize Rs.100/-
1616 2791 3878 4167 4254 4423 6838
7520 8143 9770
6th Prize Rs.50/-
0089 1579 2722 4962 6321 7123 9106
0125 1594 3185 4972 6323 7175 9460
0681 1674 3270 4975 6335 7256 9550
0829 1675 3432 5009 6381 7362 9632
0955 1761 3855 5165 6629 7423 9681
1077 1916 3863 5268 6652 7692 9852
1103 1962 3912 5357 6672 7739 9938
1133 2094 4039 5471 6683 7813 9970
1135 2115 4292 5555 6855 7921 9973
1179 2173 4305 5641 6859 7945 9979
1236 2252 4340 5648 6862 8246
1280 2326 4424 5652 6877 8413
1427 2404 4627 5786 6922 8482
1458 2600 4638 5925 6972 8589
1466 2625 4864 6069 7098 8966

మొదలైన కొత్త ట్రాఫిక్ నిబంధనలు

అడ్డగోలుగా వాహనాలు నడుపుతున్న వారిపై పోలీసుల కొరడా

హైదరాబాద్‌లో 1068, రాచకొండలో 320, సైబరాబాద్‌లో 84 కేసులు నమోదు

తొలి పాయింట్‌పడ్డ వ్యక్తి మలక్‌పేటవాసి పరశురాం

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల నివారణకు, వాహనదారుల్లో క్రమశిక్షణను పెంపొందించేందుకు పోలీసు, రవాణాశాఖ సంయుక్తంగా రూపొందించిన నూతన ట్రాఫిక్ నిబంధనలు హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధుల్లో మంగళవారంనుంచి పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చాయి. మొదటిరోజున మూడు కమిషనరేట్ల పరిధుల్లో 1,472 వరకు వాహనదారులపై కేసులు నమోదుచేయగా.. ఈ సందర్భంగా ఆయా వాహనదారులపై 2000 వరకు పాయింట్లు జరిమానాగా పడ్డాయి. నూతన ట్రాఫిక్ నిబంధనల ప్రకారం తొలి పాయింట్‌ను జరిమానా రూపంలో మలక్‌పేటవాసి పరశురాం అనే వ్యక్తికి పడింది. పరశురాం తన ద్విచక్ర వాహనంపై హెల్మెట్ లేకుండా వెళుతూ పోలీసులకు దొరికిపోయాడు. రోడ్డు ప్రమాదాల నివారణకు దేశంలో మొదటిసారిగా నూతన ట్రాఫిక్ నిబంధనలు అమలైన పోలీసు కమిషనరేట్లుగా హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్‌లు నిలిచాయి. కొత్త ట్రాఫిక్ నిబంధనలపై నెల రోజులుగా విస్తృతంగా ప్రచారం చేసిన పోలీసు, రవాణాశాఖ మంగళవారం ఉదయం నుంచి వీటినిఖచ్చితంగాఅమలుచేయసాగాయి. కొత్త నిబంధనలను అమలుపరిచే క్రమంలో సర్కారీ విభాగాల అధికారులు, సిబ్బందిని కూడా వదలక పోవడం గమనార్హం. ఈ నిబంధనల అమలుకోసం పోలీసులు ఎక్కడికక్కడ స్పెషల్‌డ్రైవ్ తరహాలో దాడులు నిర్వహించి నియమాలను ఉల్లంఘించిన అన్ని రకాల వాహనదారులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా దొరికిపోయిన ద్విచక్ర వాహనదారులు, సరైనపత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్నవారు, లైసెన్స్ లేకుండా వచ్చినవారు, ఓవర్‌లోడ్‌తో సరుకు రవాణా వాహనాలతో వెళుతున్నవారు, ప్రయాణీకులతో వెళుతున్న సరుకు రవాణా వాహనాలు అనేకచోట్ల పట్టుబడ్డాయి. ఈ సందర్భంగా అన్ని వాహనాలపై కేసులు నమోదుచేసిన పోలీసులు ఆయా వాహనదారులకు ఓవైపు జరిమానా విధించడంతోపాటు కొత్త ట్రాఫిక్ నిబంధనల ప్రకారం జరిమానాలు కూడా విధించారు. ఈ స్పెషల్‌డ్రైవ్‌లో భాగంగా హైదరాబాద్‌లో 1068 వాహనదారులపై కేసులు నమోదుచేయగా, ఈ వాహనదారులకు 1182 పాయింట్లు జరిమానాలుగా విధించారు. హైదరాబాద్‌లోని మలక్‌పేటకు చెందిన పరశురాం అనే వ్యక్తి హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనంపై వెళుతూ పోలీసులకు దొరికిపోగా అందరికంటే ముందుగా అతనికి జరిమానాతోపాటు ఒక పాయింట్‌ను విధించారు. రాచకొండ పరిధిలో 320 మంది వాహనదారులపై కేసులు నమోదుచేయగా వీరికి 600 వరకు పాయింట్లు జరిమానాగా విధించారు. సైబరాబాద్‌లో మొదటిరోజు 84 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసి వారికి 144 పాయింట్లు జరిమానాలుగా విధించారు. నూతన ట్రాఫిక్ నిబంధనల అమల్లో భాగంగా పోలీసులు చేబట్టిన స్పెషల్‌డ్రైవ్ వాహనదారులను ఉరుకులు పరుగులు పెట్టించింది. ఈ కారణంగా పలుచోట్ల ట్రాఫిక్ జాంలు ఏర్పడ్డాయి.

వాహనదారుల భద్రతకోసమే కొత్త నిబంధనలు: సిటీ ట్రాఫిక్ చీఫ్ రవీందర్

ఇదిలావుండగా జంట నగరాలలో మంగళవారం నుంచి అమల్లోకి వచ్చిన నూతన ట్రాఫిక్ నిబంధనలు వాహనదారుల మంచికోసమేనని సిటీ ట్రాఫిక్ చీఫ్ డాక్టర్ రవీందర్ వెల్లడించారు. ఏటా వందలాది మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, ఇందులో చాలా మంది నిబంధనలను సరిగ్గా పాటించక పోవడంవల్లే మృత్యువాత పడుతున్నారని ఆయన తెలిపారు. వాహనదారులు క్రమశిక్షణతో మెలికి ఒక పద్ధతి ప్రకారం వాహనాలను నడిపితే చాలావరకు ప్రమాదాలను నివారించేందుకు వీలుంటుందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలోనే దేశంలోనే తొలిసారిగా కొత్త ట్రాఫిక్ నిబంధనలను అమలు చేస్తున్నామని, దీనివల్ల వాహనదారులు తప్పులు చేసిన ప్రతీసారి కొన్నిజరిమానా పాయింట్లు వారి ఖాతాలో పడతాయని, ఈ పాయింట్లు రెండేళ్ల వ్యవధిలో 12 దాటితే ఏడాదిపాటు లైసెన్స్ రద్దవుతుందని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారికి మూడు నెలల జైలుశిక్ష పడుతుందని, వాహనాలు జప్తు అవుతాయని ఆయన తెలిపారు. నూతన నిబంధనలకు అన్నివర్గాల వారు సహకరించి జంట నగరాలలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు, రవాణాశాఖలు చేస్తున్న ప్రయత్నాలకు చేదోడుగా నిలవాలని ఆయన కోరారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు రైల్వే స్థలం ఇవ్వండి

రైల్వే మంత్రి సురేష్‌ప్రభుకు మంత్రి పద్మారావు వినతి



కేంద్ర మంత్రి దత్తాత్రేయ, ఎంపి కవిత తదితరులతో కలిసి రైల్వే మంత్రి సురేష్‌ప్రభుకు వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ మంత్రి పద్మారావుగౌడ్

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి సికింద్రాబాద్‌లో రైల్వే స్థలం కేటాయించాలని మంగళవారం కేంద్ర మంత్రి దత్తాత్రేయ, ఎంపి కవిత తదితరులతో కలిసి కేంద్ర రైల్వేశాఖ మంత్రి సురేష్ ప్రభుకు తెలంగాణ ఎక్సైజ్‌శాఖ మంత్రి టి.పద్మారావుగౌడ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పద్మారావుగౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలతో లాలాపేట ప్రాంతంలో ఉన్న రైల్వేశాఖకు సంబంధించిన 12.60 ఎకరాల స్థలాన్ని పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి ఇప్పించాల్సిందిగా కోరినట్లు తెలిపారు. అందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి సౌత్ రైల్వే జిఎం వినోద్‌కుమార్‌యాదవ్‌కు ఫోన్‌చేసి ఆ స్థలానికి సంబంధించిన నివేదికలు త్వరితగతిన తయారుచేయాలని ఆదేశించారని చెప్పారు. త్వరలోనే చర్లపల్లి వద్ద నిర్మించనున్న శాటిలైట్ టెర్మినల్‌కోసం రాష్ట్ర ప్రభుత్వ భూమిని కేంద్రానికి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అన్నారు. రైల్వే భూమి ఇచ్చినందుకు భూమి లేదా డబ్బు ఏదడిగినా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని మంత్రి పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. జంట నగరాల్లో స్థలాల కొరత తీవ్రంగా ఉందని, రైల్వే స్థలాలు కేటాయిస్తే పేదప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మిస్తే వారికి లబ్ధిచేకూరుతుందని అన్నారు. అతికొద్దిరోజుల్లోనే ఆ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వనున్నట్లు సురేష్ ప్రభు చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు కవిత, వినోద్‌కుమార్, విశ్వేశ్వరరెడ్డి, మల్లారెడ్డి, సీతారాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు రామ్‌చెంద్రు తేజావత్, ఓఎస్‌డి రాజేశ్వర్‌రావు, మంత్రి వ్యక్తగత కార్యదర్శి గోపాలకృష్ణ, టిఆర్‌ఎస్ నాయకులు జగదీష్, వెంకట్రావు, శేఖర్‌మామ, ప్రతాప్, చందు, సత్యనారాయణ తదితరులున్నారు.

టిఆర్‌ఎస్‌నేత కుమారుడి వీరంగం

- టోల్‌ఛార్జి రూ.30కోసం హల్‌చల్ చేసిన మనీష్‌రెడ్డి, అతని స్నేహితులు

- కడ్తాల్ టోల్‌గేటు సిబ్బందిపై కత్తులతో దాడి - అదుపులోకి తీసుకున్న కడ్తాల్ పోలీసులు

నాపై మనీష్‌గౌడ్ దాడికి పాల్పడలేదు: మహేష్



టోల్‌గేటు వద్ద నాపై మనీష్‌గౌడ్ దాడికి పాల్పడలేదని, అతని స్నేహితులు కత్తులతో బెదిరించి దాడికి పాల్పడ్డారని టోల్‌గేటు సిబ్బంది మహేష్ పోలీసులకు తెలిపాడు. మనీష్‌గౌడ్ కారులోనే ఉన్నాడని, ఇదంతా ఆయన గమనించలేదని, అతని స్నేహితులే దాడికి పాల్పడ్డారని మహేష్ పేర్కొన్నాడు.



పోలీస్‌స్టేషన్‌లో మనీష్‌గౌడ్, అతని స్నేహితులు

గొడవతో నాకెలాంటి సంబంధం లేదు: మనీష్‌గౌడ్



కడ్తాల్ టోల్‌గేట్ సిబ్బందిపై నా స్నేహితులు మాత్రమే దాడికి పాల్పడ్డారని, గొడవతో నాకు ఎలాంటి సంబంధం లేదని మనీష్‌గౌడ్ పోలీసులకు తెలియజేశాడు. నా స్నేహితులు టోల్‌గేటు సిబ్బందిపై దాడికి పాల్పడిన సంఘటన తనకు తెలియలేదని, తను కారులోనే ఉన్నానని, నా స్నేహితులు దాడికి పాల్పడుతున్న సంఘటనను గమనించలేదని తెలిపాడు.

కడ్తాల్, ఆగస్టు 1, ప్రభాతవార్త: టిఆర్‌ఎస్‌నేత కుమారుడితోపాటు అతని స్నేహితులు టోల్ గేటు సిబ్బందిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన కడ్తాల్‌లో చోటుచేసుకుంది. సోమవారం రాత్రి ఎల్బీనగర్ టిఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాంమోహన్‌గౌడ్ కుమారుడు మనీష్‌గౌడ్‌తోపాటు అతని స్నేహితులు కలిసి కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ ఆలయం వద్ద పుట్టినరోజు వేడుకలు జరుపుకుని రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. కడ్తాల్ మండల కేంద్రం సమీపంలో టోల్‌గేట్ సిబ్బంది టోల్‌ఛార్జి రూ. 30 ఇవ్వాలని అడగడంతో, మనీషగౌడ్, అతని స్నేహితులు గొడవకు దిగారు. మేము విఐపి కుమారులం, మేము ఎందుకు ఛార్జీ చెల్లించాలని సిబ్బందిని కత్తులతో బెదిరించి హల్‌చల్ చేశారు. టోల్‌గేట్ సిబ్బంది మహేష్‌పై కత్తులతో దాడిచేసి తీవ్రంగా గాయపర్చారు. మనీష్‌గౌడ్ తోపాటు అతని స్నేహితులు మద్యం సేవించి టోల్‌గేట్ వద్ద వీరంగం సృష్టించారు. వెంబడించి మరీ టోల్‌గేట్ సిబ్బందిపై దాడిచేసి పరారైన నిందితులను కడ్తాల్‌పోలీసులు అదుపులోకితీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు విచారించగా ఎల్బీనగర్ టిఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాంమోహన్ గౌడ్ కుమారుడు మనీష్‌గౌడ్, అతని స్నేహితులుగా గుర్తించారు. 30 రూపాయల టోల్ గేటు ఫీజుకోసం తాగిన మత్తులో నడిరోడ్డుపై హల్ చల్ చేశారు. పోలీసులు వారిపై 307 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. మనీష్‌గౌడ్ తల్లి బిఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్‌గా ఉన్నారు. దాడిలో తీవ్రంగా గాయపడ్డ మహేష్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

ఉస్మానియాలో జూనియర్ డాక్టర్ల సమ్మె విరమణ

ఎస్పీఎఫ్ భద్రత కల్పించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదన

డిఎంఇ హామీతో తాత్కాలిక విరమణ ప్రకటించిన జూడాలు

ఘటనపై సూపరింటెండెంట్‌ను సంజాయిషీ కోరిన డిఎంఇ

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: ఉస్మానియా ఆసుపత్రిలో తమపై జరిగిన దాడికి నిరసనగా ఆందోళనకు దిగిన జూనియర్ వైద్యులు తాత్కాలికంగా సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, తమ డిమాండ్లను 24 గంటలలో నెరవేర్చని పక్షంలో మళ్లీ సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఆదివారం రాత్రి రోగి బంధువులు దాడి చేశారంటూ జూనియర్ వైద్యులు గత మూడు రోజులుగా విధుల బహిష్కరణను కొనసాగిస్తున్నారు. మంగళవారం అత్యవసర వైద్య సేవలను సైతం బహిష్కరించి సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దీంతో వైద్య విద్య సంచాలకులు డా.రమేశ్‌రెడ్డి ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లి జూనియర్ వైద్యులతో సంప్రదింపులు జరిపారు. ఈ సందర్భంగా ఘటనకు సంబంధించిన వివరాలను జూడాల నుంచి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆసుపత్రిలో భద్రత సరిగా లేదనీ, ఆసుపత్రిలో రోగులు ఎవరైనా మరణించిన పక్షంలో తమపై దాడులు జరుగకుండా భద్రతను పెంచాలని కోరారు.

గతంలో ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు తమకు సీఆర్‌పీఎఫ్ భద్రతను కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందనీ దానిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, రోగుల సహాయకులు ఐసీయూలలోకి పలు మార్గాల ద్వారా వెళుతున్నారనీ, దీనిని వెంటనే నియంత్రించాలని కోరారు. దీనిపై స్పందించిన డీఎంఈ జూడాలపై దాడి ఘటన జరిగిన వెంటనే పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని సూపరింటెండెంట్‌ను సంజాయిషీ కోరారు. ఘటన జరిగిన సమయంలో విధులకు గైర్హాజరైన డ్యూటీ డాక్టర్ మొయిన్ సిద్దిఖిపై సస్పెన్షన్ వేటు వేశారు. ఉస్మానియా ఆసుత్రిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చారు. ఐసీయూ, ఎమర్జెన్సీ వార్డుల వద్ద ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సూపరింటెండెంట్‌కు తెలిపే విధంగా అలారం సిస్టంను ఏర్పాటు చేయడానికి అంగీకరించారు. అలాగే, జూడాలపై జరిగిన దాడికి సంబంధించి ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని వేశామనీ, దీనిపై నివేదిక వచ్చిన వెంటనే పూర్తి స్థాయి చర్యలు చేపడతామని డీఎంఈ డా.రమేశ్‌రెడ్డి జూనియర్ వైద్యులకు హామీ ఇచ్చారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై ఐక్య ఉద్యమాలు

- అబద్ధాలతో అవినీతి తెలంగాణగా మారిన రాష్ట్రం

- సామాజిక న్యాయంకోసం అక్టోబరులో సిపిఐ బస్సు యాత్రకు శ్రీకారం: సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం

- గౌరవంగా జీవించే పరిస్థితి రాష్ట్రంలో లేదు: జెఎసి ఛైర్మన్ కోదండరామ్



మంగళవారం నాంపల్లిలో జరిగిన సదస్సునుద్దేశించి మాట్లాడుతున్న సురవరం, పాల్గొన్న కోదండరామ్, నారాయణ, తద్దర్ తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై విభిన్న రాజకీయ, ప్రజాతంత్ర శక్తులు కలిసి మరింత విస్తృతంగా ఐక్య ఉద్యమాలను నిర్వహించాల్సి ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడికడ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఐక్య ఉద్యమాలు ఆవశ్యకంగా మారాయని వివరించారు. 'సామాజిక న్యాయం - రాష్ట్ర సమగ్రాభివృద్ధి' అనే అంశంపై సీపీఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సదస్సును నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో పలువురు వామపక్ష నేతలతో పాటు ప్రజాతంత్రవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురవరం మాట్లాడు తూ ఉద్యమ ఆకాంక్షకు అనుగుణంగా పాలన సాగడం లేదన్నారు. బంగారు తెలంగాణంటూ రాష్ట్రాన్ని అవినీతి తెలంగాణగా మార్చారని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని... దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందని సీఎం చెప్తున్న విషయాల్లో వాస్తవం లేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందో గ్రామీణ ప్రాంతాల్లోని పరిస్థితులే చేస్తూ స్పష్టమవుతుందన్నారు. అబద్దాలను చెప్పడంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రధానమం త్రి నరేంద్రమోడీతో పోటీ పడుతున్నారని ధ్వజమెత్తారు. అభివృద్ధి అనేది అడుకుంటే వచ్చేది కాదని... పోరాటాల ద్వారానే సాధించుకోవాలన్నారు. రాష్ట్రంలో రాజకీయ నాయకులతోపాటు కాంట్రాక్టర్లు తప్ప మరే వర్గం సంతృ ప్తిగా లేదన్నారు. ప్రభుత్వం తన స్వార్థ ప్రయోజనాలకోసం కొత్తగా పదవుల సృష్టించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు. రాష్ట్రంలోని రైతులు, రైతు కూలీలు, మహిళలు, యువకులు, నిరుద్యోగులు ఏ వర్గానికి న్యాయం చేయని సీఎం కేసీఆర్ రాజకీయ నిరుద్యోగులకు మాత్రం పదవులను కట్టబెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, మైనార్టీలపై దాడులు మరింత పెచ్చుమీరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గోరక్షక దళాల పేరుతో హిందు చాందస వాద సంస్థలు చేస్తున్న దాడులు క్రూరంగా ఉంటున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కుల, సామాజిక అంశాలపై పోరాడితే వర్గ పోరాటాలు బలపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ సాధించుకున్న తెలంగా ణ అభివృద్ధి చేసుకోవడం మన ముందున్న ప్రధాన కర్తవ్యమన్నారు. తెలంగాణ కోసం చేసిన పోరాటం ఒక ఎత్తయితే అభివృద్ధి చేసుకునేందుకు మ రింత పెద్ద త్తున ఉద్యమించాలన్నారు. తెలంగాణ సంపద పెరగాలని... దాం ట్లో అందరికీ సమాన వాటా ఉండాలనే నాడు ప్రొఫెసర్ జయశంకర్ మాటలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అభివృద్ధిలో రాష్ట్రంలో దేశంలోనే నెంబర్‌గా ఉందని సీఎం కేసీఆర్ పదే పదే చెప్తున్నారని కానీ రాష్ట్రంలో ని ఎక్కువ మంది ప్రజలు అట్టడుగు స్థాయిలోనే జీవనాన్ని సాగిస్తున్నారని సోదాహరణంగా వివరించారు. రాష్ట్రంలో గౌరవ ప్రదమైన జీవనాన్ని ఎలాంటి అవకాశాలు లేవన్నారు. ఇందుకు నేరెళ్ల, భూ సేకరణ. యాదాద్రి భువ నగిరితో పాటు మరిన్ని సంఘటనలను ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. వ్యవసాయ కూలీలతో పాటు సన్న, చిన్నకారు రైతులకే ప్రభుత్వం ప్రోత్సా హకాలు ప్రకటించాలన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత కూడా ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్రంలో విద్యాలయాలు, ఆసుపత్రుల పరిస్థితులు మరింత దుర్భరంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌కు లెక్కలకు పొంతన ఉండడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సం ఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతకుముందు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ప్రారంభోపన్యాయం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ అంశంపై సదస్సులు నిర్వహించినట్లు చెప్పారు. ఇదే అంశంపై ప్రజ ల్లో అవగాహన కోసం అక్టోబర్ నుంచి బస్సు యాత్రను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ యాత్రకు అన్ని వామప క్షాల నేతలతో పాటు ప్రజాతంత్రవాదులు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. సదస్సులో సీపీఐ జాతీయ కార్య దర్శి డాక్టర్ కె.నారాయణ, మాజీ ఎంపీ, కేంద్ర కార్యవర్గ సభ్యులు అజీజ్‌పాషాతో పాటు వివిధ వామపక్ష నేతలు, పలువురు ప్రజాతంత్రవాదులు పాల్గొని ప్రసంగించారు.

విక్రం గౌడ్ ఇంట్లో కాల్పుల ఘటనపై వీడిన మిస్టరీ

పోలీసులకు చిక్కిన సుఫారీ సభ్యులు

అంతా విక్రం ఆడిన నాటకంగా తేల్చిన పోలీసులు

నేడు మీడియా ముందుకు నిందితులు

విక్రంసహా ఐదుగురిపై అక్రమ ఆయుధాలు కలిగి ఉండడం, పోలీసులను తప్పుదోవ పట్టించడం వంటి సెక్షన్ల నమోదు

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి ముఖేష్ తనయుడు యువజన కా ంగ్రెస్ నేత విక్రం గౌడ్ ఇంట్లో జరిగిన కాల్పుల ఘటనపై మిస్టరీ వీడింది. ఈ ఘటన అంతా నాటకంగా తేల్చిన పోలీసులు ఇందుకు కారకులైన సుఫారి హంతకులను అరెస్టు చేయడంతో పాటు కాల్పులకు కారణమైన తుపాకిని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో విక్రం గౌడ్ బుల్లెట్ గాయాలతో ఆసుపత్రి పాలైన సంగతి తెలిసిందే. తనపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారని విక్రం గౌడ్ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చిన విషయం విదితమే. అతని సతీమణి షిఫాలి కూడా ఇదే విషయాన్ని పోలీసులకు చెప్పింది. అయితే కాల్పులు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన పోలీసులు అటువంటి ఆనవాలు లేక పోవడంతో మొదట ఆత్మహత్య యత్నం కోణంలో విచారించారు. దీనిపైనా పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదు. చివరకు అనుకోకుండా పట్టుబడ్డ ఓ అనుమానితుడిని విచారించగా సుఫారి హంతకులతో విక్రం గౌడ్ చేతులు కలిపి నాటకం ఆడాడని తేలింది. ఇంట్లో తన మాట చెల్లుబాటు కాకపోవడం, అప్పులు ఇచ్చిన వారు డబ్బుల కోసం ఒత్తిళ్లకు గురిచేస్తుండడంతో ఈ సమస్య నుంచి తాత్కాలికంగా బయట పడేందుకు విక్రం గౌడ్ ఈ కాల్పుల నాటకానికి తెరలేపాడని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఇందుకోసం ఆరు నెలల ముందుగానే వ్యూహం రచించి ఇండోర్ నుంచి షార్ప్ షూటర్లను రప్పించుకుని సినీ పక్కీలో తనపై కాల్పులు జరిపించుకున్నాడని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. తనపై మూడు రౌండ్ల కాల్పులు జరిగే విధం గా చూసుకుని, ఇందులో తాను స్వల్ప గాయాలతో బయటపడే విధంగా వ్యూహం రచించాడని పోలీసులు తేల్చారు. కాగా కాల్పుల జరిగిన సమయంలో ఇంట్లోని సిసి కెమెరాలు పనిచేయకుండా ముందుగానే అవి పనిచేయకుండా చూశారని కూడా పోలీసులు తేల్చారు. కాల్పులకు ముందు సుఫారి హంతకులకు విక్రం గౌడ్ తన ఇం ట్లో విందు ఇచ్చినట్లు తేలింది. ఈ విందులో విక్రం సతీమణి షిఫాలి కూడా పాల్గొనట్లు తేలింది. కాగా కాల్పుల తరువాత షిఫాలి తన భర్త చెప్పినట్లే నడుచుకుందని పో లీ సుల విచారణలో తేలింది. ఈ ఘటనలో పోలీసులకు కొందరు నిందితులు దొరికారు. మరో కీలక నిందితుడు పట్టుబడాల్సి వుంది. ఇదే సమయంలో కాల్పులకు కారణమైన తుపాకిని కూడా పోలీసులు జప్తు చేశారు. ఈ కేసులో వెలుగు చూసిన వాస్తవాల నేపథ్యంలో విక్రం గౌడ్‌తో పాటు మరో ఐదుగురిపై పోలీసులు కేసులు నమో దు చేశారు. ఇందులో విక్రం గౌడ్ ఎ1గానూ, అతనిపై కాల్పులు జరిపిన షార్ప్ షూటర్ నందు ఎ2గానూ, ఇతనికి సహకరించిన హైదరాబాద్ వాసి అహ్మద్ ఖాన్ ఎ 3గానూ చేర్చారు. వీరితో పాటు మరో ఇద్దరిపైనా కేసులు నమోదు చేశారు. వీరిలో విక్రం గౌడ్ మినహా మిగతా వారందరిని అరెస్టు చేసిన పోలీసులు బుధవారం మీ డియా ముందు హాజరు పరిచే అవకాశాలున్నాయి. కాగా ఆసుపత్రిలో వున్న విక్రం గౌడ్‌ను కోలుకున్న తరువాత అరెస్టు చేసే వీలుంది.

వార్త

ఇతరులు మనం చెప్పినట్లు చేయాలని ఆశించడమే మనం చేసే మొదటి తప్పు.
-సిసిరో

అప్పు పుట్టక చితికిపోతున్న చిన్నరైతులు

అప్పిప్పువాడు, వైద్యుడు ఎప్పుడు ఎడతెగక పారు ....అంటూ కొత్త ప్రదేశంలో స్థిరపడాలనుకునే వారికి సుమతీశతకకారుడు కొన్ని సూచనలు ఇచ్చాడు. అందులో మొట్టమొదటిది, అందులో ముఖ్యమైనది అప్పు. ఆరోగ్యం సరి కంటే అప్పిప్పువారికే అగ్రతాంబూలం ఇచ్చారు. అప్పుకంతటి అంత ప్రాధాన్యత ఉంది. ఇది కొత్తగా వచ్చింది కాదు. ఎంతో అనుభవంతో కాసివడబోసి వెల్లడించిన సుమతీశతక నీతి ఇది. పూర్వకులు కూడా గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు అప్పులు అందించే వ్యవస్థ ఏదో ఒక రూపంలో కొనసాగుతుండేది. ఆ గ్రామంలో అవసరాన్ని బట్టి రైతులకు రుణసహాయం అందించేవారు. దిగజారిపోతున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా కేవలం లాభాపేక్షే ధ్యేయంగా మారి అధికవడ్డీలు,అపరాధవడ్డీలంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతు అవసరాలను ఆసరాగా తీసుకొని 'నాగు'లంటూ పంట కాలానికి బస్తాకి బస్తా రెట్టింపు వసూలు చేసే విధానం కూడా చోటుచేసుకున్నది. ఈ నాగులకు అపరాధవడ్డీ చెల్లించలేక ఎన్నోకుటుంబాలు వీధినపడ్డాయి. దీని నుండే వెట్టిచాకిరి ఆవిర్భవించింది. గ్రామీణ జీవన విధానంలో ప్రధానంగా రైతులు,రైతుకూలీలకు రుణసహాయం అనేది ఎంతోకీలకం. ఇప్పుడు ప్రధానంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో పెట్టుబడుల కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. ముఖ్యంగా అధికారులు, బ్యాంకు సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడంతో రైతులు కాళ్లఅరిగేలా బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మాఫీ డబ్బువడ్డీతో సహా రాలేదంటూ బ్యాంకు అధికారులు మళ్లీ కొత్త రుణాలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. కొన్నిబ్యాంకుల్లో రోజుకుఇరవై మంది కంటే ఎక్కువ ఇవ్వలేమని నిబంధనలు తమకు తాముగా విధించుకోవడంతో రైతులు రాత్రింబవళ్లు బ్యాంకుల వద్ద వేచిచూడాల్సిన దుర్భర పరిస్థితులు దాపురించాయి. పాలకులు జోక్యం చేసుకొని సంబంధిత బ్యాంకు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేస్తున్నా అవి అమలుకు నోచుకోవడంలేదు. వాస్తవంగా గత రెండు మూడు దశాబ్దాలుగా వ్యవసాయ రంగానికి రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు కీలక పాత్ర వహించాయి.

గతంలో వెళ్లితే అప్పులతో సతమతమవుతున్న గ్రామీణ పరిస్థితులను అర్థం చేసుకొన్న భారతదేశంలోని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 1911 మార్చి17న గుంటూరులో జిల్లాస్థాయి సహకార బ్యాంకు మొట్టమొదటిసారిగా ఆవిర్భవించింది. తర్వాత అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజుపట్టాభి సీతారామయ్య వంటి పెద్దలు కలిసి విజయవాడ కో ఆపరేటివ్ బ్యాంకును స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభి సీతారామయ్య భూములను తనకా పెట్టుకొని దీర్ఘకాల రుణాలను ఇచ్చే భూ తనఖా బ్యాంకులను భారతదేశంలో మొట్టమొదటిసారిగా కృష్ణాజిల్లా గుడ్లవల్లూరులో 1925 అక్టోబర్ 31వతేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణరంగంలో రుణసదుపాయం కల్పించడంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం వచ్చింది. రైతు కష్టాన్ని వడ్డీ,చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరివ్యాపారులకు మరికొందరి పెత్తందారులకు ఇది ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసాదంగా పరిణమించింది. ముఖ్యంగా ఆనాడు వడ్డీ వ్యాపారస్తులకు సంబంధించిన వ్యక్తుల డబ్బులు వసూలు చేయడంలో ఎంత కర్కశంగా వ్యవహరించేవారో ఇప్పటికీ కథలుకథలుగా చెప్పుకుంటున్నారు. సంఘంలో అవమానపరిచేందుకు ఎన్ని మార్గాలున్నాయో అన్ని అవలంభించేవారు. గ్రామీణరంగంలో సహకార పరపతి వ్యవస్థ ప్రవేశించడంతో ఆ బాధలు తప్పిపోయాయని రైతులు ఎంతగానో ఆనందించారు. దీనికితోడు బ్యాంకుల జాతీయకరణతో అనేకరకాల రైతులకు రుణసహాయం అందించేందుకు ముందుకురావడంతో వ్యవసాయరంగానికి ఎంతోచేయూత లభించినమాట వాస్తవం. కానీ పరిస్థితులు రానురాను మారిపోతున్నాయి. పెద్దలపై ఉన్న ప్రేమ, అభిమానాలు చిన్న, సన్నరైతులపై బ్యాంకులుచూపకపోవడంతోపరిస్థితుల్లో మార్పువస్తున్నాయి. సహకారవ్యవస్థ ఒకవిధ కష్టకాలిపోతున్నది. రోజురోజుకు మితిమీరిపోతున్న రాజకీయజోక్యంవల్ల ఎంతో పవిత్ర ఆశయంతోప్రవేశపెట్టిన ఈవ్యవస్థ నష్టాలఊబిలో కూరుకుపోయింది.

సహకారరంగంలో ఎన్నిసార్లు, ఎన్నిమార్పులు చేశారో చెప్పలేం. చివరకు పాలక మండలి లేకుండా తమకు ఇష్టమైన వారికి రాజకీయ పునరావాసం కోసం ఉపయోగించుకుంటున్నారు. రాజకీయ అవసరాల కోసం ఈ పార్టీ, ఆపార్టీ అని లేకుండా అందరూ అన్ని రకాలుగా ఈ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడే కాదు ముఖ్యమంత్రులు మారినప్పుడు కూడా వారి ఇష్టానుసారంగా నిబంధనలను మార్చివేశారు. భూములున్న రైతులే కాదు భూమి లేనివారు కూడా కేవలం పది రూపాయలు చెల్లించి సభ్యులుగా చేరవచ్చునే నిబంధనను చొప్పించారు. ఎన్నికల్లో ఓట్లకోసం ఇష్టానుసారంగా లక్షల సంఖ్యలో పెంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని గ్రామాల్లో జనాభాకంటే సహకార సంఘ సభ్యులే ఎక్కువయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మళ్లీ అందులో తగ్గించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'ఒకరి కోసం అందరూ కలిసి... అందరి కోసం ఒక్కరు నిలిచి' అన్న సహకార స్ఫూర్తికే తూట్లు పొడిచారు. ఆ వ్యవస్థ అలా నిర్వీర్యమైపోతే వాణిజ్య బ్యాంకులు కూడా నిబంధనల పేరుతో రైతులను పెడుతున్న బాధలు వర్ణనాతీతం.

“భారతదేశంలో అత్యధిక ముస్లింలు హిందువుల సంతతే.”

■ బిజెపి ఎంపి హుకుందేవ్ నారాయణ్ యాదవ్



“మంత్రులు విధానాల రూపకల్పన వరకే పరిమితం కావాలి. మిగతా పనులన్నీ అధికారులే చేయాలి.”

■ కేంద్ర మాజీ మంత్రి ఎం.వెంకయ్యనాయుడు



ప్రజావాక్కు



ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించాలి

సర్కారు పాఠశాలల్లో చదవడం, రాయడం రాని వారి కోసం అరవైరోజుల కార్యక్రమం ప్రవేశపెట్టారు. దీనిపై ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇచ్చారు. రెగ్యులర్ పాఠాలు చెబుతూనే అదనంగా వెనుకబడిన విద్యార్థులకు మౌలిక అంశాలు, గణితంలో చతుర్విధ ప్రక్రియలు నేర్పాలని ఉత్తర్వులు జారీ చేశారు. అయితే పాఠశాల విద్యార్థులపై చదువుల ఒత్తిడి అధికమవుతోంది. వారికి మానసిక ఉల్లాసాన్నిచ్చే ఆటలూ తమ విద్యలో భాగమనే విషయాన్నే విద్యాశాఖాధికారులు మరచిపోతున్నారు. క్రీడా మైదానాల ఉనికే లేకుండాపోయింది. విద్యార్థులను ఉల్లాసపరిచే విధంగా ఆటలకూ పాఠశాలలు కొన్ని పీరియడ్లు కేటాయించాలి. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి, చదువుల ఒత్తిడి నుంచి పిల్లలకు ఉపశమనం కలగడానికి ఆటపాటలు, వ్యాయామాలు ఎంతో అవసరమనే విషయాన్ని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతోపాటు అందరూ విస్మరిస్తున్నారు. చాలా బాధాకరమైన విషయం ఇది. ఒత్తిడిని దూరం చేసే యోగా, కరాటే, ఆసనాలకు స్థానం కల్పించాలి. చదువుతోపాటు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు విధిగా కొంత సమయాన్ని కేటాయించేలా రాష్ట్ర విద్యాశాఖ చర్యలను చేపట్టాలి.

● జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

సమయ పాలన పాటించాలి

ప్రతి పనికి ఒక సమయాన్ని కేటాయించటం, ఆ సమయంలోనే ఆ పనిని చేయటాన్ని సమయపాలన అంటారు.ప్రతి ఒక్కరు సమయపాలన పాటించడం అలవాటు చేసుకోవడం చాలా మంచిది. సమయపాలన పాటించే వారిని అందరు గౌరవిస్తారు. కార్యాలయానికి అధికారి సమయానికి చేరుకుంటే కిందిస్థాయి ఉద్యోగులు కూడా సమయానికి కార్యాలయానికి చేరుకునే ప్రయత్నం చేస్తారు. ఇంట్లో పెద్దలు సమయపాలన పాటిస్తే పిల్లలు కూడా వారితోనే వేళకు తమపనులను చేసుకుంటారు. ముఖ్యంగా ఆహారం, నిద్ర వంటి విషయాలలో పిల్లలు సమయపాలన పాటించేలా చూడాలి. ఈరోజుల్లో చాలా మంది అర్ధరాత్రి వరకు టి.వి,సెల్‌ఫోన్ ఇంటర్‌నెట్‌లతో కాలక్షేపం చేస్తూ ఆహారం తీసుకోరు, నిద్రపోరు. సమయానికి ఆహారంనిద్రలేని వారు అనారోగ్యానికి గురవుతారని తెలిసి కూడా నిర్లక్ష్యం వ్యవహరిస్తుంటారు. సమయపాలన పాటించటం వల్ల ఆరోగ్యంతోపాటు క్రమ శిక్షణ కూడా అలవడుతుంది.

● ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

సెల్ మాట్లాడుతూ డ్రైవింగ్ ప్రమాదం

సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్‌చేయడం రోజురోజుకీ ఎక్కువ అవుతుంది. ఈ పరధ్యానంతో ప్రమాదాలు పెరుగుతున్నాయి. డ్రైవింగ్‌లో సెల్ మాట్లాడటాన్ని సంపూర్ణంగా నిషేధించాలి. రాంగ్‌రూట్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్ తదితర కారణాలకు శిక్షగా పాయింట్లు వేస్తున్నారు. సెల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడానికీ పాయింట్లు కేటాయించాలి. లేకపోతే ఈ పరధ్యానపు డ్రైవింగ్‌తో సామాన్యులూ బలి అవుతున్నారు.

● సరికొండ శ్రీనివాసరాజు, హైదరాబాద్

దళితులను ఆదుకోవాలి

అంబేద్కర్ పేరిట ఓట్లు భారీగా దండుకునే ప్రభుత్వాలు అంబేద్కర్ మహనీయుని స్వప్నమైన దళితుల వివక్షతను పోగొట్టేందుకు చిత్తశుద్ధితో కృషి చేయడం లేదు. ముఖ్యంగా దళితులపై వివక్షతను చాటే సందర్భాలు తెలుగురాష్ట్రాలలో ఎక్కువగా జరుగుతున్నాయని జాతీయ ఎస్సీ,ఎస్టీ సంక్షేమ సంఘం తన వార్షిక నివేదికలో ప్రకటించడం ప్రభుత్వాల వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనం. సాంకేతిక ప్రగతి అద్భుతాలను సృష్టిస్తూ మానవుల అరచేతిలో మొత్తం ప్రపంచాన్ని ఉంచుతున్న నేటి కాలంలోకూడా ఒకే వర్గం వారిపై ఇంకా దాడులు కొనసాగుతుండడం దారుణం. భూ తగాదాల కారణంగా దళితులు ప్రధానంగా ఉన్న పశ్చిమగోదావరి జిల్లాలోని గంగపర్రు గ్రామాన్ని వెలివేయడమే కాకుండా అక్కడి దళితులపై దాడులు చేయడం ఇంత జరిగినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం. ఈ సంఘటనపై ప్రభుత్వం తక్షణం స్పందించాలి.

● సి.ప్రతాప్, శ్రీకాకుళం

సెన్సార్‌బోర్డు తీరు మారాలి

నేడు వయోభేదంలేకుండా నేడు బాలికలు, యువతులు, లైంగిక వేధింపులకు గురవుతున్నారు. ప్రేమపేరుతో వేధింపులు భౌతిక దాడులతో యువతులు బయట తిరగలేని పరిస్థితి ఏర్పడుతోంది. పరిస్థితులు ఇలా ఉన్నా ఎక్కడెక్కడో విద్యాసంస్థలకు ఎన్నో ఇబ్బందులుపడుతూ బాలికలు, యువతులు వెళ్లాల్సి వస్తోంది. సినిమాల ప్రభావంతో పోకిరీకుర్రాళ్లు యువతుల వెంటపడి, అసభ్యపదజాలంతో దూషించడం,ప్రేమించమని వేధించడం, తిరస్కరిస్తే అఘాయిత్యాలకు పాల్పడడం చేస్తున్నారు. మహిళలపై లైంగిక నేరాలను అరికట్టేందుకు నిర్భయ చట్టం వచ్చినా ఫలితం లేకుండాపోయింది. ఇవేవి పట్టించుకోకుండా ఫిలింసెన్సార్‌బోర్డు చెత్త సినిమాలకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇస్తోంది. సెన్సార్ బోర్డు సభ్యులు బాధ్యతగా విధులు నిర్వహిస్తే సినిమాల తీరు కొంతవరకైనా మారుతుంది.

● వులాపు బాలకేశవులు, గిద్దలూరు, ప్రకాశంజిల్లా

ఉద్యోగులకు అన్యాయం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. తమకెప్పుడు పదోన్నతి వస్తుందో కూడా తెలియని దుస్థితిలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విదానాల వలన ప్రభుత్వ ఉద్యోగులు దిక్కులేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసులను 60ఏళ్లకు పైగా పొడిగించి అన్ని రాయితీలను వారికి కల్పిస్తున్నది. ఇక్కడ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెడుతున్నది.

● మిస్సుల శివరామకృష్ణ, అత్తాపూరు

గ్రంథాలయాలు విస్తరించాలి

ప్రతి పాఠశాలకు నిర్బంధంగా గ్రంథాలయాలు అవసరం. చిన్న తరగతుల నుంచే పిల్లలకి పాఠ్యపుస్తకాలతోపాటు గ్రంథాలయాల పుస్తకాలు చదివే అభ్యసనం అలవరచాలి. ప్రతి పాఠశాలలో దిన, వార, పక్ష,నెల పత్రికలు తెప్పించాలి. ప్రార్థన సమయం అనంతరం విద్యార్థులచే పేపర్లో వచ్చే ముఖ్య శీర్షికలు చదివింపచేయాలి. విద్యార్థులను విజ్ఞానవంతులను చేయాలి.

● ఆమంచర్ల ఉష, తిరుపతి

స్వయం రక్షణ సామర్థ్యానికి సర్కారు స్వస్తి!

బి. చంద్రయ్య

ఆల్ ఇండియా డిఫెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ భారత దేశంలోని 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు, 52 డి.ఆర్.డి.ఓ.ల్యాబ్స్,డి.జి.క్యూ.ఎ, డి.జి.ఎ.క్యూ.ఎ., యం.ఇ.ఎస్, ఇ.ఎం.ఇతోపాటు ఆర్మీ, నావీ, ఎయిర్‌ఫోర్స్‌కు సంబంధించిన 430యూనియన్లకు నాయకత్వం వహిస్తూ రక్షణరంగంలో స్వయం సమృద్ధికి పాటుపడింది.ఏ దేశానికైనా ఆ దేశ రక్షణ అతిముఖ్యమైన అంశం. అందుచేతనే ప్రపంచ దేశాలన్నీ వాటి స్వంత రక్షణ పాలసీ కలిగి ఉన్నాయి. అత్యధిక మిలటరీ సామర్థ్యం కలిగిన ప్రపంచ దేశాలలో భారతదేశం మూడవస్థానంలో ఉన్నది. ఆర్మీ,నేవి, ఎయిర్ ఫోర్స్ దేశీయ పరిజ్ఞానంతో పూర్తిసామర్థ్యం కలిగి ఉన్నట్లయితే దేశాన్ని సురక్షితంగా కాపాడుతాయి. రక్షణరంగంపై ఖర్చుపెట్టే దేశాలలో భారతదేశం ప్రపంచంలో ఐదవస్థానంలో ఉంది.2015 సంవత్సరంలోభారతదేశ జిడిపిలో2.4038శాతం రక్షణరంగంలో ఖర్చు చేసింది.రక్షణరంగంలో ఉపయోగించే టెక్నాలజీ చాలా క్లిష్ట మైనది. ఖర్చుతో కూడుకున్నది. బ్రిటిష్‌వారు దేశం నుండి వెళ్లాక, భారతదేశం స్వంత రక్షణ సామర్థ్యం గురించి ఆలోచించి మొదటి పారిశ్రామిక తీర్మానం 1948లో అన్ని అంశాలు చేర్చడం జరిగింది. దీనిలో దేశ సార్వభౌమత్వం, స్వావలంబన,గురించి ఆలోచించి నిర్ణయం తీసుకోవడంజరిగింది.తర్వాత 1956లో భారతదేశంలోని కీలకరంగాలైన రక్షణ, రైల్వే, ట్రాన్స్‌పోర్టు, అటామిక్ ఎనర్జీ మొదలైన రంగాలు ప్రభుత్వఆధీనంలోనే అభివృద్ధి చేయాలని తీర్మానించారు.

41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు,52రక్షణరంగ పరిశోధన సంస్థలు (డిఆర్‌డిఓ), డాక్‌యార్డులు, మొదలైనవి నిర్మించబడ్డాయి. వీటిని విస్తరించి పటిష్టపరచాల్సిన బాధ్యత విస్మరించి వీటిని నిర్వీర్యం చేసే పనులను గత కాంగ్రెస్‌ప్రభుత్వం చేపట్టగా బిజెపిప్రభుత్వం వాటిని మరింత ఉధృతంగా అమలు జరుపుతున్నది. ఇందులో భాగంగానే రక్షణ రంగంలోకి100శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇచ్చింది. మన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు ఉత్పత్తి చేసే 182 వస్తువులను బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేయాలని నిర్ణయించింది. 20వేల కోట్ల రూపాయల విలువైన యుద్ధనౌకల నిర్మాణాలను రిలయన్స్ లేదా ఎల్అండ్ టి సంస్థలకు అప్పగించాలని నిర్ణయించుకున్నది. వీటి టెండర్లలో హెచ్ఎస్ఎల్ లాంటి ప్రభుత్వరంగ సంస్థలు ఏవీ పాల్గొనకూడదని షరతు పెట్టింది. ఇప్పటికే 220 కంపెనీలకు లైసెన్సులు ఇచ్చారు. 35వేల కోట్ల రూపాయలతో 12 యుద్ధనౌకలను (స్వీపర్లను) దక్షిణ కొరియా నుండి కొనుటకు నిశ్చయించారు. ఒక లక్ష40వేల కోట్లవిలువైన యుద్ధ విమానాలను అమెరికా లేదా యూరప్ దేశాల నుండి కొనుగోలు చేయాలని నిర్ణయించారు. లాభాల కోసం ఏపనికైనా పెట్టుబడిదారులు తెగబడతారన్నది జగమెరిగిన సత్యం. వీరు తయారు చేసిన ఆయుధాలు లాభాల కోసం ఎవరికైనా అమ్ముకుంటారు. ఇప్పటికే ఉగ్రవాదులు,నక్సలైట్లు, సంఘవ్యతిరేక శక్తుల చేతిలో ఆయుధాలు చూస్తున్నాం. రేపు అమెరికాలోలాగ స్కూల్‌పిల్లల సంచులలో పెన్‌లకు బదులు గన్‌లు చూడవల్సి వస్తుంది. పెట్టుబడిదారులకు లాభాలు రావాలంటే వారు తయారు చేసే ఆయుధాలు అమ్ముడుపోవాలి. దానికి యుద్ధాలు కావాలి. ఆ యుద్ధాలను అమెరికా ఏ రకంగా సృష్టించిందో అన్న విషయం ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, లిబియా, సిరియా, ఆఫ్రికా ఖండంలోని అనేక దేశాలను చూస్తే అర్థం అవుతుంది. మన పక్కనున్న పాకిస్థాన్‌కు ఆయుధాలు అమ్మడంతోపాటు ఉగ్రవాద మూకలను ఏ విధంగా మనదేశం పైకి ఎగదోస్తుందో నిత్యం మనం చూస్తున్నాం. ప్రైవేట్ కంపెనీలు అద్భుతంగా పనిచేస్తాయని ప్రభుత్వ నేతలు ఊదరగొడుతుంటారు. అదే నిజమైతే దేశవ్యాప్తంగా ఐదు లక్షల పైబడిన భారత, ప్రైవేట్ కంపెనీలు ఎందుకు మూతపడ్డాయో చెప్పాలి. విజయమాల్య వంటి పెద్దపెద్ద పెట్టుబడిదారులు 11 లక్షల కోట్ల రూపాయలను ఎందుకు బ్యాంక్‌లకు ఎగనామం పెట్టారో సమాధానం ఇవ్వాలి. రాజకీయ నాయకులకు, పెద్దపెద్ద అధికారులకు ఆయుధ వ్యాపారులు భారీ ముడుపులు సమర్పించుకుంటారు. ఈ కమిషన్ల కోసమే ప్రైవేట్ ఆయుధ పరిశ్రమలను దేశాన్ని ఏలే పాలకవర్గాలు ప్రోత్సహిస్తున్నాయి. భోఫర్సు తుపాకుల నుండి వెస్టా హెలికాప్టర్ల కొనుగోలు వరకు మనం చూశాం. చివరికి శవపేటికలు కొనుగోలులోను గతంలో బిజెపి ప్రభుత్వనేతలు కమిషన్లకు కక్కుర్తిపడి, తమ దేశభక్తిని నిరూపించుకున్నారు. రక్షణరంగంఅనగానే రహస్యం అని ప్రభుత్వం చెప్తుంది. ఈ రహస్యం మాటున వేల కోట్లు ప్రజాధనానికి జవాబుదారితనం లేకుండాపోయింది.

ప్రభుత్వ ఆధీనంలోని ఇస్రో ఒకేసారి 103 ఉపగ్రహాలను అంతరిక్షంలోనికి పంపి ప్రపంచానికి మన సత్తా చాటింది. అటువంటి సత్తా మనదేశంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు, డిఆర్‌డిఓలకి ఉన్నది. కావలసిందల్లా వాటికి తగిన నిధులిచ్చి వాటి పరిశోధనలకు అడ్డం పడకుండా ప్రభుత్వం ఉండాలి. మన డాక్‌యార్డులు ఎక్కడో తయారై వచ్చిన యుద్ధనౌకలను ఎటువంటి శిక్షణ ఇవ్వకపోయినా రిపేర్లు చేసి తమ నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు. మన రక్షణ రంగంలో శాస్త్రవేత్తలు, మేధావులు, అధికారులకు, సురక్షితమైన కార్మిక వర్గానికి కొదువలేదు. వీరి నైపుణ్యాన్ని ఉపయోగించుకుంటే ప్రపంచంలోనే తిరుగులేని అజేయశక్తిగా మన రక్షణరంగాన్ని నిలబెడతారు. దేశరక్షణను కంటికి రెప్పలా కాపాడుతారు. 'మేకిన్ ఇండియా' పేరుతో సర్వసంపదలను తనకు కావాల్సిన అదానీ, అంబానీ లాంటి బహుళజాతి కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నది బిజెపి ప్రభుత్వం. వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టిన విజయమాల్య లాంటి వారికి అండగా నిలుస్తున్న చరిత్ర కలిగి ఉంది. నల్లధనం పేరుతో పెద్దనోట్లు రద్దు చేసి, నగదు రహితమంటూ కార్పొరేటు పన్నుల పోటుతో ప్రజలను ఇక్కట్లపాలు చేస్తున్నది. ప్రజల బాధలను, రైతుల ఆత్మహత్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దేశ రక్షణ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులుగా దేశాభిమానులుగా ఈ రంగంలో జరుగుతున్న దుర్మార్గాన్ని అర్థం చేసుకున్న వారిగా ఆల్ ఇండియా డిఫెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జూలై మూడు నుండి న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద రిలేహంగర్ స్ట్రైక్ నిర్వహించింది. ఇప్పటికి 27 రోజులు గడిచింది. దేశ నలుమూలల నుండి రక్షణశాఖలో పనిచేసే ఎఐడిఇఎఫ్ నాయకులు కార్యకర్తలు ప్రతిరోజు 100 నుండి 150 సంఖ్యలో పాల్గొంటున్నారు. ఈ ధర్నాకు మద్దతుగా బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీల జాతీయ నాయకులు ధర్నా శిబిరానికి వచ్చి వారి మద్దతు తెలుపు తున్నారు. ఈ పోరాటం ఒక్క రక్షణ శాఖలోని నాలుగు లక్షల ఉద్యోగుల సమస్య కాదని, దేశంలోని 125 కోట్ల ప్రజల రక్షణ సమస్య అని ప్రభుత్వాన్ని ఎండగడుతున్నారు. ఇదే అంశంపై పార్ల మెంట్, సిపిఐ, సిపిఐఎం, కాంగ్రెస్, ఇతర పార్టీ ఎంపీలు ప్రభుత్వాన్ని నిలదీయడమైంది. ఈపోరాటం ఆగస్టు 14వరకు కొనసాగుతుంది.మన తెలుగు రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రక్షణశాఖ ఉద్యోగులు జూలై 24, 25,26,27 తేదీలలో మెదక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, హైదరాబాద్‌లో డిఆర్‌డిఓ ల్యాబ్స్, విశాఖలోని నేవి, ఎస్.ఎస్.టి.ఎల్ నుండి 250 మంది వరకు పాల్గొన్నారు. ఈ రిలే నిరాహారదీక్షలు జరుగుతున్న సందర్భంగానే ఒకసారి రక్షణమంత్రి రక్షణ శాఖ సెక్రెటరీతో సమావేశం జరిగింది.అన్ని అంశాలు వివరించడం జరిగింది. అయినా ఎలాంటి కచ్చితమైన హామీ వారి నుండి రాలేదు. అందుచేత ఆగస్టు 14 తర్వాత ఎ.ఐ.డి.ఇ.ఎఫ్ వర్కింగ్ కమిటీ సమావేశమై నిరవధిక సమ్మెకు సన్నద్ధం అవుతుంది. ఈ దేశ రక్షణకై సాగుతున్న పోరాటానికి ప్రజలందరి మద్దతు కూడ కట్టాల్సిన బాధ్యత పత్రికా రంగంతో పాటు ఎలక్ట్రానిక్ మీడియాపై కూడా ఉంది. ❐

(రచయిత: ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎఐడిఇఎఫ్)

ప్రాణాలు తీస్తున్న అల్పప్రాణి

బి.రామకృష్ణ

దోమ అల్పప్రాణియే.కానీదాన్నికట్టడిచేయడం సాధ్యం కావడం లేదు.2015 సంవత్సరంలో దేశంలో కోటి 30 లక్షల మలేరియా కేసులు నమోదయ్యాయి. 24వేల మంది మృతి చెందారు. గత ఏడాది కాలంలో వివిధ దేశాల్లో 21.2 కోట్ల కేసులు కొత్తగా నమోదై నాలుగు లక్షల 20వేల మంది ప్రాణాలు కోల్పోయారు.ఈ అల్పప్రాణి ఎన్నోవేల ప్రాణాలు తీస్తున్నా నివారణకు సరైన ప్రణాళిక సజావుగా అమలు కావడం లేదు. అందువల్లనే ప్రపంచంమొత్తం మీద 340 కోట్లమందికి మలేరియా సోకే ప్రమాదం ఉందని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. డెబ్బయ్యేళ్ల క్రితం దేశంలో ఏటా ఏడున్నర కోట్ల మలేరియా కేసులు నమోదయ్యేవి. ఎనిమిది లక్షల మంది ప్రాణాలు కోల్పోయేవారు. ఇప్పుడు మలేరియా కేసులు చాలా వరకు తగ్గుముఖం పట్టాయి. ఏటా 10నుండి11లక్షల కేసులే నమోదవుతున్నాయి. ఇప్పటికే మన దేశంలో 200 జిల్లాల్లో 20శాతంజనాభా మలేరియా పీడితులవుతున్నారు. ఒడిశా, పశ్చిమ బంగా,కర్ణాటక,జార్ఖండ్,మధ్యప్రదేశ్,గుజరాత్,మహారాష్ట్ర, ఈశాన్య భారతంలో మలేరియా కేసులు ఎక్కువగానే కనిపిస్తున్నాయి.

2024 నాటికి కేంద్ర పాలిత ప్రాంతాలతో సహా అన్ని రాష్ట్రాల్లో వెయ్యి మందిలో కనీసం ఒక్కరైనా మలేరియా రోగి కాకుండా చేస్తామని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. ఈ మేరకు ఏడాదిన్నర క్రితం జాతీయ కార్యాచరణ పథకాన్ని ఖరారు చేసింది. మలేరియాతోపాటు డెంగీ, చికున్‌గున్యా, తదితర వ్యాధుల నివారణకు గట్టి ప్రయత్నం చేస్తామని ప్రకటించింది. ఆగ్నేయాసియా ప్రాంతంలోని మలేరియా కేసులు, మరణాలను పరిశీలిస్తే 70 శాతం భారత్‌లోనే నమోదవుతుండడం విశేషం.మలేరియాకు తోడుగా డెంగీ, స్వైన్‌ఫ్లూ వీరవిహారం చేస్తున్నాయి. వర్షాకాలం ప్రారంభమయింది. చినుకులు పడితే మురికి వాడలు ఎలా ఉంటాయో నగరాల్లో వీధులు ఎంత అధ్వాన్నంగా తయారవుతాయో అందరికీ తెలిసిందే. దేశంలోని మురికివాడల్లో 70 శాతం పిల్లలు డెంగీ బారినపడుతున్నారు. ఈ ఏడాది మొదటి ఆరునెలల కాలంలో దేశం మొత్తం మీద 12వేల స్వైన్‌ఫ్లూ కేసులు నమోదయ్యాయి.ఆరువందల మంది మృత్యువాత పడ్డారు. రోదసీలో గ్రహాల స్థావరాలను గుర్తించేలా మన శాస్త్రవిజ్ఞానం పెరిగినా దోమల స్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయో కనిపెట్టలేక పోవడం శోచనీయం. ఉపగ్రహాల సాయంతో దోమల స్థావరాలను గుర్తించలేమా?ఇటీవల కాలంలో ఉపగ్రహ ఛాయచిత్రాల ద్వారా దోమల స్థావరాలను పరిశీలించే ప్రయత్నం జరుగుతున్నట్టు భోగట్టా. ఆ ప్రయోగాలు జయప్రదమయితే మలేరియా, డెంగీవంటి ప్రాణాంతక వ్యాధులు విస్తరించకుండా ముందే నివారించే మార్గం ఏర్పడుతుంది. అయితే దీనికిరాష్ట్రాల నుంచి కూడా సమన్వయ సహకారం అవసరమని కేంద్ర ప్రభుత్వం కాంక్షిస్తోంది. బల్గేరియా, హంగరీ, తైవాన్ వంటి దేశాలు 1972కు ముందే మలేరియాను నివారించగలిగాయి. అలాగే ఆస్ట్రేలియా,బ్రునై,క్యూబా,సింగపూర్ దేశాలు 1990కు ముందే మలేరియా నుంచి విముక్తి పొందినట్టు తెలుస్తోంది. చైనా, మలేసియా, భూటాన్ , నేపాల్, దక్షిణాఫ్రికా, మెక్సికో తదితర దేశాలు 2020 నాటికి మలేరియాను పూర్తిగా నివారించాలన్న పట్టుదలతో ముందుకు సాగుతున్నాయి.ఒకనాడు లక్షలాది మలేరియా కేసులు నమోదయ్యే శ్రీలంక కూడా గత ఏడాది మలేరియా నుంచి విముక్తి పొందినట్టు ప్రకటించుకొంది. 17ఏళ్ల క్రితం శ్రీలంకలో ఏటా రెండు లక్షలవరకు మలేరియా కేసులు నమోదయ్యాయని ఈసందర్భంగా తెలుసుకోవడం అవసరం.2015లో మాల్దీవులు మలేరియా నుంచి విముక్తి పొందాయి.మన దేశం కన్నా అత్యధిక వర్షపాతం, అడవుల విస్తీర్ణంతో మలేరియా వంటి విషజ్వరాలతో బాధపడే దేశాలే నేడు మలేరియా నుంచి విముక్తి పొందినప్పుడు మనం ఎందుకు మలేరియాను నిర్మూలించలేం అన్న ప్రశ్న ఎదురవుతుంది. ముఖ్యంగా రాష్ట్రాలు, జిల్లాలు, గ్రామాలు ఎవరికి వారే పరిశుభ్రత పకడ్బందీగా పాటించేలా స్వచ్ఛ భారత్ తప్పనిసరిగా అమలు కావాలి. మురుగు నీటి కాల్వలు, రక్షిత మంచినీటి పథకాలు సరిగ్గా నిర్వహించగలగాలి. పారిశుద్ధ్యం దుస్థితిని నివారించాలి. ఆరోగ్య కేంద్రాలను ఎలాంటి లోపాలు లేకుండా బలోపేతం చేయాలి. స్థానిక ప్రజాపాలనా యంత్రాలుగా ఇందులో పూర్తిగా బాధ్యతవహించాలి. ఇవన్నీ సమష్టిగా సాగితేనే 2017-11 మధ్య మలేరియా నిర్మూలనకు ఉద్దేశించిన అయిదేళ్ల జాతీయ వ్యూహం జయప్రదమవుతుంది. దీనికోసం కేటాయించిన 10వేల కోట్లు సార్థకమవుతాయి. ఇదిలా ఉండగా భాగ్యనగరంలో దోమల బెడద తీవ్రమైంది.మస్కిటో కాయిల్స్, దోమ తెరలు, లిక్విడ్ వాడినా ఫలితం ఉండటం లేదు. దోమల నియంత్రణకు జీహెచ్ఎంసి ఏటా25 నుంచి 30కోట్లవరకుఖర్చు పెట్టియాంటీ లార్వా ఆపరేషన్, ఫాగింగ్ చేస్తున్నా దోమల దాడి ఆగడంలేదు.రూ.40లక్షలు వెచ్చించి 30 కిపైగా చెరువుల్లో గుర్రపుడెక్కను తొలగించారు. అలాగే దోమలు వృద్ధి చెందకుండా 185 చెరువులు, కుంటల్లో గంబూసియా చేపలను విడిచిపెట్టారు. వారంలో మూడు, నాలుగుసార్లు ఒకే ప్రాంతంలో ఫాగింగ్ చేసినట్టు అధికారులు లెక్కలు చూపుతున్నారు. దోమల నియంత్రణ విభాగంలో 2375 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. అయినా నివారణ మార్గాలు కనిపించడం లేదు. సిబ్బంది వేతనాలు, రసాయనాలు, ఫాగింగ్ యంత్రాల్లో విని యోగించే డీజిల్, ఇతరత్రా ఖర్చుల పేరిట ఏటా జిహెచ్ఎంసి రూ. 30 కోట్లు ఖర్చు చేస్తున్నా బూడిదలోపోసిన పన్నీరవుతోంది.నగరంలో దోమల స్థావరాలుగా కొన్ని ప్రాంతాలు పేరు పడ్డాయంటే పారిశుద్ధ్యం దుస్థితి ఆ ప్రాంతాల్లో ఎలా ఉందో తెలుస్తుంది.నాచారం, మల్లాపూర్, మౌలాలి, చర్లపల్లి, తార్నాక, అడ్డగుట్ట, మాణికేశ్వరినగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్,నల్లకుంట,రామంతాపూర్, రాజేంద్రనగర్, ఉప్పల్, అంబర్‌పేట, యూసుఫ్‌గూడ, జీడిమెట్ల,చింతల్, భోలక్‌పూర్, తిరుమలగిరి, బీకేగూడ, బోరబండ, బాలానగర్, కూకట్‌పల్లి, ఫలక్‌నూమా, రామ్నాస్‌పూరా, జంగంమెట్, డబీర్‌పురా, గౌలిపురా తదితర ప్రాంతాలు దోమల స్థావరాల జాబితాలో చోటు చేసుకున్నాయి. ❐

(మదర్ థెరిస్సా కేర్ సెంటర్)

ఉపాధ్యాయులందరికి ఏకీకృత సర్వీస్ అవసరం

సిహెచ్.వి.ప్రభాకర్ రావు

మనదేశంలో అనేక రకాల జాతుల,వర్గాల ప్రజలకు అనేకరకాలైన విద్యాసంస్థలు, విద్యాలయాలు న్నాయి. దేశవ్యాప్తంగా విద్యావ్యవస్థనిర్వహణలో అనేక లోపాలున్నాయి. అయినా ఎన్నో విజయాలుసాధించాం. ఉపాధ్యాయులలో వర్గాలు, శ్రేణులు, శాఖలు అంటూ వేతనాలలో హోదాలలో అనేక భేదాలు, తేడాలు అన్నిటిని ఏకీకృతం చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికీ విద్యను ఎలా నిర్వచించాలో కూడా స్పష్టమైన అవగాహన ప్రభుత్వాధినేతలకు గాని, ఇతర నాయకులకు కాని, విద్యావేత్తలకు కాని ఉన్నట్లు అనిపించదు. గాలివాటంగా పథకాలు ప్రవేశపెట్టడం, నిధులు ఖర్చుచేయడమే లక్ష్యంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయి.స్వాతంత్య్రం వచ్చి 70 సంవత్సరాలు గడిచినా, దేశమంతా ఒకే విధమైన విద్యావ్యవస్థ లేదు. కనీసం ఒక రాష్ట్రంలో ఒకే విధమైన విద్యావ్యవస్థ ఉందా అంటే అదికూడా లేదు. ఒక రాష్ట్రంలో పది రకాల పాఠశాలలు, పదిరకాల కళాశాలలు, వంద రకాల శ్రేణుల ఉపాధ్యాయులు ఉండడం ఏరకమైన విధానమో అర్థంకాదు. కోట్లాడి తెచ్చుకున్న కొత్త రాష్ట్రంలో బడుగువర్గాలకు మాత్రమే పరిమితమైన ప్రభుత్వపాఠశాలలను, కార్పొరేట్ విద్యాలయాలకు దీటుగా తీర్చిదిద్దాలనే ఆశయంతో ప్రభుత్వం శ్రమిస్తుంది. మళ్లీ ఉన్నత వర్గాల వారు కూడా ప్రవేశాలకు పోటీపడేలా తీర్చిదిద్ది, సమాజానికి ప్రతీకలుగా నిలవాలి. ప్రభుత్వ విద్యాలయాలంటే ప్రగతికి నిలయాలుగా, నూతన దేవాలయాలుగా మారాలి. ప్రభుత్వానికి అన్ని వర్గాల ఉపాధ్యాయ సంఘాలు, నేతలు సహకరించి ఏకీకృత సర్వీస్ నిబంధనలను రూపొందించుకోవాలి. అన్నిరకాల శ్రేణుల ఉపాధ్యాయులు బోధించేది ఒకే విద్య. ఒకే రకమైన వర్గానికి, ఒకే జాతి విద్యార్థులకు, అయినా ప్రతిపాఠశాలలో, కళాశాలలో చదివే విద్యార్థికి బోధించే ఉపాధ్యాయులు ఒకటే.అయినా ఉపాధ్యాయులలో అనేక తేడాలు, వ్యత్యాసాలున్నాయి. ఒక బడి నుండి మరో బడికి అవసరాన్ని బట్టి విద్యార్థులను బదిలీ చేయవచ్చు. కాని ఆయా బడులలో కళాశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులను, అధ్యాపకులను మాత్రం అవసరానికి అనుకూలంగా బదిలీ చేయడానికి మాత్రం నిబంధనలు ఒప్పుకోవు. ఒక పంచవర్ష ప్రణాళికలో ప్రవేశపెట్టిన విధానం మరో ఐదేళ్లకు ఉండదు. కాని మారిన విధానంలో అప్పటి వరకు ఉన్న ఉద్యోగుల గురించి సరైనప్రతిపాదనలేవి ఉండవు. ప్రాథమిక స్థాయి నుండి, ఉన్నత విద్య వరకు ఉండే లక్షల మంది ఉద్యోగులపై కాని, ఉపాధ్యాయులపై కాని సరైన నియంత్రణ చేసి, నిర్దేశాలు ఇచ్చి, వారి నుండి గరిష్టమైన ఫలితాలను రాబట్టగల యంత్రాంగం ప్రభుత్వం వద్ద లేకపోవడం విద్యారంగం చేసుకొన్న దురదృష్టమేమో. కోట్లాది నిధులను ఖర్చు చేస్తున్నా ఫలితాలు మాత్రం నానాటికీ తీసికట్టుగానే ఉంటున్నాయి. సామాజిక అవసరాల మేర ప్రత్యేక వ్యవస్థలను ప్రారంభించినా, అందులో ఆయా సామాజిక వర్గాల వారికే ఉద్యోగాలు అనే నిబంధనలు మాత్రం ఏమీ లేవు. విద్యార్థుల సంఖ్యను పెంచడానికి వెనుకబడిన వర్గాల ప్రజల్లో ఉన్నపిల్లలకు మిగతావర్గాలతో సమానమైన అవకాశాలు కల్పించడానికి ఏర్పాటు చేసే విద్యాసంస్థలలో ప్రవేశాలకు మాత్రమే ప్రత్యేకనిబంధనలు విధించారు. ఇదే సరైన విధానం. పేరు ఏదైనా, ఏ సామాజిక వర్గం అభ్యున్నతి కోసం సంస్థలున్నా, అందులో పనిచేసే వారందరి అర్హతలు, పనివిధానం దాదాపు ఒక్కటే.మనకున్న పరిమితుల మేరకు, అక్షరాస్యతను పెంచాలని, అందరికి సమాన అవకాశాలను కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌లు, వెనుకబడిన, మైనార్టీ తరగతులకై ప్రత్యేక నిధులు ఏర్పాటు చేసుకొని ఆయా మొత్తాలు వారికోసమే ఖర్చు చేయడంలో భాగంగా విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తున్నారు. ఇది అవసరం కూడా. ఇందులో తప్పులేదు.

ఏ సామాజిక వర్గానికైనా,విద్యనందించే ఉపాధ్యాయులు అందరూ ఒక్కటే. ఎందుకంటే ఆయా ప్రత్యేక సామాజిక వర్గాల కోసం ఏర్పాటు చేసే సంస్థలలో ఆయా వర్గాల ఉపాధ్యాయులే పనిచేయడం లేదు. కాని ఒకరకమైన విద్యాసంస్థలో నియమించబడి, పని చేసే వారు మరో విద్యాలయానికి బదిలీ చేయడానికి కాని, అక్కడ పనిచేయడానికి కాని మన నిబంధనలు ఒప్పుకోవు.ఇలాంటి నిబంధనలే గతంలో ప్రభుత్వ,పంచాయిత్‌రాజ్ ఉపాధ్యాయుల పేర, ఉపాధ్యాయ వర్గాలను విడదీసి ఇరవై ఏళ్లపాటు తెలుగు రాష్ట్రాలలో విద్యావ్యవస్థను నాశనం చేసాయి. ఇది ఏదో విమర్శకు అనే మాట కాదు. నేటి ప్రభుత్వ బడులలో ఉన్న విద్యార్థుల సంఖ్యను చూస్తే ఎవరికైనా అర్థం అవుతుంది.గత రెండు దశాబ్దాలుగా ఉమ్మడి సర్వీస్ నిబంధనల పేరజరిగిన కాలయాపనలో నష్టపోయింది సామాన్య ప్రజలే. దాదాపు మూడు తరాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో సరైన విద్యనందుకోలేక పోయారంటే ఆ పాపం ఎవరిది? ఆనష్టం ఎవరిది? అది మన రాష్ట్ర ప్రజలది. ఎవరైనా కనీస బాధ్యత తీసుకోవడం జరుగుతుందా? ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి అందరూ ఒకే తీరున ఆలోచించాలి. ప్రభుత్వ జీతాలు తీసుకొనే ఉద్యోగి ఎవరైనా, ఒకే రకమైన పనిచేస్తున్నప్పుడు ఎందుకు ఒకే రకమైన సర్వీస్ నిబంధనలు కలిగి ఉండకూడదు? తెలంగాణ ముఖ్యమంత్రి కృషితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడేళ్లు అవుతున్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి అనుమతితో ఇక్కడి ఉపాధ్యాయులందరినీ ఒకే గాటిపైకి తెచ్చి, ఒకే సర్వీస్ నిబంధనలను అమలు చేయడానికి అనుమతించడం అభినందనీయం. జరిగిన ఆలస్యాన్ని, నష్టాన్ని గ్రహించి అన్ని ఉపాధ్యాయ సంఘాలు, వారి ప్రతినిధులు అంతా కూర్చొని ఇలాంటి సమస్యలు మళ్లీ ముందు తరాలకు రాకుండా రాష్ట్రంలోని కొత్త, పాత అన్ని రకాల విద్యాసంస్థలలో పనిచేసే అందరు ఉపాధ్యాయులు ఒకేరకమైన సర్వీస్ నిబంధనలు కలిగి ఉండే విధంగా కొత్త నిబంధనలు రూపొందించడంలో ప్రభుత్వానికి సహకరించాలి. ప్రస్తుతం ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత పాఠశాల వరకు పనిచేసే ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాలలో పనిచేసే అధ్యాపకులు అందరూ ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటారు. గతంలో అర్హతఉన్న ఉపాధ్యాయులను జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతి కల్పించే వెసులుబాటు ఉండేది. కాని కొంతమంది కోర్టుకువెళ్లి ఆ అవకాశం లేకుండా ఆదేశాలు పొందారు. వాటిని కూడా దృష్టిలో పెట్టుకొని, అందరికి సమాన అవకాశాలు లభించేట్లు నూతన నిబంధనలు రూపొందించాలి. ఇప్పుడున్న పదుల రకాల ఉపాధ్యాయ తరగతులను రెండు మూడు తరగతులుగా మాత్రమే విభజించాలి. ఎస్జిటి, స్కూల్ అసిస్టెంట్‌లతోపాటు పండిట్ గ్రేడ్-1 నుండి 3 వరకు వ్యాయామ, ఇతర కళలఉపాధ్యాయులని, రకరకాల నిబంధనలతో, వేతన వ్యత్యాసాలతో విద్యావ్యవస్థ పూర్తిగా వ్యతిరేక దిశలో నడుస్తుంది. ఏ తరగతిలో ఉన్న వారైనా పై తరగతికి పదోన్నతి కోరడం సహజం.ఒకే రకమైన, ఒకేస్థాయి విద్యార్హత గల అందరిని ఒకే పేరుతో ఒకే వేతన స్కేలుతో పరిగణనలోకి తీసుకోవడం మంచిది. ఒకే పనివిధానం, ఒకే రకమైన విద్యార్హత, ఒకే వేతనం, ఒకే సర్వీస్ నిబంధన ఉండడానికి అనువుగా కొత్త నిబంధనలు రూపొందించాలి.అందరు ఉపాధ్యాయులు ఒకే తరగతిగా, అందరికి ఒకే విధమైన పదోన్నతి నిబంధనలు ఉండాలి. అన్నివర్గాల, శాఖలలో ఉండే అన్ని విద్యాసంస్థలు ఒకే సర్వీస్ నిబంధనలతో ఒక చోటి నుండి మరోచోటికి బదిలీ చేసే అవకాశంకల్పించాలి.జిల్లా విద్యాధికారి పరిధిలోనే అందరు ఉపాధ్యాయులు పనిచేస్తున్నప్పుడు, అందరిని ఒకే తీరున చూస్తూ, అందరికి అన్ని సంస్థలలో పనిచేయడానికి అవకాశం కల్పిస్తే అవసరానుగుణంగా సమయానుకూలంగా ఏకరీతిన బదిలీలు చేయడం కాని, విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను సర్దుబాటు చేసుకొనే వీలుకలుగుతుంది. ఏవర్గం ఉపాధ్యాయులైనా,ఏసంఘానికి అనుబంధంగా ఉన్నవిద్యార్థుల మేలుకొరకు, తమ ఆర్థిక లాభాలను, పదోన్నతులను కాపాడుకొంటూనే నూతన నిబంధనలను రూపకల్పనలో ముందుకు వచ్చి, ప్రభుత్వానికి తోడ్పడాలి. ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతగా అన్ని రకాల విద్యాలయాలలో చదువుకొనే విద్యార్థుల బాగోగులను ఆలోచించాలి. ❐

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

పేషెంట్‌పై యాసిడ్ దాడికి పాల్పడ్డ 'ఆయా'?

- విజయవాడ పాత ప్రభుత్వాసుపత్రిలో ఘటన

- ఫిర్యాదు చేయడానికి బాధితురాలు నిరాకరించిన వైనం

- విచారించి నిందితులపై చర్యలు: సూపరింటెండెంట్

విజయవాడ క్రైం, ఆగస్టు 1, ప్రభాతవార్త: విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్ ప్రియాంకపై ఆస్పత్రిలో పనిచేస్తున్న ఆయా యాసిడ్ దాడికి పాల్పడిన ఘటన నగరంలో కలకలం కలిగించింది. ఈ విషయమై పలు మీడియాల్లో కథనాలు ప్రసారం కావటంతో నగరమంతా ఈ వార్త దావనంలా వ్యాపించింది. కాగా ఘటనపై అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం ఆసుపత్రిలో డెలివరీ కోసం చేరిన ఒక ప్రియాంక గత కొన్ని రోజుల క్రితం ఒక బిడ్డకుకి జన్మనిచ్చింది. మంగళవారం మంచంపై ఉన్న ప్రియాంక తనకు కాలి వద్ద మంటగా వుందనగా, అక్కడే రూం క్లీనింగ్ చేస్తున్న ఆయా తాను అప్పటికే రూం క్లీన్ చేస్తున్న చేతిలో వున్న వస్త్రంతో ఆమె కాలిపై తుడవడంతో ఆమెకు ఇంకా మంట ఎకు క్కవైంది. దాంతో ఆమె గట్టిగా ఆయా తన అరికాలిని యాసిడ్ గుడ్డతో తుడిచిందని ఆరోపించడంతో అక్కడ ఘర్షణ వాతావరణం చెలరేగింది. ఈ విషయం పలు మీడియాలలో ప్రసారం కావడంతో ఈ విషయం నగరంలో దావానంలా వ్యాపించింది. సమాచారం అందుకున్న విజయవాడ, గవర్నర్‌పేట పోలీసులు హుటాహుటిన ఆస్పత్రికి చేరారు. భాధితురాలిని సిఐ పవన్‌కుమార్‌రెడ్డి విచారించగా తనకేమీ జరగలేదని, ఫిర్యాదు ఇవ్వడానికి కూడ ఆమె సుముఖత వ్యక్తం చేయకపోవడంతో ఆశ్చర్యపోవడం పోలీసుల వంతైంది. అనంతరం జరిగిన పరిణామంలో బాధితురాలు ప్రియాంక తనను ఆసుపత్రి వర్గాలు బాగా చూసుకుంటున్నారని పేర్కొనడం గమనార్హం. పలు మీడియా చానళ్ళల్లో ఈ విషయాన్ని బాహాటంగా బాధితురాలు వెల్లడించడం విశేషం.

విచారించి చర్యలు తీసుకుంటాం: సూపరింటెండెంట్


ఘటనపై విచారణకు ఆదేశించామని, తప్పుజరిగి నట్లు తేలితే నిందితులపై తగిన చర్యలు తీసుకుంటామని ఆసుపత్రి సూపరింటెండెంట్ వెల్లడించారు.

ఘటనపై ఫిర్యాదు చేయడానికి నిరాకరించిన బాధితురాలు: సిఐ

ఈ విషయమై గవర్నర్‌పేట సిఐ పవన్‌కుమార్ రెడ్డిని వివరణ కోరగా బాధితురాలైన ప్రియాంక తమకు ఎటువంటి ఫిర్యాదు చేయడానికి ఇష్టపడడం లేదని, తాము ఎంత అడిగినా ఫిర్యాదు చేయడానికి ముందుకు రాలేదని తెలిపారు. అంతేకాక తనను ప్రభుత్వాసుపత్రి వర్గాలు బాగా చూసుకుంటున్నాయని భాధితురాలు వెల్లడించినట్లు ఆయన పేర్కొన్నారు. అందువలన ఘటననపై ఎటువంటి కేసు నమోదు చేయలేదన్నారు.

నేడు పింగళి వెంకయ్య జయంతి

దేశ భక్తికి నిజమైన నిర్వచనం పింగళి వెంకయ్య: సిఎం చంద్రబాబు



విజయవాడ, ఆగస్టు 1, ప్రభాతవార్త: సగర్వంగా రెపరెపలాడే మన జాతీయ జెండాను చూపినంతనే త్రివర్ణ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య స్మరణకు వస్తారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నివాళులర్పించారు. దేశభక్తుడు అనే మాటలకు పింగళి నిజమైన నిర్వచనమని కొనియాడారు. 1876ఆగస్టు 2న కృష్ణా జిల్లా భట్లపెనుమర్రులో జన్మించారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కే కాక, దేశానికే ముద్దబిడ్డ అని, తుది శ్వాస దాకా విలువలకు నిబద్ధుడై, నిజాయితీగా జీవించారని చంద్రబాబు కొనియాడారు. 19ఏళ్లకే బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో చేరారని, ఆఫ్రికాలో జరిగిన ఆంగ్లో-బోయర్ యుద్ధంలో పాల్గొన్నారని చెప్పారు. పింగళి వెంకయ్యకు ఆనాడు మహాత్మునితో ఏర్పడిన తొలిపరిచయం ఐదు దశాబ్దాలు కొనసాగిందని అన్నారు. పింగళి వెంకయ్య మహాత్ముని అభిమానం పొంది ఆయన సూచనలతో జాతీయ జెండాకు రూపకల్పన చేసిన ధన్యజీవి అని శ్లాఘించారు. 30దేశాల జాతీయ పతాకాలను పరిశీలించి మన దేశ జాతీయ పతాకాన్ని తయారు చేశారన్నారు. ఆయన వ్యవసాయం, భూభౌతిక శాస్త్రం మీద ఎంతో అపెక్ష కనపరిచారని, జపనీస్ సహా అనేక విదేశీ భాషల్లో ప్రవేశం ఉందన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం

2 లక్షల ఉద్యోగాలే నా టార్గెట్: మంత్రి లోకేష్



మంగళవారం విజయవాడలో మంత్రి లోకేష్‌ను కలిసిన రేణిగుంట ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్2 కంపెనీ ప్రతినిధులు

విజయవాడ, ఆగస్టు 1, ప్రభాతవార్త: రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నానని రాష్ట్ర ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. విజయవాడలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం మంత్రి లోకేష్‌ను రేణిగుంట ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్2 కంపెనీ ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా రేణిగుంట ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్2లో మౌలిక సదుపాయాలు, భూమి కేటాయింపులు వీలైనంత త్వరగా కల్పించాలని కంపెనీ ప్రతినిధులు మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ నెల రోజుల్లో భూమి కేటాయింపులు పూర్తి చేస్తామని, వీలైనంత త్వరగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. రాబోయే రెండు సంవత్సరాల్లో లక్ష ఐటి ఉద్యోగాఉలు, లక్ష ఎల క్ట్రానిక్ ఉద్యోగాలు కల్పించాలని టార్గెట్‌గా పెట్టుకున్నానని తెలిపారు. అన్ని కంపెనీలు దశలవారీగా రాబోయే 3సంవత్సరాల్లో ఎన్ని ఉద్యోగాలు కల్పిస్తారో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి ఇవ్వాలని అన్నారు. డ్రోన్స్ సహాయంతో ఎప్పటికప్పుడు ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్2 జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తానని అన్నారు. ఉద్యోగాల కల్పనలో స్థానిక యువత, మహిలలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. దేశంలో తయారు అవుతున్న 10ఫోన్లలో 3 ఫోన్లు ఏపిలోనే తయారు అవుతున్నాయని, వివిధ రకాల ఎలక్ట్రానిక్ తయారీ కంపెనీలు ఏపిలో ఏర్పాటు చేయడానికి కావాల్సిన అనువైన వాతావరణం రాష్ట్రంలో ఉందన్నారు. మీరు అంత సహకరించి కంపెనీల నిర్మాణం త్వరగా పూర్తి చేసి కార్యకలాపాతలు ప్రారంభించాలన్నారు. ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు.

గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రేనేజీ ఏర్పాటు

- రూ.2600 కోట్ల వ్యయంతో 10 వేల కిలోమీటర్ల మేర నిర్మాణం

- డిసెంబరు 31 నాటికి పూర్తి చేయాలి: మంత్రి లోకేష్

విజయవాడ, ఆగస్టు 1, ప్రభాతవార్త: 5 వేలకంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ అధికారులకు ఆదేశించారు. పంచాయితీరాజ్‌శాఖ, నరేగా అధికారులతో వెలగపూడి సచివాలయంలోని తన కార్యలయంలో అధికారులతో సమీక్ష సమావేశం మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేయాల్సిన గ్రామాల వివరాలు, యాక్షన్ ప్లాన్ సంబంధిత వివరాలు కలెక్టర్ల నుండి సేకరించాలని అన్నారు. రూ.2600కోట్ల అంచనా వ్యయంతో సుమారు 10వేల కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు అవసరమన్నారు. నరేగా అనుసంధానంతో నాణ్యమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నెల 4వ తేదీ లోపు పరిపాలనా అనుమతులు అని పూర్తి చేయాలని అన్నారు. 10వ తేదీ నాటికి మెటీరియల్ సరఫరా పూర్తికావాలని, 15వ తేదీనాటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ శంకుస్థాపన కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. వచ్చే నెల 1వ తేదీనాటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం కావాలని, డిసెంబర్ 1నాటికి 100గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రారంభం కావాలన్నారు. 31వ తేదీ నాటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. స్వచ్ఛ్ పంచాయితీలుగా అన్ని గ్రామాలను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్గనిర్దేశం చేశారు. అందులో భాగంగా చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్యక్రమాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరి జవహర్‌రెడ్డి, పంచాయిరాజ్‌శాఖ కమిషనర్ రామాంజనేయులు, పంచాయితీరాజ్, ఉపాధిహామీ పథకం అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర నిధులను పూర్తిగా వినియోగించుకోవాలి

భూకేటాయింపుల్లో జాప్యం వద్దు: సిఎస్ దినేష్‌కుమార్



మంగళవారం సచివాయలంలో అధికారులతో మాట్లాడుతున్న సిఎస్ దినేష్‌కుమార్

విజయవాడ, ఆగస్టు 1, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశించారు. వీటికి సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికేట్లను ఎప్పటికప్పుడు కేంద్రానికి సమర్పించాలని స్పష్టం చేశారు. తద్వారా కేంద్రం నుంచి పూర్తిస్థాయిలో నిధులను రాబట్టుకోవచ్చని చెప్పారు. మంగళవారం సచివాయలంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతీయ సంస్థల ఏర్పాటుకు సంబంధించిన భూ కేటాయింపులు, కేంద్ర పథకాలకు సంబంధించిన నిధుల విడుదల, వినియోగంపై చర్చించారు. జాతీయ స్థాయిలో ఆర్థిక సంవత్సరాన్ని మార్చనుండటం, బడ్జెట్‌ను ముందుగా ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే అధికారులు అప్రమత్తంగాత వ్యవహరించాలని కోరారు. జాతీయ సంస్థల ఏర్పాటుకు సంబంధించి భూ కేటాయింపులు విషయంలో ఎటువంటి జాప్యం జరగడానికి వీలులేదని చెప్పారు. ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. 2016-17లో రూ. 10,400కోట్లు వివిధ పథకాలకు సంబంధించిన నిధులు కేంద్రం నుంచి వచ్చాయని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2017-18లో రూ.15వేల కోట్లు వచ్చేలా అధికారులు పనిచేయాలని కోరారు. ప్రతి రూపాయిని ఖర్చు చేయడం, దానికి సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికేట్‌ను వెంటనే కేంద్రానికి పంపేలా ఆయా శాఖల ఉన్నతాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులతోనూ తరచు సమీక్షలు నిర్వహించాలని చెప్పారు. కేంద్ర పథకాలకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదలలో జాప్యం లేకుండా చూడాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ఎం రవిచంద్రకు సూచించారు. మెటర్నటీ బెనిఫిట్ స్కీం కింద 2015-16ఆర్థిక సంవత్సరానికి వచ్చిన నిధులకు సంబంధించి పూర్తిస్థాయిలో యుటిలైజేషన్ సర్టిఫికేట్లను ఇప్పటికి పంపకపోవడంపై సమావేశంలో ఆయన ప్రస్తావించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు మన్మోహన్‌సింగ్, బి రాజశేఖర్, ముఖ్యకార్యదర్శులు ఎఆర్ అనురాధ, అజయ్‌జైన్, కె జవహర్‌రెడ్డి, పూనం మాలకొండయ్య, ఆర్‌పి సిసోడియా, ఎస్ ఎస్ రావత్, సాల్మన్ ఆరోఖ్యరాజ్, కార్యదర్శులు శశిభూషన్‌కుమార్, ముఖేష్‌కుమార్ మీనా, కె.సునీతా, కాంతిలాల్‌దండే, వివిధ విభాగాల అధిపతులు కె. కన్నబాబు, సిహెచ్ అరుణ్‌కుమార్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాలినడక భక్తులకు సంతృప్తికరంగా దర్శనం

- తిరుమలలో తనిఖీల్లో జెఇవో శ్రీనివాసరాజు

'వార్త' ప్రభావం



తిరుమలలో భక్తులతో మాట్లాడుతున్న జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు

తిరుమల, ఆగస్టు 1, ప్రభాతవార్త: కాలినడకన తిరుమలకు చేరుకున్న భక్తులకు శ్రీవారి దర్శనాన్ని నిర్ణీతసమయంలోపు కల్పించి భక్తులకు సంతృప్తికరంగా దర్శనం చేయించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు తెలిపారు. దివ్యదర్శనం భక్తులకు టోకెన్లలో సూచించిన సమయానికి క్యూలైన్లలో అనుమతించేలా ఆయన విజిలెన్స్‌అధికారులకు ఆదేశాలిచ్చారు. గతవారంలో 27వతేదీ "వార్త" దినపత్రికలో "టైమ్‌స్లాట్‌లోనూ నిరీక్షణ తిప్పలేంటి గోవిందా! -ఇష్టానుసారంగా టిటిడి సిబ్బంది తీరు"అనే ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ కథనంతో మంగళవారం ఉదయం జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు విజిలెన్స్‌అధికారులతో కలసి దివ్యదర్శనం క్యూలైన్‌ను, నారాయణగిరిఉద్యానవనంలో ప్రవేశించే లైన్‌ను ఆకస్మికంగా తనిఖీచేశారు. దివ్యదర్శనం టోకెన్‌పై సూచించిన సమయానికి భక్తులను అనుమతించి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. నడకదారిభక్తులకు దివ్యదర్శన టోకెన్ జారీ కోటా విధించారు. ఈ టోకెన్లు నిర్ణీతసంఖ్యలో రోజుకు 20వేలవరకు జారీచేస్తున్నారు. నడిచివచ్చిన దివ్యదర్శనం భక్తులకు గంటలోపు దర్శనం కల్పించాలనే లక్ష్యాన్ని టిటిడి అధికారులు తీసుకున్నా సిబ్బంది తీరుతో భక్తులు ఇబ్బందులను "వార్త"కళ్లకు కట్టినట్లు అధికారులదృష్టికి తీసుకువచ్చింది. దీంతో జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు స్పందిస్తూ నారాయణగిరి ఉద్యానవనంలోని క్యూలైన్లను తనిఖీచేశారు. ఇక్కడ దివ్యదర్శనం భక్తులతో మాట్లాడారు. అందుతున్న సౌకర్యాలపై ఆరాతీశారు. టోకెన్లుజారీవిధానం, రిపోర్టుచేసే సమయం తదితర విషయాలపై జెఇవో శ్రీనివాసరాజు భక్తులకు అవగాహన కల్పించారు. కాలినడక భక్తులకు ఎక్కడా ఇబ్బందులు, నిరీక్షణ లేకుండా చూడాలన్నారు. భక్తులకు అందుతున్న సౌకర్యాలపై పలువురు సంతృప్తివ్యక్తంచేశారు.

7న చంద్ర గ్రహణం

- సాయంత్రం నుంచి శ్రీవారి ఆలయం మూసివేత

- గ్రహణంతో ఆర్జితసేవలు రద్దు



తిరుమల, ఆగస్టు 1, ప్రభాతవార్త: చంద్రగ్రహణం కారణంగా 7వ తేదీ సోమవారం తిరుమల శ్రీవారి ఆలయం తలుపులు దాదాపు 10గంటలు మూసివేయనున్నారు. గ్రహణంతో సాయంత్రం 4.30గంటలనుంచి మరుసటిరోజు ఆగస్టు 8వతేదీ తెల్లవారుజామున 2గంటలవరకు దేవదేవుడు తిరుమల శ్రీవారి ఆలయాన్ని పూర్తిగా మూసివేస్తున్నారు. సోమవారం రాత్రి 10.52గంటలనుంచి అర్ధరాత్రి 12.50 గంటల వరకు చంద్రగ్రహణం సంభవించనుండటంతో ఆలయసాంప్రదాయ ప్రకారం ఆరుగంటలముందే మూసివేస్తారు. తిరిగి ఆలయశుద్ధి, సం ప్రోక్షణ, పుణ్యాహవచనం నిర్వహించిన అనంతరం తెల్లవారుజామున 2.30 గంటలకు ఆలయ ద్వారాలను తిరిగి తెరవనున్నారు. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల నుంచి ఆలయంలో స్వామివారికి సుప్రభాతసేవ, తోమాలసేవ, అర్చన, కొలువు, అష్టదళపాద పద్మారాధన సేవలు నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 7 గంటలకు భక్తులను స్వామివారి సర్వదర్శనానికి అనుమతినిస్తారు. ఆగస్టు 7వ తేదీ సోమవారం చంద్రగ్రహణం కారణంగా తిరుమలలో శ్రీవారి ఆలయం మూసివేస్తుండటంతో ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు విశేషపూజ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దుచేశారు. తోమాల, అర్చన ఏకాంతంగా నిర్వహిస్తారు. ఆగస్టు 7వతేదీ సోమవారం చంద్రగ్రహణం కారణంగా తిరుచానూరులోని శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయాన్ని అదేరోజు సాయంత్రం 4.30గంటల నుంచి మరుసటిరోజు ఆగస్టు 8వతేదీ తెల్లవారుజామున 4గంటలవరకుఆలయాన్ని పూర్తిగా మూసివేస్తున్నారు.

పోలవరం జాతీయ రహదారి దిగ్బంధం

- మహాధర్నాతో 3 గంటల పాటు నిలిచిన ట్రాఫిక్

- 2013 భూసేకరణ చట్టాన్ని అమలుచేయాలని నిర్వాసితుల డిమాండ్



మంగళవారం చట్టిలో జాతీయ రహదారిపై భూ నిర్వాసితుల మహాధర్నా

చింతూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త: పోలవరం నిర్వాశితులకు పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆద్వర్యంలో చేపట్టి మహా ధర్నా విజయవంతం అయ్యింది. 2013 భూసేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, నిర్వాశితులకు భూమికి భూమి ఇవ్వాలని, పునరావాసం ఎక్కడ కల్పిస్తారో స్పష్టం చేయాలని ,2006 నుంచి 2009 వరకు పోలవరం ముంపు భూములకు చెల్లించిన నష్టపరిహారం చెల్లించిన భూములకు తిరిగి నష్ట పరిహారం చెల్లించాలని, 2019 నాటికి 18సం॥ నిండిన యువతి ,యువకులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై ధర్నాతో భద్రాచలం వైపు నుంచి చింతూరు, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, విశాఖ, రాజమండ్రి వైపు వెళ్ళే అన్ని వాహనాలు నిలిచిపోయాయి. వందలాది వాహనాలు ఎక్కడివి అక్కడే నిలిచిపోవటంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగింది. నాలుగు మండలాల నుంచి సుమారు 2వేల మంది నిర్వాశితులు మహా ధర్నా కార్యక్రమానికి తరలివచ్చారు. చింతూరు పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం నుంచి చట్టిలోని జాతీయ రహదారి 30 జంక్షన్ వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించి ,మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమములో భద్రాచలం యంయల్‌ఎ సున్నం రాజయ్య, మాజీ యంపి మిడియం బాబురావు, పోలవరం నిర్వాశితుల సంఘం కన్వీనర్ ఎం కృష్ణమూర్తి, యంపిపి చిచ్చడి మురళి, కోట్ల క్రిష్ణ, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వశిక్ష అభియాన్‌కు రూ.499 కోట్లు

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: రాష్ట్రంలో అమలవుతున్న సర్వశిక్ష అభియాన్ కార్యక్రమానికి 499.35 కోట్ల రూపాయలను ఎపి ప్రభుత్వం మంజూరుచేసింది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మంజూరు చేసిన ఈ నిధుల్లో రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా 199.74 కోట్ల రూపాయలను భరించగా, మిగిలిన 299.61 కోట్ల రూపాయలు కేంద్రం వాటాగా వెల్లడించింది. దీనికి సంబంధించి పాఠశాల విద్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్ మంగళవారం ఉత్తర్వులను విడుదల చేశారు. గిరిజన శాఖకు సంబంధించి 121.98 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు ఆర్థిక శాఖ కార్యదర్శి ముద్దన రవిచంద్ర మరో ఉత్తర్వులో వెల్లడించారు. ఈ నిధులతో గిరిజన ప్రాంతాల్లో భూముల సాగు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతోపాటు, గిరిజన సబ్‌ప్లాన్ కింద ఖర్చు చేయనుంది. కాగా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యం శాఖకు సంబంధించి 105 కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ఆశాఖ ముఖ్యకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి విడుదల చేసిన మరొక ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ నిధులతో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని గిరిజన ప్రాంతాల్లో తాగునీటి సరఫరాను చేపట్టనున్నారు.

మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధంకండి: శ్వజిత్‌కుమార్

నందిగామ, ఆగస్టు 1, ప్రభాతవార్త: దేశంలో మరో స్వాతంత్రపోరాటానికి విద్యార్ధి, యువతరం సిద్దం కావాలని అఖిలభారత విద్యార్ధి సమాఖ్య(ఎఐఎస్‌ఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి విశ్వజిత్‌కుమార్ పిలుపునిచ్చారు. విద్యా, యువజన సమస్యలపై సమరశీల ఉద్యమాన్ని సాగిస్తునే సామాజికంశాలపై స్పందించాలన్నారు. "దేశాన్ని కాపాడండి. దేశాన్ని మార్చండి" అనే నినాదంతో జాతీయస్థాయిలో ఎఐఎస్‌ఎఫ్ నిర్వహిస్తున్న లాంగ్‌మార్చ్ మంగళవారం నందిగామ చేరుకుంది. ఈ సందర్భంగా మార్చ్‌కు భారీ సంఖ్యలో విద్యార్దులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రరాజేశ్వరరావు భవనం వద్ద నిర వ్వహించిన సభలో విశ్వజిత్ ఉద్వేగంగా మాట్లాడుతూ దేశంలో కోటమంది ధనికుల చేతిలో 50శాతం సంపద ఉండిపోయిందన్నారు. మిగిలిన రూ.129 కోట్ల మంది ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ 42శాతంలో ఉన్నారని, 70శాతం మందికి పేదరికంలో మగిపోతున్నారన్నారు. రూ.159కోట్లు మంది యువత ఉద్యోగాలులేక నిరుదో ్యగులతె కుమిలిపోతున్నాన్నారు. ఈ మధ్యకాలంలో 400కానిస్టేబుళ్ళు ఎంపిక కోసం ప్రవేశపరీక్షలను పెడితే 19వేల అప్లికేషన్స్ వచ్చాయంటే యువత పరిస్థితి ఎంత దుస్దితిలో ఉందో అర్ధమవుతుందన్నారు. విద్య, వైద్యం పూర్తిగా వ్యాపార వస్తువులుగా మార్చబడ్డాయి. విద్య, వైద్యం, ఇంజినీరింగ్ కోర్సులకు రూ.లక్షల కోట్లు ఖర్చుపెట్టవలసిన స్ధితి ఏర్పడిందన్నారు. దేశంలో సర్దార్ భగత్‌సింగ్ పేరున భగత్‌సింగ్ జాతీయ స్థాయిలో ఖచ్చిత ఉపాధి కల్పించేందుకు చట్టం తేవాలన్నారు. ఎఐఎస్‌ఎఫ్ జాతీయ అధ్యక్షులు వలీఉల్లా ఖాద్రే, ఎఐఎస్‌ఎఫ్. కార్యదర్శి తిరుమలై. జాతీయ గర్ల్స్ విద్యార్ధి కనల విద్యార్ధి. అసరజితరాజ్, ఎంవిసుబ్బారావు, విశ్వనాద్, సమాఖ్య రాష్ట్ర పూర్వాధ్యక్షుడు జరబన నాగేశ్వరరావు, ఎన్, లెనిన్, ఎస్డీ అఫ్సర్, సమాఖ్యరాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు అనిల్, నియోజకవర్గ కార్యదర్శి ఆవుల గోపినాధ్, ఉప్పుటూరి అరుణ్‌లతో పాటుగా పలువురు స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మంగళవారం నందిగామలో సభలో మాట్లాడుతున్న విశ్వజిత్‌కుమార్

కోర్టులో వీగిపోనటువంటి రిజర్వేషన్ అమలు చేయాలి

గోరంట్లలో కాపునాడు అధ్యక్షుడు నారాయణస్వామి రాయల్

గోరంట్ల, ఆగస్టు 1, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా కాపు, బలిజ, ఒంటరి, తెలగ, తూర్పు కాపులను రాజకీయాలకు దూరంచేసేలా బిసి రిజర్వేషన్ కేటాయిస్తే రెక్కలు తెగిన పక్షిలాగా మా కులస్తులు ఉండిపోవాల్సి వస్తున్నదని, అలాంటి రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తామని కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు నారాయణస్వామి రాయల్ పేర్కొన్నారు. కాపులకు బిసి రిజర్వేషన్ అమలు అంశంపై రాష్ట్ర ప్రభుత్వంలోని కొందరు బిసి మంత్రులు కాపులకు రాజకీయంగా ప్రాధాన్యత లేకుండా రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతుందని చెప్పడం సమంజసం కాదని, కాపులకు ఎంత శాతం రిజర్వేషన్ ఇస్తారో అంతే శాతంగా రాజకీయంలోనూ ఇవా ్వలని ఆయన కోరారు. బెంగళూరు నుంచి ఆయన రోడ్డు మార్గాన కడపకు వెళ్తున్న సందర్భంలో మార్గమధ్యంలోని గోరంట్ల పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లాలో మంగళవారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తోపాటు సంఘం నాయకులు ప్రిన్సిపాల్ భక్తవత్సలం, కట్లమిషన్ గంగాధర్, ఎంపిటిసి కేశవరెడ్డి, రమాదేవి, ఆటో మొబైల్ వేణు, లక్ష్మినారాయణరెడ్డి, శ్రీనివాసులు, సింగిరెడ్డిపల్లి శంకర, నాగేంద్ర, ప్రిన్సిపాల్ లక్ష్మిపతి, సోము రాయల్‌ల నేతృత్వంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు కాపులను బిసి రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్రంలోని 13 జిల్లాల్లో మంజునాథన్ కమిషన్ జరిపిన సర్వే ప్రకారం త్వరలో రిపోర్టును తీసుకుని బిసిలకు నష్టం వాటిల్లకుండా ప్రస్తుతం అమలవుతున్న ఎబిసిడిఇ మాదిరిగా ఎఫ్ కోటాలో నూతన రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిపిన సర్వే ప్రకారం కాకుండా కాపులను బిసిలలో చేర్చితే చట్టపరంగా కోర్టులలో వీజిపోతుందని ఆందోళనలు, ఉద్యమాల ఒత్తిడితో ఏకపక్షంగా రిజర్వేషన్ ఇచ్చినా, తూతూమంత్రంలా అమలు చేసినా కాపులకు ప్రయోజనం శూన్యం అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని బిసిలతోపాటు కాపులు రాజకీయంగాను, ఆర్ ్థకపరంగాను, విద్యాపరంగాను, ఉద్యోగ స్థితిగతులను అన్ని కోణాల్లో పరిశీలించిఆ రిపోర్టును మంజునాథన్ కమిషన్ ప్రభుత్వానికి త్వరగా నివేదిస్తే రిజర్వేషన్ అమలు చేయడం సాధ్యమవుతుందన్నారు. కర్ణాటక, తమిళనాడు తరహాలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 1994లో 259 ప్రకారం మన రాష్ట్రంలో సైతం కాపులకు రిజర్వేషన్ అమలు చేయొచ్చన్నారు. రాష్ట్రంలో కొందరు మంత్రులు మాట్లాడుతూ రాజకీయంగా కాపులకు రిజర్వేషన్‌ను దక్కనీయకుండా అమలు చేస్తే బాగుంటుందని మీడియా ముందు మాటా ్లడుతున్నారని అలా జరిగితే తీవ్ర అన్యాయానికి గురవుతారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై పూర్తి స్థాయిలో నమ్మకం ఉందని ఆయన ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆయన వెంటే ఉంటామని లేని పక్షంలో రాష్ట్రంలోని అన్ని సంఘాలను ఐక్యం చేసుకుని జాతి కోసం కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఉద్యమాల పేరుతో కొందరు వ్యక్తులు చేస్తున్న ఆందోళన కారణంగా యువత విద్యార్థులు తప్పుదోవపడుతున్నారని, శాంతియుతపోరాటాలతోనే రిజర్వేషన్ సాధించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలు

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: ఎపిలోని పలు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీరి పదవీ కాలం ఒక సంవత్సరం పాటు ఉంటుందని వ్యవసాయ, సహకారశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్ మంగళవారం వేర్వేరు ఉత్తర్వులను జారీ చేశారు. ఇందులోభాగంగా రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లా ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఛైర్మన్‌గా సత్యన్నారాయణచౌదరి, వైస్‌ఛైర్మన్‌గా గుడిమెట్ల బాల గంగాధర రామ్మోహన్‌రావులను నియమించింది. వీరు కాకుండా మరో 17 మంది సభ్యులను నామినేట్ చేసింది. అదేవిధంగా కడప జిల్లా సిద్దవాటం వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఛైర్మన్‌గా మల్లు సంజీవరెడ్డి, వైస్ ఛైర్మన్‌గా కొత్తపల్లి ఆంజనేయులును, విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఛైర్మన్‌గా ఆదిగరాల అప్పలనాయుడు, వైస్ ఛైర్మన్‌గా లాలం స్వామినాయుడును ప్రభుత్వం నియమించింది.

కాంట్రాక్టు ఎంపిడిఇఎల సర్వీసు, వేతనం పెంపు

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో పశుసంవర్ధకశాఖలో కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న 417 మంది మల్టీ పర్పస్ డయిరీ ఎక్టన్షన్ అసిస్టెంట్స్ (ఎంపిడిఇఎ) సర్వీసును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి పశుసంవర్ధక, మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జెఎస్‌వి ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులను విడుదల చేశారు. అంతేకాకుండా ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాన్ని పెంచడంతోపాటు, బాగాపనిచేసిన వారికి ప్రోత్సాహకాలను ఇవ్వనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో తెలిపారు. ప్రస్తుతం వీరికి ఇస్తున్న 8 వేల రూపాయలను 12 వేల రూపాయలుగా పెంచడంతోపాటు పనిలో ప్రతిభను చూపినవారికి ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. పనిలో 60 శాతం మార్కులు వచ్చిన వారికి ఎటువంటి ప్రోత్సహకం ఉండదు. 60 నుండి 80 శాతం మార్కులు వచ్చిన వారికి వెయ్యి రూపాయలు, 80 నుండి ఆపైన మార్కులు తెచ్చుకున్న వారికి 3 వేల రూపాయల చొప్పున ప్రోత్సహకాన్ని ఇవ్వనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో వెల్లడించారు.

కాపులను బిసిల్లో కలుపుతామని టిడిపి మేనిఫెస్టోలో పెట్టినప్పుడే

టిడిపి సిఎం అభ్యర్థిగా ప్రకటించినా వ్యతిరేకించా..!



❖ పులి, ఎద్దుతో నాగలి కడతారా?! ❖ కాపులకు ఎకనామిక్ స్కీమ్ పెడితే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు

❖ పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించిన..టిడిపి ఎమ్మెల్యే, బిసి ఉద్యమనేత ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: కాపులను బిసిల్లో కలుపుతామని టిడిపి మేనిఫెస్టోలో పెట్టినప్పుడు తనను తెలంగాణ రాష్ట్రంలో టిడిపి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించినా వ్యతిరేకించానని ఆపార్టీ ఎమ్మెల్యే, బిసి ఉద్యమనేత ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. కాపులను బిసిల్లో కలుపుతామని టిడిపి మేనిఫెస్టోలో పెట్టినప్పుడు తాను వ్యతిరేకించలేదని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాన్ తాజాగా చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. మంగళవారం సచివాలయంలో కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ కాపులను బిసిల్లో కలుపుతామని 1994లో అప్పటి ముఖ్య మంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఒక జీవో జారీచేస్తే దానిపై బిసి సంఘాలు హైకోర్టుకు వెళ్లాయనీ, ఈజీవోను హైకోర్టు కోట్టేసిన విషయం వపన్ కళ్యాణ్ తెలసుకుని మాట్లాడాలన్నారు. అదేవిధంగా 1998, 2000 సంవత్సరంలో జాతీయ కమిషన్ వచ్చినప్పుడు అడ్డుకున్నామన్నారు. కాపులను బిసిల్లో కలపడం అంటే ఒక పులి..ఎద్దుతో నాగలి కట్టడమేనని కృష్ణయ్య వ్యాఖ్యానించారు. బిసి జాబితాలో కలుపాలంటే కొన్ని అర్హతలుండాలని వివరించారు. బిసి జాబితాలో కాపులను కలపడం వల్ల బిసిలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఎవరిని పడితే వారిని బిసిల్లో చేర్చడానికి ఇదేమైనా ధర్మ సత్రమా? అని ఆయన ప్రశ్నించారు. కాపులను బిసిల్లో కలపడం చట్టవిరుద్ధమన్నారు. ఒక కాపు కులస్తుల్లోనే పేదవాళ్లు లేరని..భారతదేశమే పేద దేశమని, అదేవిధంగా అన్ని కులాల్లో పేదవాళ్లు ఉన్నారన్నారు. కాపుల కోసం ఏదైనా ఎకనామిక్ స్కీమ్ పెడితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కృష్ణయ్య తేల్చిచెప్పారు. పేదలు అన్నికులాల్లో ఉంటారని పేదరికం ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండవని ఆయన స్పష్టం చేశారు. కాపులను బిసిల్లో కలపడమనేది న్యాయ, సాంకేతికపరమైన సమస్య అని ఇది సాధ్యం కాదన్నారు. ఏ కులానికైనా రిజర్వేషన్లు కల్పించాలంటే జనాభాలో వారి నిష్పత్తి ప్రకారం సామాజిక, విద్యా, ఉద్యోగ అవకాశాలు..తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు. బలవంతుల ఒత్తిడి మేరకు రాజకీయ రిజర్వేషన్లలో చట్టం ముందు చెల్లవని కృష్ణయ్య వెల్లడించారు. కాగా కాపులకు రిజర్వేషన్ అంశాన్ని టిడిపి మేనిఫెస్టోలో పెట్టినప్పుడు మాట్లాడని కృష్ణయ్య ఇప్పుడు వ్యతిరేకిస్తున్నారని పవన్‌కళ్యాణ్ సోమవారం విజయవాడలో అన్న విషయం తెలిసిందే.



మంగళవారం సచివాలయంలో మాట్లాడుతున్న మంత్రి జోగు రామన్న

బిసిలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం: మంత్రి జోగురామన్న

హైదరాబాద్ ఆగస్టు 1, ప్రభాతవార్త: బీసీ వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని బిసి సంక్షేమశాఖ మంత్రి జోగురామన్న చెప్పారు. మంగళవారం సచివాలయంలో శాలివాహన సంఘ ప్రతినిధులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయంగా, సామాజికంగా బీసీలు ఎదగాలన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుల వృత్తులపైనే ఆధారపడి ఉందని చెప్పారు. కుల వృత్తుల్లో ఆధునిక యంత్రాల వినియోగానికి ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పారు. పాతపద్ధతులను ఆచరించడం మానుకోవాలని తెలిపారు. కాలానికి అనుగునంగా వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని చెప్పారు. మనిషి జననం, మరణం, వివాహాలు ఇలా ప్రతి దానికి కుమ్మరుల మట్టి ఉత్తత్తులు విధిగా అవసరమవుతాయన్నారు. వీరు ఆధునిక పద్దతుల్లో వ్యాపారం చేసుకునేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దీని కోసం రాజస్థాన్, గుజరాత్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల్లో అమలు అవుతున్న కార్యక్రమాలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను అక్కడకు పంపిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి అశోక్‌కుమార్, అదనపు కార్యదర్శి సైదా, అదనపు డైరెక్టర్లు మల్లయ్యభట్టు, అలోక్‌కుమార్, కుమ్మరి సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉజ్వల ద్వారా ఉచిత గ్యాస్

- సబ్సిడీ రద్దు సంస్కరణల్లో భాగమే, కార్మికుల సమస్యలపై ఉద్యమం

- సెప్టెంబర్‌లో అమిత్‌షా పర్యటన రాజధానికే పరిమితం

- భేషజాలకు పోకుండా సిరిసిల్ల పోలీసులను

సస్పెండ్ చేయాలి: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా.లక్ష్మణ్

ప్రభాతవార్త ప్రతినిధి / కరీంనగర్

పేదలందరికి ఉచితంగా వంటగ్యాస్ అందించేందుకు ఉజ్వల పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఈపాటికే 2 లక్షల కనెక్షన్లను మంజూరు చేసారు. సంస్కరణల్లో భాగంగానే సబ్సిడి గ్యాస్ విధానాన్ని రద్దుచేసినట్లు బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షుడు డా.లక్ష్మణ్ పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ జైలులోని నేరెళ్ల బాధితులను పరామర్శించారు. సాయంత్రం పార్టీ కార్యక్రమాలపై విలేకరులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి, ప్రైవేట్ పరిశ్రమల కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్షం చేస్తుందని వాపోయారు. 25 వేల మందికి బోనస్ చెల్లించాలని కేంద్రం సిఫారసు చేస్తే అది గాలికి వదిలివేసారని 51శాతం రాష్ట్ర వాటా తో సింగరేణి యాజమాన్యం కొనసాగుతున్నందున అమలు పర్చాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. ప్రైవేట్ పరిశ్రమల ఉద్యోగులకు రావాల్సిన లాభాలపై స్పందించడం లేదని తద్వారా కార్మికుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. జనవరి 1న కార్మికుల శ్రేయస్సు కోసం 42 శాతం కనీస వేతనం పెంచి అమలు పరచాలని కేంద్రం స్పష్టం చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోందని కనీస వేతనాలు కూడా అమలుచేయడం లేదని వాపోయారు. సింగరేణి కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు ఇస్తామని ఉదాసీనంగా వ్యవహరిస్తామన్న టిఆర్ఎస్ మాటమార్చిందన్నారు. ప్రాణాలు ఫణంగా పెట్టి నల్లబంగారం ఉత్పత్తి చేస్తున్న కార్మికుల జీవన స్థితిగతులు మెరుగుపరిచేందుకు హైపవర్ కమిటి చేసిన సిఫర్సులను తుంగలో తొక్కారన్నారు. దాని ఊసెత్తకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. కార్మికుల సమస్యలపై బిజెపి పోరాటం సాగిస్తుందని స్పష్టం చేసారు. సెప్టెంబర్‌లో అమిత్‌షా పర్యటన పురస్కరించుకుని అంతకు ముందు ఆగస్టులో 8 వందల మండలాల్లో పోలింగ్ బూత్ కమిటీల సమావేశం ఏర్పాటు చేయడం ఆగస్టు 10 నుండి 25 వరకు స్థానిక సమస్యలపై ఉద్యమం చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు విఫలమైన నిరుద్యోగ నియామక ప్రక్రియ స్కాలర్‌షిప్‌ల నిలిపివేతతో విద్యార్థుల అవస్థలు వంటి వాటిని పరిష్కరించాలని ఒత్తిడి చేస్తామన్నారు. సెప్టెంబర్ 17 ను పార్టీపరంగా భారీఎత్తున నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నమని తెలంగాణ విమోచన దినాన్ని ముందుతరాలకు తెలిసే విధంగా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబర్‌లో మలివిడత అమిత్‌షా పర్యలన మూడురోజులే ఉంటుందని అది మూడు రోజులే ఉంటుందన్నారు. జిల్లా జైలు వద్ద నేరెళ్ల బాధితులకు అండగా ఉంటామని ప్రకటించారు. బేషజాలకు పోకుండా సిరిసిల్ల పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. న్యాయపోరాటం చేస్తామని అన్నారు. ఇసుకలారీల మీద ఉన్న ప్రేమ పేదప్రజలపై లేదని ప్రభుత్వం స్పందించకుంటే తెలంగాణ ఉద్యమం తరహాలోనే నేరెళ్ల ఉద్యమం ముందుకు తీసుకువెళతామన్నారు. ఇందులో దురుసుగా ప్రవర్తించిన అధికారులకు శిక్ష పడేవరకు ఉద్యమిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమంలో లాఠీ చార్జి వాటర్‌చార్జి టియర్ చార్జి జరిగిందని కానీ థర్డ్ డిగ్రీ లేదని వాపోయారు. 15 రోజులైనా గాయాలుమానలేదని ఇదేమీ దాష్టీకం అంటూ వాపోయారు. ఆయన వెంట నాయకులు ఎన్‌వి సుబాష్, బండి సంజయ్, కొత్త శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల శైలజ, బేతి మహేందర్‌రెడ్డి, డా.విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం కరీంనగర్ జైలులో నేరెళ్ల బాధితులను పరామర్శించిన అనంతరం మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్

ఢిల్లీనాయకులతో గల్లీ రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్

- కులాల మధ్య చిచ్చుపెడుతున్న ప్రతిపక్షం

-అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న రాష్ట్రం: మంత్రి తుమ్మల



మంగళవారం పెద్దపల్లి జిల్లా ఖమ్మంపల్లిలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

మంథని, ఆగస్టు 1, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో మరో పదేళ్లపాటు టిఆర్ఎస్ ప్రభుత్వం పాతుకపోతుందని తెలుసుకున్న ప్రతిపక్ష కాంగ్రెస్‌పార్టీవారు కులాల మధ్య చిచ్చు పెడుతూ ఢీల్లీ నాయకులతో గల్లీ రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి వద్ద మానేరు నదిపైన బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయటానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన చిన్న సంఘటనను పెద్దదిగా చేసి దానికి కులాల రంగుపులిమి ఢీల్లీ నాయకులను పిలిపించి గల్లీ రాజకీయాలు చేస్తున్నారని ఇది కాంగ్రెస్ పార్టీకి తగదన్నారు. దళితులకోసం ప్రభుత్వం చేపట్టుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు కళ్యాణలక్ష్మి, షాదీముబాకర్, డబల్‌బెడ్‌రూం ఇండ్లు, మిషన్‌భగీరథ, మిషన్ కాకతీయ, ఇంటింటికి నల్లానీరు. రైతులకు 24గంటల విద్యుత్, ప్రాజెక్టుల నిర్మాణాలు మొదలైనవి ఎన్నో పథకాలు ఉన్నాయని తెలంగాణ రాష్ట్రం చేపట్టుతున్న పథకాలు స్వయంగా ప్రధానమంత్రి మోదీ అభినందించాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ సలహాదారుడు వివేక్, ఎమ్మెల్యే పుట్ట మధు, మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఔటర్ పచ్చదనంతో కళకళలాడాలి

158 కిలోమీటర్ల మేర హరితహారం: సిఎం ఓఎస్‌డి ప్రియాంకవర్గీస్

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: రాజధాని హైదరాబాద్‌కు మణిహారంగా ఉన్న ఔటర్ రింగ్‌రోడ్డును మరింత అందంగా ఆకర్షణీయంగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఔటర్‌పై ప్రయాణం ఆహ్లాదకరంగా ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ సంబంధిత ఉన్నతాధికారును ఆదేశించారు. ఇటీవల ఔటర్‌పై ప్రయాణం చేసిన సిఎం పచ్చదనం నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తం 158 కిలోమీటర్ల మేర ఔటర్ రింగ్ రోడ్డును పచ్చదనంతో పాటు రంగు రంగుల పూల మొక్కలతో తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ మేరకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ అధికారులతో హరితహారం ఓఎస్‌డి ప్రియాంక వర్గీస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఔటర్ వెంట ఉన్న పచ్చదనం ఎంత, ఇంకా ఎక్కడ మొక్కలు నాటే అవకాశం ఉందిన మొత్తం 150 కిలోమీటర్లను పది కిలోమీటర్లకు ఒకటి చొప్పున 15 సెగ్మెంట్‌లుగా విడదీసి, ఒక్కో సెగ్మెంట్‌కు ఒక్కో ప్రత్యేక అధికారిని పర్యవేక్షణాధికారిగా నియమించాలని నిర్ణయించారు. వీరు ఒకటి రోజుల్లో తమకు కేటాయించిన పది కిలోమీటర్ల పొడవునా పచ్చదనం పెంచే చర్యలపై యాక్షన్ ప్లాన్ సమర్పించాలని ప్రియాంక వర్గీస్ ఆదేశించారు. వెంటనే ఆ పనులు చేపట్టి 15రోజుల్లో ఔటర్ చుట్టూ మొక్కలు నాటే పని పూర్తిచేయాలని సూచించారు. ప్రస్తుతం విజయవాడ జాతీయ రహదారిలా ఔటర్ చుట్టూ మూడు వరుసల్లో ఖచ్చితంగా మొక్కలు నాటాని, మొక్కల ఎత్తు కూడా రెండు మీటర్లకు తగ్గకుండా ఉండడంతో పాటు, నాటిని వెంటనే రక్షణ చర్యలను ఏర్పాటు చేయాలన్నారు. ఔటర్ మీడియన్లలో కొన్ని చోట్ల పచ్చదనం, పూల మొక్కలు బాగున్నాయని, అదే రీతిలో మొత్తం ఔటర్‌కు వాటిని విస్తరించాలన్నారు మధ్యలో పూలమెక్కలతో పాటు, చైనా బాదమ్, పగోడా లాంటి నీడను ఇచ్చే చెట్లను నాటాలని, 15రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసే లక్ష్యంతో పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.

డా.పిఎం.భార్గవ్ మృతికి సిపిఎం సంతాపం

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: ప్రముఖ ప్రజా శాస్త్రవేత్త డాక్టర్ పీఎం.భార్గవి మృతి కి సీపీఎం రాష్ట్ర కమిటీ తీవ్ర స ంతాపాన్ని ప్రకటించింది. దేశంలో శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగంలో నిజాయితీ, నిబద్ధత కలిగిన శాస్త్రత్తవేతను కోల్పోయామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నివాళ్ళులర్పించారు. మతోన్మాదానికి, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తిగా పేరుగాంచారన్నారు. నేషనల్ నాలెడ్జి కమిషన్ వైస్ ఛైర్మన్‌గా పనిచేసిన సమ యంలో కార్పొరేట్, ప్రైవేటీకరణకు అనుకూలంగా ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకోవడంతో తన పదవికి రాజీనామా చేశారని తెలిపారు. దళితులు, అణగారిన వర్గాల ప్రయోజనాల కోసం, మతోన్మాదా నికి వ్యతిరేకంగా పోరాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా తన పద్మవిభూషణ్ అవార్డును సైతం వాపస్ చేశారని తెలిపారు. నిరంతరం ప్రజా ఉద్యమానికి అండగా నిలబడి, ప్రగతిశీల, అ భ్యుదయ భావాలతో ప్రజల పక్షాన నిలిచిన డాక్టర్ పీఎం.భార్గవి మృతికి ప్రగాఢ సంతాపాన్ని వా రి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ప్రపంచ స్థాయి సుడోకు పజిల్‌కు జైపాల్‌రెడ్డి ఎంపిక

జహీరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: జాతీయ సుడోకు ఫజిల్ చాంపియన్‌షిప్ పోటీలో మాజీ డిసిసిబి చైర్మన్ యం.జైపాల్‌రెడ్డి ప్రథమ స్థానం దక్కించుకున్నారు. ఈ నెల 29,30 తేదీలలో జాతీయ స్థాయి సుడోకో, ఫజిల్ ఛాంపియన్ షిప్ పోటీలను చెన్నైలో నిర్వహించారు. లాజిక్ మాస్టర్స్ ఇండియా వారు నిర్వహించిన ఈ పోటీలలో 500ల మంది తలపడగా 50మంది ప్రతిభను కనబరిచారు. ఆఖరి నాలుగు రౌండ్ల ఫజిల్, సుడోకోలో నలుగురు మాత్రం బరిలో మిగిలారు. దేశానికి చెందిన ఈ నలుగురు ప్రపంచ స్థాయి సుడోకో, ఫజిల్ ఛాంపియన్ షిప్‌కు ఎంపికైయ్యారు. ఇందులో జహీరాబాద్(హైద్రాబాద్)కు చెందిన యం.జైపాల్‌రెడ్డి, చెన్నైకు చెందిన కిషోర్‌కుమార్, పూణేకు చెందిన జయంత్‌అమేతా, బెంగళూర్‌కు చెందిన హర్మిత్‌సింగ్‌లు ఉన్నారు. ప్రపంచ స్థాయి పోటీలకు 50నుండి 60 దేశాల వారు పాల్గొననున్నారు. ఇదిలా ఉండగా ప్రపంచ స్థాయి ఛాంపియన్ షిప్ పోటీలకు జైపాల్‌రెడ్డి 8వ సారి ఎంపిక కావడం విశేషం. గతంలో మన దేశం ప్రపంచ స్థాయిలో 6వ స్థానంలో నిలిచింది. ఈ దఫా మొదటి స్థానం కోసం తన వంతు ప్రతిభను కనబర్చి దేశానికి పేరు తెస్తానని జైపాల్‌రెడ్డి పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి ప్రతిభను మెచ్చిన పలువురు అభినందనలు తెలియజేశారు. పలు దఫాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన జైపాల్‌రెడ్డి ఈ సారి మొదటి స్థానం దక్కించుకోవాలని ఆకాంక్షించారు.

సిరిసిల్ల ఘటనలో టిఆర్ఎస్ చిల్లర రాజకీయాలు

కెటిఆర్‌కు మానవత్వం లేదా స్పందించరా?

నలుగురు దళితులేకదా అంటూ అహంకార మాటలా: గీతారెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: సిరిసిల్ల ఘటనలో టిఆర్ఎస్ చిల్లర రాజకీయాలు చేస్తోందని ప్రజాపద్దుల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే గీతారెడ్డి ఆరోపించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ మీరాకుమార్ సిరిసిల్ల పర్యటన విజయవంతమైందన్నారు. మీరాకుమార్ స్వయంగా జైల్లో ఉన్న బాధితులను పరామర్శించిందన్నారు. మీడియా సమావేశంలోనూ ఆమె దగ్గద స్వరంతో మాట్లాడారని, అలాంటి వ్యక్తితో అబద్ధాలు చెప్పించామని టిఆర్ఎస్ నాయకులు అనడం దారుణమన్నారు. స్పందించాల్సిన టిఆర్ఎస్,మంత్రి ఇలా కా ంగ్రెస్‌ను విమర్శించడం దారుణమన్నారు. ఎంతో మంది చనిపోయినా నాయకులు స్పందించలేదన్నారు. టిఆర్ఎస్ వారు కనీసం అక్కడికి వెళ్లలేదని స్పందించలేదని విమర్శించారు. తప్పును ఎత్తిచూపాల్సిన బాధ్యత ప్రతిపక్షంగా తమపై ఉందన్నారు. అక్రమ ఇసుక రవానా ఆపాల్సిందిపోయి ఇలా వ్యవహరించడం సబబేనా అని ప్రశ్నించారు. దళితులు అంటే ప్రభుత్వానికి ఇంత చూపా అసలు రాష్ట్రంలో ప్రభుత్వం నడుస్తోందా అని ప్రశ్నించారు. సిరిసిల్ల ప్రజానీకానికి ప్రతినిధిగా కెటిఆర్ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మానవత్వం లేని ఇలాంటి సంఘటనలను కనీసం ఖండించలేరా అని ప్రశ్నించారు. నలుగురు దళితులేకదా అంటూ అహంకారంగా మాట్లాడుతున్నారని దళితులంటే ఇంత చిన్నచూపా అని ప్రశ్నించారు. కెటిఆర్‌కు కనీసం మానవత్వం లేదని, ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. కా ంగ్రెస్ నేతలపై పిచ్చిప్రేలాపణలు టిఆర్ఎస్‌నేతలు మానుకోవాలని హితవు పలికారు.

మీరాకుమార్‌తో పదేపదే అబద్ధాలు చెప్పించారు!: విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: నేరెళ్లలో జరిగింది ఒకటైతే దానికి మసిపూసి మారేడుకాయ చేసి మీరాకుమార్‌ను పక్కదారి పట్టించడం ద్వారా ఆమెతో అబద్దాలు చెప్పించడం దారుణమని మండలిలో విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ఎల్పీలో మంగళవారం ఆయన నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ వస్తే ఇసుకమాఫీయా తగ్గుతుందని, దళితులపై దాడులు ఆగిపోతాయని అనుకున్నామని కానీ పెరిగాయని మీరాకుమార్ అనడం మొత్తం తెలంగాణ సమాజాన్ని బాధిస్తున్నదన్నారు. తప్పుడు సమాచారం, అబద్దాలను అదేపనిగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలను తిప్పికొడతామన్నారు. ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయకుండా ప్రజలను మోసగించిది కాక ప్రతిపక్షంలోనూ అభివృద్దిని అడ్డుకునే కుట్రలకు పాల్పడుతుందని మండిపడ్డారు.

చెరువు పైపు లైన్ పనులకు రూ.2.28కోట్లు

హైదరాబాద్ ఆగస్టు 1, ప్రభాతవార్త: పెద్దమునగాల చెరువు పనుల్లో భాగంగా పైప్‌లైన్ పనులకు రూ.228.80 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరుచేసింది. ఈమేరకు ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్.కె.జోషి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో చెరువు కట్ట నుంచి కచరాజపల్లి మరియు ఉట్లపల్లి ఘాట్ ఏరియా వరకు హెచ్‌డిపిఇ పైప్‌లైన్‌తో పాటు మోటార్లను ఏర్పాటుచేస్తారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

ట్రైనీ ఐఎఎస్‌లతో వ్యవసాయ కార్యదర్శి పార్థసారధి

హైదరాబాద్, అగస్టు 1, ప్రభాతవార్త: రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని వ్యవసాయ శాఖ కార్యదర్శి సి.పార్థసారధి అన్నారు. ఇందుకోసం ఆర్థిక భారం అయినా రైతాంగానికి రుణ మాఫీని అమలు చేసిందని చెప్పారు. సచివాలయంలో మంగళవారం ట్రైనీ ఐఏఎస్ అధికారులు డా. సచిన్, యోగేంధర్‌సింగ్, అషికా జైన్ తదితరులు వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారధితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పండిస్తున్న పంటలు, పంటల సరళి, సూక్ష్మ సేద్యం, మార్కెటింగ్, గిడ్డంగుల నిర్మాణంతోపాటు పలు వ్యవసాయ, అనుబంధ రంగాల్లో రైతులకు అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాలను గూర్చి పార్థసారధి వారికి వివరించారు. ఆర్థిక భారమైనా తెలంగాణ ప్రభుత్వం రైతులను అప్పుల ఊబి నుండి విముక్తులను చేసేందుకు 16,105 కోట్ల రూపాయల మేర రుణాలను మాఫీ చేసిందన్నారు. దీంతోపాటు రైతులకు నిరంతరాయంగా 9గంటలపాటు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తోందని తెలిపారు. భవిష్యత్‌లో వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల పాటు విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలను రూపొందిస్తోందని వెల్లడించారు. అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని కోటి ఎకరాల మాగాణి చేసే దిశగా పలు సాగునీటి ప్రాజెక్టులను చేపడుతోందని, ఇందుకోసం ప్రతీ ఏటా 25 వేల కోట్ల రూపాయలను ఖర్చుచేస్తున్నట్లు ఆయన వివరించారు. వ్యయసాయ విస్తరణ రంగంలో బలోపేతం చేసే దిశలో 1,526 మంది వ్యవసాయ విస్తరణాధికారులను నియమించామన్నారు. వ్యవసాయ యాంత్రీకరణకు 300 కోట్ల రూపాయలను కేటాయించి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. వాతావరణం, భూసార ఆధారిత పంటల సరళినే కాకుండా ఆయా ప్రదేశాల్లో అవసరాలు, మార్కెటింగ్ సదుపాయాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణను పంటల మాండలికాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ విత్తనోత్పత్తికి అనువైన రాష్ట్రం అని, దీన్ని విత్తన భాండాగారంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ కృషి చేస్తోందని తెలియచేశారు. మరోపక్క ఉద్యాన శాఖ ద్వారా ఇప్పటి వరకూ 369 కోట్ల రూపాయలతో 1,150 ఎకరాల్లో పాలీహౌజ్‌ల నిర్మాణాన్ని చేపట్టామని, అలాగే 1,092 కోట్ల రూపాయల మేర నాబార్డు రుణంతో 4 లక్షల ఎకరాల్లో సూక్ష్మ సేద్యం చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. నిజామాబాద్ జిల్లాలో 30.82 కోట్ల రూపాయలతో స్పైసీ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నామని, జీడిమెట్లలో కూరగాయలు, పూల సాగుకు సంబంధించి సెంటర్ ఎక్స్‌లెన్సీని స్థాపించామన్నారు. రాష్ట్రం ఇ-నామ్ నిర్వహణలో ప్రథమ స్థానంలో ఉందని చెప్పారు. ఇప్పటి వరకూ 44 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఈ-నామ్ కింద ఎంపిక చేశామని, మ రో 16 మార్కెటింగ్ కమిటీల్లో ఈ విధానాన్ని ప్రవేశపెట్ట నున్నట్లు ఆయన వివరించారు. నిజామాబాద్ మార్కెట్ కమిటీకి ప్రధానమంత్రి ఎక్సెలెన్సీ అవార్డు వచ్చిందని వెల్లడించారు. ఇప్పటి వరకూ శాస్త్రీయ పద్దతిలో 300 గోదాముల నిర్మాణం జరిగిందని, తద్వారా 4 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం నుండి 14.25 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ పెరిగిందన్నారు. మార్కెటింగ్ శాఖ ద్వారా ఆర్‌కెవివై కింద చేపడుతున్న మన కూరగాయల పథకాన్ని క్షుణ్ణంగా వారికి వివరించారు. ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాల మార్గదర్శకంలో ఉన్న పలు లోటుపాట్లను ముఖ్యంగా పథక నిర్దిష్ట గడువు తేదీల వల్ల క్షేత్ర స్థాయిలో రైతులకు ఎదురయ్యే ఇబ్బందులను వారికి తెలియజేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. రైతుల ఇబ్బందులను అధిగమించేందుకు అవసరమైన మేర మార్గదర్శకాల్లో చిన్న చిన్న సవరణలు, సర్దుబాట్లను చేసే దిశగా ప్రయత్నాలు చేయాలని పార్థసారధి ట్రైనీ ఐఏఎస్‌లకు సూచించారు.



మంగళవారం ట్రైనీ ఐఎఎస్‌లతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్యదర్శి పార్థసారథి

మీరాకుమార్ సిరిసిల్ల పర్యటనతో కెసిఆర్ పీఠానికి సెగతాకింది

కెటిఆర్ సిరిసిల్ల నుంచి పోటీ చేసి గెలిస్తే ముక్కు నేలకు రాస్తా: దాసోజు సవాల్

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: మీరాకుమార్ సిరిసిల్ల పర్యటనతో కెసిఆర్ పీఠానికి సెగ తాకిందని టిపిసిసి అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దొంగ ఇసుకను అమ్ముకుబతికేవాళ్లు కూడా పౌరుషానికి పోతున్నారని ఎద్దేవా చేశారు. ఇసుక మాఫియాపై పూర్తి డాక్యుమెంట్లతో వివరించామని, ఇప్పటికైనా కెటిఆర్ చర్చకు వస్తారా, ఎక్కడ పెడదాం, తెలంగాణ భవన్‌లోనైనా, గాంధీభన్‌లోనైనా, సిరిసిల్లలోనైనా పెడదామా దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. కెటిఆర్‌కు దమ్ముంటే కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. అక్రమంగా నిర్భందించింది నిజం కాదా, వాళ్లపై ధర్డ్ డిగ్రీ ప్రయోగించి నిజం కాదా, వారి గాయాలు చూపి జైలర్ అనుమతించక ఆసుపత్రికి పంపింది నిజాం కాదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం మీద మీకు నమ్మకం ఉన్నదా అని ప్రశ్నించారు. ఉద్యమంలో మీరు దాడులు చేసినప్పుడు ఆంధ్రా పాలకులు మిమ్మల్ని ఇలానే కొట్టారా అని నిలదీశారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా లేని విధానంగా ప్రభుత్వం పోలీసులతో హింస చేస్తోందన్నారు. కెటిఆర్‌కు దమ్ముంటే రాజీనామా చేయాలని, మళ్లీ సిరిసిల్ల నుంచి కెటిఆర్ పోటీ చేసి గెలిస్తే ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. తలసాని కూడా ఇవాళ కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేస్తున్నారని, అయన తెలంగాణ ఉద్యమాన్ని ఎలా వ్యతిరేకించాడు, కెసిఆర్‌ను ఎన్ని మాటలు అన్నాడు ఇలాంటి వ్యక్తిని ఇవాళ ముందు పెట్టుకుని మాట్లాడుతున్నారా మీకు చీము నెత్తురు ఉందా మీరసలు తెలంగాణ బిడ్డలేనా అని నిలదీశారు. చిల్లర రాజకీయాలకు చిరునామా మంత్రి తలసాని అని ఎద్దేవా చేశారు. అంబేద్కర్‌కు వారసుడిగా ఉండి పెద్దపల్లి ఎంపి బాల్కసుమన్ దళితులకు వ్యతిరేకంగా మాట్లాడడం దారుణమన్నారు. చిన్న వయస్సులో పార్లమెంట్‌కు పోయే అవకాశం వచ్చిన సుమన్ దళిత వ్యతిరేకులతో చేతులు కలిపి దళితులకు వ్యతరేకంగా మాట్లాడుతున్నారని విమిర్శంచారు. కొప్పుల రాజును విమర్శించే స్థాయి మీకు లేదని, ఆయన దళితులకు చేసిన సేవ మీరు గుర్తించరా అని అన్నారు. దళిఉలు నేడు కడుపునిండా అన్నం తింటున్నారంటే అది కొప్పుల రాజు రూపొందించిన చట్టం వల్లేనని అన్నారు. దళిత మేదావులు మేల్కొని ప్రశ్నించాలన్నారు. కెటిఆర్‌కు దమ్ముంటే స్వయంగా చర్చకు రావాలని దాసోజు సవాల్ విసిరారు.

హెపటైటిస్‌తో జరభద్రం

వర్షాకాలం వచ్చిందంటే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం విపరీతంగా ఉంటుంది. ముఖ్యంగా కలుషితమైన ఆహారం తీసుకోవడం, నీటి పైపులు లీక్ కావడం వల్ల వచ్చే అరక్షిత నీటిని తాగడం వంటి కారణాలతో హెపటైటిస్-ఎ, ఇ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌వో) తాజా అధ్యయనం ప్రకారం ప్రతీ వర్షాకాలంలో 2000కు పైగా హెపటైటిస్-ఎ, ఇ కేసులు కొత్తగా నమోదు అవుతున్నాయి. అయితే, వీటి ప్రభావంతో కొన్ని సందర్భాలలో తప్ప అధిక శాతం హెపటైటిస్-ఎ, ఈ వ్యాధుల బారిన పడిన ప్రజలలో అధికశాతం కాలేయానికి ఎలాంటి దీర్ఘకాలిక ముప్పు లేకుండా బయటపడగలుగుతున్నారు. అయినప్పటికీ గర్భస్థ శిశువులు, గర్భిణిలు, వయో వృద్ధులు దీని బారిన పడుతున్నారు, దీనికి వారిలో రోగనిరోధక శక్తి తక్కువ స్థాయిలో ఉండటమే ప్రధాన కారణం. ఎవరైనా వ్యక్తి కలుషిత ఆహారం తీసుకోవడం, నివాసిత ప్రాంతాలలో పారిశుధ్య వ్యవస్థ సరిగా లేకపోవడం, నిలువ ఉన్న అరక్షిత నీటిని తాగడం, వండని కూరగాయలను తినడం వంటి కారణాలతో వర్షాకాలంలో 60 శాతం హెపటైటిస్ కేసులు నమోదవుతున్నాయి. హెపటైటిస్-ఎ వ్యాధి సోకిన వారిలో 1 శాతం కన్నా తక్కువ మాత్రమే కాలేయం పనిచేయకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. అలాగే, హెపటైటిస్-ఇ సోకిన వారిలో కాలేయం పనిచేయక పోవడం అనే లక్షణం సర్వసాధారణంగా కనిపిస్తోంది. ఇది మహిళలు గర్భంతో ఉన్న సమయంలో హెపటైటిస్-ఇ సోకడానికి ఎక్కువ అవకాశాలుండగా, ఇది 15 నుంచి 25 శాతం వరకూ ఉంటోంది.



హెపటైటిస్-ని నియంత్రించడంతో పాటు ప్రత్యేకంగా గర్భం ధరించిన సమయంలో దీని నియంత్రణపై ఎక్కువ శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా హెపటైటిస్-ఎ, ఇని రాకుండా నివారించడం సాధ్యమే. ప్యూరిఫై చేయబడిన సురక్షిత నీటిని తాగడం వీటిలో ఒకటి. దీని ద్వారా నీరు ఫిల్టర్ అయిన సమయంలో అందులోని బాక్టీరియా, వైరస్ పూర్తిగా తొలగించబడుతుంది. అలాగే, సరైన పద్ధతిలో తయారు చేయని మాంసం, చేపలు, సరైన శుభ్రత పాటించని విధంగా ప్యాక్ చేసిన మినరల్ వాటర్ బాటిల్స్ వంటి వాటిని సాధ్యమైనంత వరకు వాడకుండా ఉండటం మంచిది. శుభ్రమైన, పోషక విలువలతో కూడి ఉన్న ఆహారాన్ని స్వీకరించడం, బాగా కాచి చల్లార్చిన నీటిని తాగడం వంటి చర్యలను పాటించడం ద్వారా ఈ వ్యాధుల సంక్రమణాన్ని అరికట్టవచ్చు.

హెపటైటిస్-ఎ ను గుర్తించడం: చాలా వారాలుగా వైరస్ సోకి ఉంటే తప్ప దీనిని గుర్తించడం చాలా కష్టం. జాండిస్ వచ్చినట్లయితే ఇది పక్కాగా సోకిందని నిర్ధారించవచ్చు. తీవ్రమైన కడుపునొప్పి లేదా వాంతులు, నాసియా, కూడా హెపటైటిస్ లక్షణాలేనని చెప్పవచ్చు. హెపటైటిస్-ఎ కు సంబంధించి ప్రత్యేకమైన చికిత్స అంటూ ఏదీ లేనప్పటికీ కొన్ని వారాల తరువాత క్రమక్రమంగా కోలుకోవడం జరుగు తుంది.



డా॥ ధర్మేష్ కపూర్
హెపటాలజిస్ట్

సమతుల పౌష్టికాహారం క్రమం తప్ప కుండా తీసుకోవాలి. ఇక గర్భిణి విషయానికి వస్తే ఈ సమయంలో అదనపు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి. దీని వల్ల గర్భంలో ఉన్న శిశువుపై ఎలాంటి ప్రభావం పడకుండా కాపాడవచ్చు.

వైద్యుడిని ఎప్పుడు సంప్రదించాలి?

జాండిస్ లేదా శారీరకంగా బలహీనంగా అనిపించినప్పుడు హెపటైటిస్ వైద్య నిపుడిని తప్పనిసరిగా సంప్రదించాలి. దీని ద్వారా వెంటనే కాలేయానికి సంబంధించి చికిత్స ప్రారంభించడానికి కుదురుతుంది. తగినంత విశ్రాంతి తీసుకోవడం, సరైన మోతాదులో పోషక పదార్థాలున్న ఆహారాన్ని తీసుకోవడం వంటి చర్యలతో త్వరగా కోలుకోవచ్చని గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, హెపటాలజిస్ట్ డా.రాకేశ్‌కుమార్ మాట్లాడుతూ చెప్పారు. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా ఈ వ్యాధిని నియంత్రించాల్సిన అవసరంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందనీ, శారీరకంగా దృఢంగా ఉండటం అలవర్చుకోవడం ద్వారా హెపటైటిస్-సి పై విజయం సాధించవచ్చనీ, ఇదే దానికి సరైన చికిత్స అని ఇదే ఆసుపత్రికి చెందిన సీనియర్ హెపటాలజిస్ట్ డా.ధర్మేశ్ కపూర్ అభిప్రాయపడ్డారు. హెపటైటిస్-సి కి సంబంధించి అత్యుత్తమ శ్రేణి మందులు అందుబాటులో ఉన్నాయనీ, వీటిని కేవలం 12 వారాలు వాడటం ద్వారా ఈ ప్రాణాంతకమైన వ్యాధి నుంచి బయటపడవచ్చని పేర్కొన్నారు. కొన్ని సందర్భాలలో 24 వారాలు కూడా ఈ చికిత్స అవసరం అవుతుందనీ, ఈ సమయంలో 95 నుంచి 100 శాతం అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని ఆయన చెప్పారు. ❐

క్రీడారంగానికి మిథాలీ స్ఫూర్తి

ఆమె ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన యువతి. అందరి అమ్మాయిల్లా చదువులో రాణించాలని తపించింది. అయితే దానికంటే ఆమెకు క్రీడలంటేనే అమితమైన అభిమానం. చదువు ఒక జీవితాన్ని నిలబెడుతుంది. తద్వారా కుటుంబం చదువు నేర్పించిన సంస్కారం సామాజిక అభివృద్ధికి బాట వేస్తుంది. అదే క్రీడల్లో రాణిస్తే, దేశానికి ప్రాతినిధ్యం వహించవచ్చు. దేశం తరపున, ఇతర దేశాలతో పోరాటం చేయడం అంటే అంత సామాన్యమైన విషయం కాదు. కానీ ఆ అమ్మాయి రెండవదాన్నే ఎంపిక చేసుకుంది. చదువు, క్రీడ రెండింటిని బ్యాలెన్స్ చేయడం సాధ్యం కాదు. అందుకే ఆమె చదువును మధ్యలోనే ఆపేసి, క్రీడను ఎంపిక చేసుకుంది.

అందులో క్రికెట్ ఆట అంటే ఆమెకు పిచ్చి. దాంతో బ్యాట్, బాల్‌ను చేతపట్టుకుని, అందులో క్రీడా పాఠాలను నేర్చుకోవడం ఆరంభించింది. అలా మొదలైన ఆమె ప్రతిభ, నేడు భారతదేశం గర్వించేలా అందరి అభిమానాన్ని పొందుతున్నది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నుంచి, అనేకుల ప్రశంసలతో మునిగితేలుతున్నది. ఆమె ఎవరో కాదు మిథాలీరాజ్.



ఇటీవల అంతటా వినిపిస్తున్న పేరు మిథాలీరాజ్. ప్రపంచస్థాయిలో భారత మహిళా క్రికెట్ జట్టులో ఉన్నతమైన స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారిని ఆమె. ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చి భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించిన హైదరాబాద్ అమ్మాయి మిథాలీ. ఒకపక్క చదువు మరోపక్క క్రికెట్ ఏం చేయాలో తోచని సమయంలో క్రీడనే స్ఫూర్తిగా ఎంచుకుని నేడు ప్రపంచస్థాయిలో రికార్డులు సృష్టిస్తున్నారు. భారత జట్టుకు నాయకత్వం వహిస్తూ మహిళా క్రికెట్ చరిత్రలోనే 6వేల పరుగులు పూర్తిచేసి ప్రపంచ రికార్డు సృష్టించిన ఏకైక భారత క్రికెటర్‌గా, దేశం గర్వపడేలా ఆడుతున్నారు. 2003 లో అర్జున అవార్డు, 2015 పద్మశ్రీ అవార్డులు అందుకున్నారు. క్రికెటర్స్ అంటే సచిన్, దోనీ, కోహ్లినే కాదు మిథాలీరాజ్ కూడా క్రికెట్ అభిమానులు కలవరపడిపోతున్నారు. సోషయల్ మీడియాలో మిథాలీరాజ్‌ని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. అమ్మాయిలు ఒక్క సిక్స్ కొడితే చాలు ప్రేక్షకులు మాత్రం స్టేడియంలో టీవీల ముందు చిందులేస్తున్నారు. ఎందుకంటే వారు ఆడే ఆట పురుషులకంటే దీటుగా రాణించడమే కారణం. నేడు మిథాలీరాజ్, గోస్వామి, స్మృతివందన, హర్మన్ వంటి క్రీడాకారిణుల పేర్లు వింటే చాలు అంటే దేశంలో ప్రతీఒక్కరు ప్రశంసలు కురిపిస్తున్నారు సంతోషం. కానీ నేడు మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇస్తున్నారా? మిథాలీరాజ్ లాంటి అమ్మాయిలు మనదేశంలో చాలామంది వున్నారన్నది గమనంలో వుంచుకోవాలి. వారిని గ్రామీణ స్థాయి నుండి క్రీడల్లో ప్రోత్సహిస్తున్నారా? దీని ప్రతి ఒక్కరు గమనించాల్సిన అవసరం ఎంతైనా వున్నది. కేవలం క్రికెట్‌లోనే కాదు అన్ని క్రీడల్లో ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి. మరి అటువైపున మన ప్రభుత్వాలు నడుస్తు న్నాయా అనేది ప్రజలు ఆలోచించాలి. నేటి సమాజంలో క్రీడారంగంలో అంటే ప్రతిఒక్కరు పురుషుల ఆటనే ఎక్కువగా ఆస్వాదించే ఈ వ్యవస్థలో అమ్మా యిలు కూడా క్రీడల్లో రాణించడం మనుధర్మవాదులకు సూటి ప్రశ్నలాగా మారింది. మహిళలు అంటే వంటగదికే పరిమితమని చెప్పిన మనుధర్మశాస్త్రం నేడు మహిళలే దేశానికి ఆదర్శం అనేలా మిథాలి సేన గుర్తుచేసింది. ఇప్పటి కైన మన ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టి క్రీడల్లో మహిళలను ప్రోత్సహించాలి. మహిళల రక్షణకు ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, హెల్ప్‌లైన్ సెంటర్స్, మహిళా పోలీస్‌స్టేషన్‌లు, మహిళాప్రాంగణాలు, ఆత్మరక్షణ శిక్షణ కేంద్రాల ఏర్పాటు మొదలైన వాటికోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రాథమిక విద్య నుంచే బాలికలకు ప్రత్యేక క్రీడాస్థలాలు, ఆత్మరక్షణ విద్యలు, క్రీడల్లో మహిళలకు మొదటి ప్రాధాన్యత అందించేటట్లు మన ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలి. ప్రతి మహిళలకు పురుషులతోపాటు చదువుల్లో, క్రీడల్లో ప్రాధాన్యత కల్పించాలి. తల్లిదండ్రులు తమ ఆడపిల్లలను భారంగా కాకుండా మిథాలీరాజ్, పివిసింధులా ఎదగడా నికి ప్రోత్సహించాలి. మహిళ లపై చిన్నచూపు విడనాడాలి. బాలికలు మిథాలీరాజ్‌ను స్ఫూర్తిగా తీసుకొని క్రీడారంగంలో రాణించి దేశప్రతిష్ఠను మరింత పెంచేందుకు కృషి చేయాలి.

- దొడ్డి మల్లేష్

మంచి అలవాట్లు

★ పిల్లలకు భోజనం వడ్డించే ముందు మీ చేతులను సోపు వాడి శుభ్రంగా మంచినీరుతో కడుక్కోండి. పిల్లలు భోజనం చేసే ముందు ఈ అలవాటును నేర్పండి.

★ టాయ్‌లెట్‌కు వెళ్లి వచ్చినప్పుడంతా పిల్లల చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం నేర్పండి. మలమూత్ర విసర్జన తరువాత లెట్రిన్ ఫ్లష్ చేయండి.

★ పిల్లల చేతులను శుభ్రమైన తువాలుతో తుడుచుకోమనండి.

★ పిల్లలకు స్నానం చేయిస్తున్నప్పుడు శుభ్రమైన మంచినీటినే వాడండి.

★ కాలువలలో, వర్షాకాలంలో నీటితో నిండిన గుంటలలో పిల్లలను ఆడనివ్వకండి.

★ పిల్లలను బయట ప్రాంతంలో మలమూత్ర విసర్జన జరగకుండా జాగ్రత్త పడండి. ఇవి ఆరోగ్యానికి హానిని కలిగిస్తాయి.

★ త్రాగేనీరున్న పాత్రను ఎల్లప్పుడూ మూసి ఉంచండి. నీరు నిలువ ఉంచుకునే పాత్రను మంచినీటితో శుభ్రంగా కడగండి.

★ పిల్లలు పడుకునే గదిలో బెడ్, పిల్లో, పిల్లో కవరు, బెడ్‌షీట్ వీటిని ప్రతినిత్యం శుభ్రపరచుకోండి.

★ మూత ఉన్న చెత్తబుట్టను మీ వంట ఇంటిలో ఉంచుకోండి. చెత్తా చెదారం పేరుకునేలా ఉంచకండి. ❐

శరణాగతియే 'గీత' తాత్పర్యం

ఆధ్యాత్మికం

భగవద్గీతా గ్రంథము తాత్పర్య నిర్ణయమునకు ఆరు ముఖ్యమైన ప్రమాణాలుంటాయి. వీటిని షడ్విధలింగములంటారు. మొదటిది ఉపక్రమోపసంహారములు, అభ్యాసము, అపూర్వత్వము, ఫలము, అర్థవాదము, ఉపపత్తి అనునవి. గీత రెండవ అధ్యాయంలో కర్తవ్యము నెఱుగని అర్జునుడు శ్రీకృష్ణునికి శరణాగతుడగుచున్న సందర్భంలో

"యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం-బ్రూహితన్మే
శిష్యస్తేహం శాధిమాం-త్వాం ప్రపన్నం" అంటూ అర్జునుడు, కృష్ణా! నేను మీకు శిష్యుడను. శరణు జొచ్చితిని. ఆజ్ఞాపింపుడు అనుదానితో శరణాగతితో గీత ప్రారంభమైనది. ఇది ప్రథమంగానున్న ఉపక్రమము. గీత చివరి అధ్యాయంలో భగవానుడైన శ్రీకృష్ణుడు

"సర్వధర్మాన్ పరిత్యజ్య-మామేకం శరణం వ్రజ
అహంత్వా సర్వపాపేభ్యో-మోక్షయిష్యామి మాశుచః" అంటూ సమస్త విషయములను వదలి నన్నొకనినే శరణుబొందుము" అనుదానితో గీతను ముగించాడు పరమాత్మ. ఇదియే ఉపసంహారము. గీత మధ్యభాగంలో

"అనన్యాశ్చింతయంతోమాం
యేజనాః పర్యుపాసతే
తేషాంనిత్యాభి యుక్తానాం
యోగక్షేమం వహామ్యహం" అను శ్లోకం ద్వారా శరణాగతి బోధింపబడినది. ఈ రీతిగ గీత ఆది, మధ్యాంతముల యందును శరణాగతి రూపమైన భక్తియే ప్రోత్సహింపబడినది. సర్వులకూ ఆలంబన మైనది. ఇక రెండవది అభ్యాసము. పరమాత్మ 12వ అధ్యాయం భక్తియోగంలో భక్తిని శరణాగతిరీతులను బోధిస్తూ

శ్లో॥ మయ్యేవమన ఆధత్స్వ
మయిబుద్ధింనివేశయ
నివశిష్యసిమయ్యేవ
అత ఊర్ధ్వం న సంశయః" అంటూ మనసును తనయందే నిలుపుము. నా యందే బుద్ధిని ప్రవేశ పెట్టుము. పిమ్మట నా యందే నివసింతువు. ఇందులో సందేహం లేదన్నారు. గీతాపాఠకులకు విశ్వాసాన్ని కల్గించాడు పరమాత్మ. ఏడవ అధ్యాయంలో

"యే యధామాం ప్రపద్యన్తే"
మామేవయే ప్రపద్యన్తే" అంటూ పదకొండు, పదిహేనవ అధ్యాయములలోని శ్లోకములు భక్తి, శరణాగతులను గూర్చిన అభ్యాసమును బోధించుచున్నాయి. మూడవది అపూర్వత్వము. గీతయందు జ్ఞానకర్మ సహితమగు భక్తి ఎక్కువగా ప్రతిపాదింపబడినది. కర్మ, భక్తి, జ్ఞానము ఇవి అనేకచోట్ల వివరించినను జ్ఞానకర్మలతో కూడిన భక్తికే ప్రాధాన్యత ఇవ్వబడినందున గీత అపూర్వత్వము వెల్లడింపబడినది. నాల్గవది ఫలము. భగవంతుని ఆజ్ఞను పాలించడమే ఫలము. పరమాత్మతో అర్జునుడు నా సందేహాలన్నీ తొలగినవి. కరిష్యే వచనం తవ అంటూ దేవుని ఆజ్ఞానుసారము భక్తుడు కార్యమొనర్చును. ఇచట భక్తియే కానవచ్చు చున్నది. ఐదవది అర్థవాదము. **'స్వల్పమప్యస్య'** అనుశ్లోకం ద్వారా ఈశ్వరార్పణముగ భక్తి పూర్వకముగ చేయబడు కర్మలేక శరణాగతి కొంచెమైనను గొప్ప సంసార భయము నుండి విముక్తిని కలుగజేయును. శ్రీకృష్ణుడు జనకాదులను ప్రస్తావిస్తూ భగవంతునకు సర్వసమర్పణము గావించి వారు కర్మలను చేశారని వివరించారు. ఇంక ఆరవది ఉపపత్తి. దీనినే యుక్తి అంటారు. **'మయ్యావేశ్యమనోయేమాం'** అను శ్లోకం ద్వారా భక్తిని గూర్చిన యుక్తి బాగుగ బోధింపబడినది. జ్ఞానమే గీతయందలి ప్రధానవిషయము. శోకము ఆత్మజ్ఞానమొకదానిచేతనే రహితము కాగలదు. జ్ఞానం వలన అజ్ఞానము తొలగును. చీకటి వలయం వెలుగు వలనేలయమగును గదా! ఆత్మవేత్తయే దుఃఖమును దాలగలడని ఉపనిషత్తులు బోధించుచున్నవి. గీత చివరలో భగవానుడు

శ్లో॥ అధ్యేష్యతేచయయిమం
ధర్మ్యం సంవాదమావయోః
జ్ఞానయజ్ఞేనతేనాహం
ఇష్టాస్యామితియేమతిః"॥ అంటూ ధర్మము నుండి తొలగనిదియు మన ఇరువురి సంభాషణా రూపమైనదియునగు ఈ గీతాశాస్త్రము నెవడు అధ్యయనము చేయునో అతడు జ్ఞానయజ్ఞముచే నన్ను పూజించినవాడగుచున్నాడు.

"జ్ఞానీత్వాత్మైవమేమతమ్" జ్ఞానికి నాకు బేధము లేదన్నాడు పరమాత్మ. జ్ఞానికి జ్ఞానమునకు గొప్ప విలువను ప్రసాదించారు. జ్ఞానమే శరణ్యము. దుఃఖరాహిత్యము. చిత్తమును శుద్ధమొనర్చి, ఆత్మవిచారణకు అనువగు వాతావరణమును జీవునకు కల్పించుచున్నవి. అంటూ

"శ్లో॥ తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకం
దదామి బుద్ధి సంయోగంతం-యేవమాముపయాన్తితే"

నిరంతరము ప్రీతితో ఎవరు నన్ను భజింతురో వారికి నేను బుద్ధియోగమునొసంగెదను. తద్వారా వారు నన్ను చేరుకొనగలరు. తన స్వరూపమును తాను తెలిసికొనుటయే మోక్షము. ఆ తెలిసికొను శక్తియే జ్ఞానము. అది అందరకునూ లభింపదు. భగవదనుగ్రహము గలవారికే లభించును. కర్మచే భక్తి-భక్తిచే జ్ఞానము-జ్ఞానముచే మోక్షము. ఇదియే గీతాసారము. పవిత్ర తాత్పర్యము.

- ఆర్. మూర్తి

చల్లదనాన్నిచ్చే సొరకాయ వంటలు

రుచి

సొరకాయకూర అంటే ముఖం నీరసంగా పెడతారు చాలా మంది. కాని ఇది ఈ వేసవికి చల్లదనాన్నిచ్చే కూరగాయ. దీన్ని మామూలు కూరగా తినడానికి ఇబ్బంది పడేవారికి దోసెలా, వివిధ రకాల కూరలుగా తయారు చేసి ఇవ్వొచ్చు. మరి అవెలా తయారుచేయాలో ఈవారం "రుచి"లో తెలుసుకుందామా!



సొరకాయ మసాలాకూర

కావలసినవి

లేత ఆనపకాయ-ఒకటి (గుండ్రటి కాయ అయితే శ్రేష్టం)
పచ్చికొబ్బరి-సగం చిప్ప,
పచ్చిమిర్చి-6
ఉల్లిపాయలు-2,
వెల్లుల్లి-10రెబ్బలు
అల్లం-5గ్రా.,
గసగసాలు-అరచెంచా,
ధనియాలు-అరచెంచా,
జీర-అరచెంచా, చింతపండు-10గ్రా,
కరివేపాకు-కొంచెం
తాలింపుగింజలు-అరచెంచా,
నూనె, నెయ్యి-తగినంత
ఉప్పు, పసుపు-తగినంత,
కొత్తిమీర-తగినంత

తయారుచేసే విధానం

తయారీకి రెండు గంటలు ముందుగా లేత ఆనపకాయ తీసుకుని శుభ్రమయిన దబ్బళంగానీ, మొనతేలిన అట్లకాడ గాని, లావుపాటి మొనతేలిన సూదులతో గాని ఆనపకాయని అన్నివైపులా దిగేలా బెజ్జాలు పొడవాలి. ఇలా పొడవటంతో సొరకాయ పూర్తిగా నుజ్జుగా అయిపోవాలి. అలా బెజ్జాలు పొడిచిన ఆనపకాయకి మొత్తం ఉప్పు, పసుపు కలిపి బెజ్జాలలో దిగేలా పూర్తిగా అన్నివైపులా పూయాలి. పలుచటి గుడ్డలో సొరకాయని చుట్టిపైన బరువు సమంగా ఉండేలా అమర్చాలి. ఇప్పుడు సొరకాయలోని నీరు పూర్తిగా బయటకు కారే వరకు అలా ఒక అరగంట ఉంచాలి. పూర్తిగా నీరు కారిపోయాక ఒక మోస్తరుగా కాని, కొంచెం పెద్దవిగా, వీలుని బట్టి ముక్కలు కోసు కోవాలి. ముక్కలో నీరు లేకుండా పిండుకోవాలి. పచ్చికొబ్బరి, ఉల్లిపాయలు, అల్లం వెల్లుల్లి, గసాలు, విడివిడిగా మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. చింతపండు నీళ్లల్లో నానవేసి గుజ్జుగా రసం తీసి ఉంచుకోవాలి. ధనియాలు, గసగసాలు, జీర బాణలిలో వేయించి గరంమసాలా మెత్తగా చేసుకోవాలి. బాండీలో నూనెపోసి పైన చెప్పిన ఆనపకాయముక్కలు కొంచెం కొంచెంగా వేస్తూ దోరగా వేయించి ప్రక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు మిగిలిపోయిన నూనెలో తగుమాత్రం నెయ్యివేసి ముందుగా ఉల్లిపాయలు దోరగా వేయించుకోవాలి. ఉల్లిపాయలు వేగాక వరుసగా అల్లం, వెల్లుల్లి, కొబ్బరి, కరివేపాకు వేసి కలుపుకుని ఉంచుకోవాలి. మరో బాండీ తీసుకుని అందులో కొంచెం నూనెవేసి తాలింపుగింజలు, పచ్చిమిరపకాయ ముక్కలు వేసి వేగాక వేయించి ఉంచిన ఆనపకాయముక్కలు, మసాలా వేసి కలిపి, దానికి చింతపండు గుజ్జు కూడా కలిపి, రుచికి సరిపడా ఉప్పు, కొంచెం గరం మసాలా కలిపి, చింతపండు వాసనపోయే వరకు సన్నని మంటమీద ఉడకనివ్వాలి. కూరలోని నూనె పైకి తేలగానే మంటమీద నుంచి దించాలి.

సొరకాయతో హవేజా

కావలసినవి

సొరకాయ-ఒకటి లేతది,
పచ్చిమిర్చి-ఒకటి చిన్న ముక్కలుగా కోసుకోవాలి
మిరియాలపొడి-ఒక చెంచా,
జీరపొడి-ఒక చెంచా
ధనియాలపొడి- ఒక చెంచా,
ఉప్పు-తగినంత,
నూనె-50గ్రా
కరివేపాకు-తగినంత,
కొత్తిమీర-సన్నగా తరిగినది తగినంత,
ఆవాలు-పావు చెంచా

తయారుచేసే విధానం

సొరకాయ చెక్కుతీసి సన్నగా కోసుకోవాలి. పొయ్యిమీద బాండీ పెట్టి నూనెపో యాలి. నూనె కాగాక తాలింపుగింజలు వేసి వెంటనే పచ్చిమిర్చి, సొరకాయ ముక్కలు కలిపి నూనెలో వేసి కొంచెం నీళ్లు జల్లి బాగా ఉడికించాలి. ముక్కలు బాగా ఉడికాక మరికొంచెం నీళ్లుపోసి గుజ్జుగా అయ్యేలా మళ్లీ ఉడికించాలి. ఇప్పుడు పైన చెప్పిన మిరియాలపొడి, జీరపొడి, ధనియాల పౌడర్, తగినంత ఉప్పువేసి బాగా వేగనివ్వాలి. కూర దింపబోయే ముందు కరివేపాకు వేసి కలియబెట్టి దింపేయాలి. హవేజా రెడీ. దీనిని పింగాణీ పాత్రలో పోసి పైన సన్నగా తరిగిన కొత్తిమీర, రెండు టమోటా ముక్కలు, ఉల్లిపాయ ముక్కలు చుట్టూ అమర్చి పుల్కాలతో తింటే బాగుంటుంది.

సొరకాయ దోసె

కావలసినవి

సొరకాయ -లేతది కాకపోయిన పరవాలేదు ఒకటి
బియ్యంపిండి-పావుకిలో (బియ్యం నానబెట్టి బాగా నానాక కాస్త ఆరబెట్టి, కొట్టిన పిండి శ్రేష్ఠం)
ఉప్పు-తగినంత, పసుపు-అరచెంచా, పచ్చికారం-అరచెంచా
పచ్చిమిర్చి-రెండు సన్నగా తరిగినవి, అల్లం-చిన్నముక్క(సన్నగా తరిగినది)
నూనె-100గ్రా, కరివేపాకు-రెండు రెమ్మలు

తయారుచేసే విధానం

ముందుగా బియ్యం పిండి రెడీ చేసుకోవాలి. అప్పటికప్పుడు దంచినది కాని, మరపట్టించుకున్నదయినా పరవాలేదు. సొరకాయ శుభ్రంగా కడిగి చెక్కు తీయకుండానే పెద్దపెద్ద ముక్కలుగా కోసుకోవాలి. ఎందు కొబ్బరికోరుతో తోలుతో సహా కోరుకోవాలి. కోరుకు చిటికెడు ఉప్పు కలుపుకోవాలి.

బియ్యం పిండిలో తరిగిన కోరు, పసుపు, కారం, పచ్చిమిర్చి ముక్కలు, అల్లం ముక్కలు, కరివేపాకు, తగినంత ఉప్పు కూడా కలిపి నీళ్లు పోసి అట్లపిండిలా జారుగా కలుపుకోవాలి. (మరీ పలచగా కాక, మరీ గట్టిగా కాకుండా ఉండాలన్న మాట) ఒక పది నిముషాలు నానితే చాలు. పొయ్యి మీద మందంగా వున్న అట్లపెనం పెట్టి కొద్దిగా నూనె రాసి దోసెలు పోయండి. కరకరలాడే సొరకాయ దోసెలు రెడీ. ఇవి వేడివేడిగానే బాగుంటాయి. వీటిని అల్లం పచ్చడితో తింటే రుచిగా ఉంటాయి. ❐

వార్తాఫలం

మేషం: హృదయానందం, వ్యాపారమందు ధనలాభాలను పొందుతారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. కుటుంబంలోని శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

వృషభం: విద్యాగోష్ఠి, వృత్తి యందు సంతోష లాభాలను పొందుతారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాత మిత్రుల నుండి శుభవార్తలు వింటారు. వస్తులాభం పొందుతారు. నూతనవిద్యలపై ఆసక్తి కలిగి ఉంటారు.

మిథునం: ఆరోగ్యలోపం, దూరదేశ ప్రయాణాలు చేస్తారు. సంఘసేవా కార్యక్రమాలలో ఉల్లాసంగా పాల్గొంటారు. ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు. నూతన విద్యలపై ఆస్తి కలిగి ఉంటారు.

కర్కాటకం: ధనలాభాలను పొందుతారు. శారీరక మానసిక సంతోషాలు. అనుకోని విధంగా ధన, వస్తు లాభాలు పొందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వాహన యోగం.

సింహం: శారీరక బాధలకు అవకాశం. వృత్తియందు బాధలు, రుణబాధలు వెంటాడుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. మిత్రుల నుండి శుభవార్తలు వింటారు.

కన్య: ద్రవ్యహాని, వ్యాపార రీత్యా ధనలాభాలను పొందుతారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. ఊహించని ఆహ్వానాలు అందుకుంటారు.

తుల: దేశాంతర ప్రయాణాలు చేస్తారు. బంధు సందర్శనాలు చేస్తారు. ఆర్థికలావాదేవీలలో నిదానం అవసరం. మిత్రుల ద్వారా విలువైన సమాచారం అందుకుంటారు. వాహన యోగం పొందుతారు.

వృశ్చికం: ఉద్యోగభంగం, సామాన్య సంతోషాలను అనుభవిస్తారు. వాహనాలు, స్థలాలు, గృహం కొనుగోలు యత్నాలు చేస్తారు. దైవదర్శనాలు చేసుకుంటారు. అనుకోని అతిథులను కలుసుకుంటారు.

ధనుస్సు: రుణాలతో సంచారం చేస్తారు. దూర ప్రయాణాలు చేస్తారు. సన్నిహితుల నుండి స్వల్ప ధనలాభం పొందుతారు. బంధుమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహనయోగం.

మకరం: కీర్తి భంగం, ప్రయాణాలలో ప్రమాదాలకు అవకాశం. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

కుంభం: చంచలత్వం, చికాకు, సామాన్య ధనలాభాలను పొందుతారు. పాతమిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. మనో ప్రశాంతత పొందుతారు.

మీనం: సంతోషాన్ని అనుభవిస్తారు. ధనలాభాలను పొందుతారు. కొత్త వస్తువులు, వాహనాలు, ఆభరణాలను కొనుగోలు చేస్తారు. వృత్తివ్యాపారాలు అనుకూలంగా సాగుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



టీజర్‌కు విశేష స్పందన

సుప్రీమ్ హీరో సాయి ధరమ్‌తేజ్, మెహ్రీన్ ఫిర్జాదా జంటగా బివిఎస్ రవి దర్శకత్వం వహిస్తున్న చిత్రం జవాన్. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు సమర్పణలో అరుణాచల్ క్రియేషన్స్ బ్యానర్‌పై కృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జవాన్ టీజర్‌ను చిత్ర బృందం రిలీజ్ చేసింది. టీజర్ అంచనాల్ని మించి ఉండడంతో అభిమానులు ఫుల్ హ్యాపీగా ఉన్నారు. జవాన్ టీజర్‌లో మాస్ కమర్షియల్ అంశాల్ని మేళవించడంతో పాటు కొంతమంది మనుషులు కలిస్తే కుటుంబం అవుతుంది. కొన్ని లక్షల కుటుంబాలు కలిస్తే దేశం అవుతుంది. దేశభక్తి అనేది కిరీటం కాదు. కృతజ్ఞతలంటూ దర్శకుడు బివిఎస్ రవి చెప్పిన వాయిస్ ఓవర్ ఆలోచనాత్మకంగా సందేశాత్మ కంగా ఉంది. సాయి ధరమ్ తేజ్‌ని కొత్తగా చూపించ బోతున్నాడని స్పష్టంగా అర్థమవుతోంది. సాయి ధరమ్ ఇప్పటి వరకు చేసిన కమర్షియల్ చిత్రాలు ఒక ఎత్తయితే జవాన్‌లో చేసిన క్యారెక్టర్ మరో ఎత్తు. టీజర్లో తమన్ రీ రికార్డింగ్, కెవివి గుహన్ సినిమాటోగ్రఫి హైలైట్‌గా కనిపిస్తోంది

తెలుగు విడుదలకు కలి రెడీ



ఓకే బంగారం సినిమాతో దుల్కర్ సల్మాన్, ఇటీవల విడుదలైన సెన్సేషనల్ హిట్ అయిన ఫిదాతో భానుమతిగా ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన సాయిపల్లవి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ తెలుగులో మహానటి సావిత్రి బయోపిక్‌లో నటిస్తున్నారు. సాయిపల్లవి ఎంసిఎ చిత్రంలో నటిస్తుంది. వీరిద్దరి కాంబినేషన్‌లో రూపొందిన సినిమా తెలుగులో విడుదల కానుంది. దుల్కర్ సల్మాన్, సాయిపల్లవి జంటగా నటించిన మలయాళ సూపర్‌హిట్ చిత్రం కలి. ఈ సినిమాను తెలుగు అనువాద హక్కులను ప్రముఖ సీడెడ్ డిస్ట్రిబ్యూటర్ డి.వి.కృష్ణస్వామి దక్కించుకున్నారు. ప్రస్తుతం తెలుగు అనువాదానికి సంబంధించిన డబ్బింగ్, మిక్సింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ ఆగస్టు 2న వారంలో ఈ సినిమా టైటిల్, లోగో విడుదల చేస్తారు. సెప్టెంబరులో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. పలు ఉత్తమ చిత్రాలకు సంగీతం అందించి జాతీయస్థాయిలో ఉత్తమ సంగీత దర్శకుడిగా అవార్డ్స్ అందుకున్న గోపీసుందర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి సెప్టెంబరు నెలలో సినిమాను తెలుగులో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి మాటలు: భాషా శ్రీ, సాహిత్యం: సురేంద్ర కృష్ణ, సంగీతం: గోపీసుందర్, సినిమాటోగ్రఫీ: గిరీష్ గంగాధరన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: దక్షిణ్ శ్రీనివాస్, కో ప్రొడ్యూసర్: వి.చంద్రశేఖర్, నిర్మాత: డి.వి.కృష్ణస్వామి, దర్శకత్వం: సమీర్ తాహిర్.





అందుకే సెట్స్‌కు కూడా వెళ్లలేదు

ఒకవైపు పెద్ద హీరోలతో సినిమాలు చేస్తూనే మరోవైపు సుకుమార్ రైటింగ్స్ పేరుతో నిర్మాణ సంస్థనుస్థాపించి చిన్న సినిమాల్ని రూపొందిస్తున్నారు దర్శకుడు సుకుమార్. తాజాగా ఆయన నిర్మించిన చిత్రం దర్శకుడు ఈ నెల 4న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఆయన సినిమా గురించి మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు మీకోసం...

సినిమా అవుట్ పుట్ ఎలా వచ్చింది?

సినిమా అవుట్ పుట్ చూశాను. చాలా బాగా వచ్చింఇ. ఈ మాట నిర్మాతగా చెప్పడంలేదు. ఒకప్రేక్షకుడిగా చెప్తున్నాను. సినిమా చూడాగానే ఎలా వచ్చిందో అర్థమైపోతుంది. అందుకే ఇంత కాన్ఫిడెంట్‌గా చెప్తున్నాను.

ఈ సినిమాలో మీ స్టైల్ ఉంటుందా?

ఇదసలు నా స్టైల్ సినిమా కాదు. అందుకే నాకు అంతగా నచ్చిందేమో. నటనలో హీరో మిమ్మల్నే ఫాలో అయ్యానని చెప్పారు. నిజమేనా? అంటే తనకు బాగా తెలిసిన దర్శకడిని, తన కళ్ళముందు ఎక్కువగా ఉన్న దర్శకుడ్ని నేనే. అందుకే నా బాడీ లాంగ్వేజ్‌ను రిఫరెన్స్‌గా తీసుకోనుండొచ్చు.

మొదట్లో అతన్ని హీరోగా వద్దన్నారట?

నేనంటే చిన్నప్పటి నుండి సినిమాలంటే ఇష్టంతో ఇక్కడికొచ్చాను. వాడు నన్ను చూసి ఇందులోకి వచ్చాడు. వాడు చదివింది ఎమ్మెస్సీ ఫిజిక్స్. తర్వాత పి.హెచ్.డి చేయిద్దామని అనుకున్నా. హరిప్రసాద్ జక్కా కథ చెప్పి అశోక్‌తో చేస్తానన్నాడు. వద్దన్నాను. కానీ అతను ఒప్పుకోలేదు. వర్క్ షాప్స్ పెట్టి చేయించాడు. కొన్ని షాట్స్ చూసి బాగానే చేస్తున్నాడని ఒకే అన్నా. ఈ సినిమాని స్టార్ హీరోతో చేసుండొచ్చు కదా? అది పూర్తిగా హరిప్రసాద్ నిర్ణయం.

ఎవరైనా మార్కెట్ ఉన్న స్టార్ హీరోతో చేసుంటే సినిమా రేంజ్ వేరేలా ఉండేది అతని యాక్టింగ్ ఎలా అనిపించింది?

కొన్ని ఉద్విగ్నమైన సన్నివేశాల్లో చాలా బాగా నటించాడు. అనుభవం ఉన్న నటుడిలా చేశాడు. కోపం అంటే నిజమైన కోపం, బాధంటే నిజమైన బాధ వంటి రియల్ ఎమోషన్స్ ఉన్నాయి. ఒక 70శాతం చాలా బాగా చేశాడు.

డైరెక్టర్‌గా అతనికి అవకాశమిస్తారా?

చేతిలో నైపుణ్యమున్నప్పుడు ఎలాగైనా బ్రతకొచ్చు. ఈ సినిమా హిట్ అయితే అతనికి రెండు అవకాశాలొస్తాయి. ఈ సినిమా రిజల్ట్ అతని భవిష్యత్తుని డిసైడ్ చేస్తుంది. అతని రైటింగ్ కూడా బాగుంటుంది కాబట్టి అతనే రాసుకుని సినిమా చేసుకోవచ్చు. నేనైతే అవకాశమిస్తానని ఎలాంటి మాటా ఇవ్వలేదు.

ఈ సినిమాకి ఎలాంటి బాధ్యతలు నిర్వర్తించారు?

కథ నాది కాదు కాబట్టి పెద్దగా బర్డెన్ ఫీలవలేదే. ఏదో అనుభవం కొద్ది చిన్న చిన్న సలహాలు ఇచ్చేవాడిని కానీ పెద్దగా ఇన్వాల్వ్ అయ్యేవాడిని కాను. ఇక ప్రొడక్షన్ విషయానికొస్తే ఎంతవరకు కావాలో అంతవరకే ఇన్వాల్వ్ అయ్యాను.

ఈ సినిమా సెట్స్‌కి ఒక్కసారి కూడా ఎవళ్ళలేదని విన్నాం. నిజమేనా?

అవును నిజమే. ఎందుకంటే ఒకే సెట్‌లో ఇద్దరు దర్శకులు ఉన్నప్పుడు వాళ్ళ వ్యూస్ చాలా తేడాగా ఉంటాయి. అంతేగాక నేను వెళితే అంతా సుకుమార్ డైరెక్ట్ చేశాడని అంటారు. అతను అంత కష్టపడి చేస్తున్నప్పుడు అలా అనడం సరికాదు కదా.

ఇందులో దర్శకుడంటే 20శాతం క్రియేటివిటీ 80శాతం మేనేజ్మెంట్ అన్నారు. పర్సనల్‌గా మీ ఫీలింగ్ ఏంటి?

కథ రాసేంత వరకు మన చేతిలో ఉంటుంది. ఆ తర్వాత వేరేవాళ్ళను ఒప్పించాలి. సెట్లలో 400మంది ఉంటారు. అందరూ డైరెక్టర్ చెప్పేది చేయడానికి సిద్ధంగా ఉంటారు. వాళ్లందరినీ నొప్పించకుండా సినిమా తీయాలి. అంటే 20శాతం ఎఫర్ట్‌తో 80శాతం మేనేజ్‌చేయాలి. 80శాతం ఎఫర్ట్‌తో 20శాతం క్రియేటివిటి చూపించాలి.

హీరోయిన్‌గా నటిస్తూ నిర్మించిన చిత్రం



ఓ ప్రముఖ ఛానెల్లో వెన్నెల అనే ప్రోగ్రాం ద్వారా బుల్లి తెర ప్రేక్షకులకి దగ్గరైన జయతి మొట్టమొదటిసారిగా హీరోయిన్‌గా నటిస్తూ నిర్మిస్తున్న చిత్రం లచ్చి. జె9 4షోస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా ఈ శ్వర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. హార్రర్ కామెడీలో వైవిధ్యాన్ని ఈ చిత్రం ద్వారా పరిచయం చేస్తున్నారు. షూటింగ్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం సెప్టెంబరు మొదటివారంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత, కథానాయిక జయతి మాట్లాడుతూ చాలా టివి ప్రోగ్రామ్స్ ప్రొడ్యూస్ చేసిన అనుభవంతో మొట్టమొదటిసారిగా సినిమా నిర్మాణం చేపట్టాను. అలాగే ఈ చిత్రం కథ నచ్చి నేను మెయిన్ లీడ్‌లో నటించాను. హార్రర్ కామెడీ చిత్రాలు చాలానే వచ్చాయి. కానీ లచ్చి చిత్రం కొత్త అనుభూతిని అందిస్తుంది. వైవిధ్యమైన కథ, కథనం ప్రేక్షకుల్ని థ్రిల్‌కు గురిచేస్తుంది. ఈ చిత్రం అంతా లచ్చి పాత్ర చుట్టూనే తిరుగుతుంది. అనేక మలుపులు ఆడియెన్స్‌ని ఎంటర్‌టైన్ చేస్తాయి. ప్రముఖ కమెడియన్స్ కడుపుబ్బా నవ్విస్తారు. అలాగే లెజెండ్ కెమెరామెన్ యం.వి.రఘు గారితో పనిచేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

ఇదేం దెయ్యం..వస్తోంది

ఏ.వి.రమణమూర్తి సమర్పణలో చిన్మయనంద ఫిల్మ్స్ పతాకంపై ఎస్.సరిత నిర్మిస్తోన్న చిత్రం ఇదేం దెయ్యం. శ్రీనాథ్ మాగంటి హీరోగా పరిచయం అవుతున్నాడు. సాక్షి కక్కర్, రచన స్మిత్, రుచి పాండే నాయికలు. రచ్చరవి, కిరాక్ ఆర్.పి కీలకపాత్రదారులు. వి.రవివర్మ దర్శకత్వం వహించగా, బాలు స్వామి సంగీతం అందించారు. అన్ని పనులు పూర్తిచేసుకుని ఈ నెల 4న సినిమా రిలీజ అవుతుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో చిత్ర యూనిట్ మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా చిత్ర హీరో మాగంటి శ్రీనాద్ మాట్లాడుతూ హాస్యానికి పెద్ద పీట వేస్తూ తెరకెక్కించిన



సినిమా ఇది. భయపడే సన్నివేశాలు కూడా అదేస్థాయిలో ఉంటాయి. సినిమా కోసం చాలా కష్టపడ్డాం. కానీ ఆ కష్టాలు థియేటర్‌కు వచ్చిన ఆడియెన్స్‌ను నవ్విస్తాయి. ముఖ్యంగా రచ్చ రవి, ఆర్‌పితో నా కాంబినేషన్ సీన్స్ బాగుంటాయి. సినిమా బాగా వచ్చింది. ఈ నెల 4న సినిమా రిలీజ్ అవుతుంది. తెలుగు ప్రేక్షకులతా మా చిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నాం అన్నారు. చిత్ర దర్శకుడు రవి వర్మ మాట్లాడుతూ రచ్చరవి, ఆర్.పి.శ్రీనాథ్‌ను దృష్టిలో పెట్టుకుని కథ రాసుకున్నా. నేను అనుకున్న దానికన్నా బాగా నటించారు. శ్రీనాథ్ కొత్త కుర్రాడైనా చక్కగా నటించాడు. కామెడీ హైలైట్‌గా ఉంటుంది. హారర్ సన్నివేశాలు ప్రేక్షకులను థ్రిల్‌కు గురిచేస్తాయి. సినిమా చూసిన వాళ్లంతా బాగా ఎంజాయ్ చేస్తారు అన్నారు. సంగీత దర్శకుడు బాలుస్వామి మాట్లాడుతూ మా దెయ్యాలు భయపడుతూనే నవ్విస్తాయి. అవే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా ఉంటాయని అన్నారు.

జయజానకి నాయక గీతాలు



బోయపాటి శ్రీను దర్శకత్వంలో యువ కథానాయకుడు బెల్లంకొండ సాయిశ్రీనివాస్ హీరోగా ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మిరాయల రవీందర్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం జయజానకి నాయక. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ సినిమా ఆడియో విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. వి.వి.వినాయక్, బోయపాటి శ్రీను, జగపతి బాబు, మిర్యాల రవీందర్‌రెడ్డి, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, రకుల్‌ప్రీత్‌సింగ్, శరత్‌కుమార్, వాణీ విశ్వనాథ్, రైటర్ రత్నం, సినిమాటోగ్రాఫర్ రిషి పంజాబీ దేవిశ్రీప్రసాద్, సాహిసురేష్, ప్రేమరక్షిత్, కోటగిరి వెంకటేశ్వరరావు, తరున్ అరోరా తదితరులు పాల్గొన్నారు. బిగ్‌సిడిని, ఆడియో సిడిలను వి.వి.వినాయక్ విడుదల చేశారు. తొలి ఆడియో సిడిని బోయపాటి శ్రీను అందుకున్నారు. జగపతిబాబు మాట్లాడుతూ సినిమాలో నటించే వారికి ప్రతిరోజు బోయపాటి ఓ హెడ్ మాస్టార్‌లా ఏ టాస్క్ చేయాలో చెప్పేవారు. తన కెరీర్‌లో ఇది మరో లెజెండ్ అవుతుంది. డిఫరెంట్ స్క్రిప్ట్. చాలా బాగా హ్యాండిల్ చేశాడు. హ్యాట్సాఫ్ టు శ్రీను అన్నారు. రకుల్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ జానకి పాత్రను నాకు ఇచ్చిన బోయపాటి గారికి థాంక్స్. చాలా కొత్తగా ఉంటుంది. మంచి ఎమోషన్స్ ఉండే క్యారెక్టర్. నాపై నమ్మకం పెట్టారు. సరైనోడు తర్వాత జయజానకి నాయకలో బోయపాటిగారితో పనిచేసే అవకాశం వచ్చిది. బెల్లంకొండ శ్రీనివాస్ చాలా హార్డ్ వర్క్ చేశాడు. తనకు కెరీర్ చేంజింగ్ మూవీ అవుతుంది అన్నారు. నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మన తెలుగు చిత్రసీమలో స్టార్స్‌కు ఎంతవిలువ ఉంటుందో, స్టార్ టెక్నిషియన్స్‌కు కూడా అంతే విలువ ఉంటుంది. అదే నమ్మకంతో బోయపాటి శ్రీనుగారి సినిమా అనగానే, స్టార్‌తో సినిమాను ఎలా చేశారో అలాగే చేశారు. ఆయన ఆలోచనలు ఎంతో గొప్పగా ఉంటాయి. బోయపాటిగారి సినిమాలో ఎంత బడ్జెట్ పెట్టినా తక్కువే. అంతకు పదిరెట్లు రెవెన్యూ మనకు వస్తుంది. నా నమ్మకంపై నమ్మకంతో డిస్ట్రిబ్యూటర్స్ అందరూ సినిమాను విడుదల చేయడానికి రెడీ అయ్యారు అన్నారు. వి.వి.వినాయక్ మాట్లాడుతూ బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌ను పరిచయం చేసిన దర్శకుడిగా తన సినిమాంటే నాకు ఓ ఎగ్జయిట్‌మెంట్ ఉంటుంది. ఏ షాట్ చూసినా తన చాలా బాగా చేశాడనిపిస్తుంది. నువ్వు ఏడిస్తే వీణ్ణి చంపేస్తా అనే డైలాగ్‌ను ఈ సినిమాలో ఎంతబాగా చెప్పాడు. మెచ్యూర్డ్‌గా నటించాడు. ట్రైలర్ అదిరిపోయింది అన్నారు. దేవిశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ జయ జానకి నాయక సినిమా టైటిల్ వినగానే నేను లవ్‌లో పడిపోయాను. అంత మంచి టైటిల్ పెట్టారు బోయపాటిగారు. ఆయనతో నేను చేస్తున్న నాలుగో సినిమా ఇది. ఆయన సినిమాలో యాక్షన్ లవ్ సెంటిమెంట్ అన్నీ ఎలిమెంట్స్ సమానంగా ఉంటాయి. బోయపాటిగారి సినిమాలో ఈ సినిమా డిఫరెంట్‌గా అనిపిస్తుంది. ఓ మంచి సినిమాలో పార్ట్ అయినందుకు బోయపాటి గారికి థాంక్స్ అన్నారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ మరో పదిరోజుల్లో సినిమా కూడా ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఇంతమంచి సినిమా చేయడానికి కారణం బోయపాటి గారే. నా స్వంత అన్నయ్యలా నాకు సపోర్ట్ చేశారు. నా కెరీర్ ప్రారంభంలో బోయపాటి వంటి డైరెక్టర్ ఇచ్చిన సపోర్ట్ మరచిపోలేను. ఆయనకు రుణపడి ఉంటానని అన్నారు.

ఐఫోన్‌తో చిత్రీకరించిన లవర్స్ క్లబ్ ట్రైలర్

ప్రవీణ్ గాలిపల్లి సమర్పణలో, భరత్ అవ్వారి నిర్మాతగా ధృవ శేఖర్ దర్శకత్వంలో అనిష్‌చంద్ర, పావని, ఆర్యన్. పూర్ణిలు జంటగా మొట్టమొదటి సారిగా ఎమోషనల్ లవ్‌స్టోరీగా తెరకెక్కిన చిత్రం లవర్స్‌క్లబ్. ఈ చిత్రాన్ని ప్లాన్‌బి. ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు శ్రేయ ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్‌పై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం యొక్క టీజర్, స్టిల్స్ ఇప్పటికే టాక్ ఆఫ్ ద యూత్ కాగా, ఇప్పుడు ట్రైలర్‌ని విడుదల చేశాము. పక్కా యూత్‌ఫుల్ ఎమోషనల్ లవ్‌స్టోరీగా యువతని ఆకట్టుకుంటుంది. ఇప్పటకే అన్ని కార్య క్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 25న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సంధ్భంగా నిర్మాత భరత్ అవ్వారి మాట్లాడుతూ 2017లో పెద్ద చిత్రాలు ఏరేంజిలో సూపర్‌హిట్స్ అయ్యాయో చిన్న చిత్రాలు అదే రేంజి విజయాలు సాధించాయి. కంటెంట్ ఈజ్ కింగ్ అని ఆడియెన్స్ ప్రూవ్ చేశారు. చిన్న చిత్రాలు మనుగడకి మార్గం చేశారు. అదే



ధైర్యంతో మా లవర్స్ క్లబ్‌ని విడుదల చేస్తున్నామన్నారు. దర్శకుడు ధృవ శేఖర్ మాట్లాడుతూ లవర్స్‌కి అండగా నిలబడే ఒక యువకుడి జీవితంలో కొన్ని అనుకోని సమస్యలు వస్తే వాటిని ఎలా ఎదుర్కొన్నాడన్నదే ఈ చిత్ర కథాంశం. ఇంతవరకు ఎవరు తీయని విధంగా ఈ టెక్నాలజీతో మేము తీశాం. ఈ టెక్నిక్ ఇండస్ట్రీ వాళ్లని, యూత్‌ని ఆకట్టుకుంటుందని నమ్ముతున్నాం అన్నారు.

ఆసియాలో రెండో కుబేరుడు 'రిల్ అంబానీ'



న్యూఢిల్లీ,ఆగస్టు 1: రిలయన్స్‌గ్రూపు అధినేత ముఖేష్ అంబానీ ఆసియాలోనే సంపన్న వ్యక్తుల్లో అగ్రస్థానంలో నిలిచారు. తన స్థిరాస్తులకు అదనంగా 77వేల కోట్లు జోడించుకోగలిగినట్లు బ్లూంబర్గ్ బిలియనీర్స్ సూచి స్పష్టంచేసింది. ఆసియారెండోసంపన్న వ్యక్తిగా నిలిచిన లీకాషింగ్‌నుముఖేష్ అంబానీ అధిగమించారు. ఇన్వెస్టర్లు ఆయన కృషికి తగ్గట్లుగానే పెట్టుబడులు కుమ్మరించారు. చౌక ధరల డేటా లోడెడ్‌ఫోన్లను తెస్తున్నట్లు ప్రకటించిన వెంటనే ఇన్వెస్టర్లు ఆయన సంస్థల్లో పెట్టుబడులకు ముందుకువచ్చారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ 12.1 బిలియన్ డాలర్ల సంపదను అదనంగా సాధించారు. ఈ ఏడాదిలో రిలయన్స్ జియో ఫోన్ల ప్రకటనతోనే సాధ్యం అయిందని అంచనా. రిఫైనింగ్ నుంచి టెలికాం వరకూ విస్తరించిన ఈ కంపెనీ రికార్డుస్థాయికి పెరిగింది. మొట్టమొదటిసారిగా రూ.1500 రూపాయల ఫోన్‌ను విడుదలచేస్తోంది. అంబానీ 4జి మొబైల్ నెట్‌వర్క్‌ను ఇండియా ప్రధానభూభాగానికి పరిచయం చేస్తున్నారు. అయితే కంపెనీ రుణభారం కూడా 15ఏళ్ల గరిష్టస్థాయికి పెరిగింది. ఆసియా దేశాల్లో ఆలిబాబా ఇ-కామర్స్ దిగ్గజం ఛైర్మన్ జాక్‌మా సంపద 45 బిలియన్ డాలర్లుగా ఉంటే రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ సంపద 35 బిలిన్ డాలర్లుగా ఉంది. అలాగే లీకాషింగ్ సంపద 25 బిలియన్‌డాలర్లుగా ఉన్నట్లు అంచనా. టెలికాం బిజినెస్ పరంగా అంబానీ ఏడేళ్ల కఠోరశ్రమ కనీసం రెండు లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చింది. అయితే గ్రూప్ మొత్తం రుణభారం 2012 మార్చి నుంచి చూస్తే మూడురెట్లు పెరిగింది. ప్రపంచంలోనే అతిపెద్ద మొబైల్‌ఫోన్ మార్కెట్‌గా నిలిచిన భారత్‌లో జియోఫోన్‌తో రిలయన్స్ రాబడులు మరింతగా పెరుగుతాయని అంచనా. టెలికాం తోపాటు రిలయన్స్‌కు పెట్రో కెమికల్స్ యూనిట్, రిటైల్, మీడియా, విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో పెట్టుబడులున్నాయి. స్థానికబ్రోకరేజి సంస్థ కోటక్ సెక్యూరిటీస్ విశ్లేషిస్తూ గత నెల 23వ తేదీ రిలయన్స్‌స్టాక్‌ను తగ్గించింది. ఎక్కువ మూలధన వ్యయం ఉన్నందున రుణభారం పెరుగుతుందని అంచనావేసింది. ముంబై కేంద్రంగా ఉన్న విశ్లేషకులు తరుణ్ లఖోటియా, అక్షయ్‌భోర్‌లు కూడా ఇదే వ్యాఖ్యలు చేసారు. అయితే సెన్సెక్స్‌లో రిలయన్స్ గడచిన ఏడేళ్లుగా ర్యాలీతీస్తూనే ఉంది. కంపెనీ నిర్వహణ లాభం, రుణభారం నిష్పత్తి ఐదేళ్లలోనే మూడురెట్లు పెరిగింది. 2002 తర్వాత ఇదే గరిష్టస్థాయిగా బ్లూంబర్గ్ అంచనావేసింది. కంపెనీ నిర్వహణ లాభాన్ని ఎబిడిటాగా అంచనావేస్తారు. పన్నులచెల్లింపులకు ముందు రుణాలపై వడ్డీలు, తరుగుదల వంటివాటిని కలుపుకుని ఈ లాభాన్ని తీస్తారు. రిలయన్స్ ఆస్తుల్లో జియో ఒక ఆభరణం వంటిదని అంబాని తన సర్వసభ్యసమావేశంలో పేర్కొన్నారు. కంపెనీ షేర్లు కూడా 49శాతంవరకూ ఈ ఏడాది పెరిగి 1615.20 రూపాయలకు చేరాయి. 12నెలల లక్ష్యంగా 1619.20కు చేరినట్లు అంచనా. ఐడిబిఐ కేపిటల్ మార్కెట్ సేవలసంస్థ గతనెలలోనే రిల్‌షేర్లకు కొనుగోలు రేటింగ్ ఇచ్చింది. మాక్వారీరీసెర్చి రిలయన్స్‌ను అండర్‌ఫెర్మార్మ్‌కాల్ ఇచ్చింది. రిలయన్స్‌జియో ఇన్ఫోకామ్ తన కొత్త బిజినెస్‌ను ప్రారంభించినప్పటి నుంచి తరుగుదల, అమార్టిటైజేషన్ ఛార్జీల్లో తగ్గింది. అయితే ఈప్రభావం మార్చి 2021వరకూ ఉంటుంది. మాక్వారీ రీసెర్చి అనలిస్టు ఆదిత్యసురేష్ తన జూలై 25వ నివేదికలో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ కంపెనీ వీటిని తట్టుకుని నిలబడుతుందని పేర్కొన్నారు. అంబానీ 2.2 లక్షలకోట్ల సంపదను సాధించారు. బ్లూంబర్గ్ బిలియనీర్స్‌సూచీలో 29వ స్థానంనుంచి 19వస్థానానికి పెరిగారు. టెలికమ్యూనికేషన్స్, రిటైల్, ఒడరేవులు రంగంలో ప్రసిద్ధిచెందిన చైనా లీకాషింగ్‌ను అధిగమించి రెండోస్థానానికి వచ్చారు. జియో కేవలం తొమ్మిదినెలల కాలంలోనే 11.73 కోట్ల మంది చందాదారులనుసాధించింది. ఫిబ్రవరిలో ధరలను వసూలుచేసింది. రిలయన్స్ షేర్లలో 50శాతం పెరుగుదలకు ఇదేకారణంఅయింది. 4జి ఫోన్‌ను కూడా గతనెలలోనే ప్రకటించింది. 22 ప్రాంతీయ భాషలను సపోర్టుచేస్తూ అతితక్కువ వ్యవధిలోనే విడుదలచేస్తామని ప్రకటించారు. ఇక రిఫైనింగ్ పెట్రోకెమికల్స్ రిలయన్స్‌కు మంచి ఫలితాలిచ్చాయి. సింగపూర్ కేంద్రంగా ఉన్న ఆర్థికవేత్త విశాల్‌కలకర్ణి మాట్లాడుతూ నిర్వహణలాభాలు 50శాతానికిపైగా పెరుగుతాయని అంచనా. 2019 మార్చినాటికి జియో కూడా నిర్వహణలాభం 6400 కోట్లవరకూ తెస్తుందని ఆపై సంవత్సరానికి మూడురెట్లు పెరుగుతుందని అంచనావేసారు. ఎస్‌అండ్‌పి రిలయన్స్ షేర్లకు ట్రిపుల్‌బి రేటింగ్ ఇచ్చింది. సావరిన్‌పరంగా ట్రిపుల్‌బి రేటింగ్ రావడంతో గిట్టుబాటురేట్లకు నగదును సమీకరించుకునే అవకాశం కలిగింది. అయితే కంపెనీకి 70-80శాతం నిర్వహణ మార్జిన్ రిఫైనింగ్ పెట్రోకెమికల్స్ నుంచే వస్తుంది. రిలయన్స్ రిటైల్ దుస్తులనుంచి ఎలక్ట్రానిక్స్ కూరగాయలు మొత్తం విక్రయిస్తోంది. గ్రూప్ లాభాల్లో రెండుశాతం కంటే తక్కువ వాటాతోఉంది. రిఫైనింగ్ పెట్రోకెమికల్స్ నుంచే ఎక్కువ జోడింపు ఉన్నప్పటికీ నగదు నిల్వలు గత ఐదేళ్లలో ఏడుశాతం తగ్గాయి. అయితే తాజాగా కంపెనీకి 12బిలియన్ డాలర్లు అంటే 77వేల కోట్లు వచ్చేమూడేళ్లలోరుణం పెరుగుతుందని అంచనా. తిరిగిచెల్లింపులు లేదా రీఫైనాన్సింగ్ వంటివే ఈ వ్యాపారాలకు కీలకం అవుతాయని ఇన్వెస్టర్ల అంచేనా. గ్రూప్‌నికరలాభాలను గత ఏడాది 4.7 బిలియన్ డాలర్లు సాధించేందుకు ఇవే దోహదంచేసాయి. విద్యుత్, మెటీరియల్స్ బిజినెస్‌పరంగాలక్షకోట్ల నిర్వహణ మార్జిన్‌తో ఉన్నాయని ముఖేష్ గత జూలైలోనే వెల్లడించారు. దీనివల్ల రుణం చెల్లించేందుకు ఎక్కువ ఆస్కారం ఉందని, 2019 మార్చినాటికి సానుకూలంగా ఉంటుందని మోర్గాన్ స్టాన్లీ నివేదిక ఉటంకించింది. 55వేల కోట్లవరకూ పెట్టుబడులు వస్తున్నందున రుణగణాంకాలు వచ్చే రెండుమూడేళ్లలో కొంతపెరుగుతాయని అంచనా. అయితే అంబానీ వచ్చే రెండు, మూడేళ్లలో గరిష్ఠస్థాయిలో రుణభారం తగ్గించేందుకుకృషిచేస్తారని జియో పూర్తిస్థాయికి వచ్చేసరికి రిలయన్స్‌గ్రూప్ మరింత జోరందుకుంటుందని అంచనా.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
టెక్‌మహీంద్ర	402.80	4.56
ఇక్రా	3958.00	1.40
ప్రెస్టీజ్	272.00	1.34
మదర్‌సన్‌సుమి	329.05	1.25
కోల్‌ఇండియా	252.20	1.22
గ్రాసిమ్	1098.55	2.78
టాటాపవర్	82.75	1.10
ఐటిసి	287.75	0.91
డాక్టర్‌రెడ్డీస్	2426.75	1.73
జిందాల్‌స్టీల్	154.75	0.81
గ్లెన్‌మార్క్	701.30	0.56

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

లూపిన్	1018.00	-1.36
ఏసియన్‌పెయింట్స్	1148.10	-0.98
బయోకాన్	376.85	-1.98
అంబుజాసిమెంట్స్	261.05	-0.84
సెంట్రల్‌బ్యాంకు	89.50	-0.83
ఆర్‌కామ్	25.80	-1.71
ఎంఎంటిసి	60.55	-0.90
జిఎస్‌పిఎల్	190.40	-1.83
గెయిల్‌ఇండియా	373.20	-0.93
హావెల్స్	467.35	-1.06
ఒఎన్‌జిసి	167.30	-1.21

రివ్వున పైకెగసిన సెన్సెక్స్, నిఫ్టీ!

స్టాక్ మార్కెట్లకు మరోసారి లాభాలు

ముంబయి, ఆగస్టు 1: సెన్సెక్స్ నిఫ్టీ రెండు సూచీలు కూడా మరోసారి గరిష్ఠస్థాయిని నమోదుచేసాయి. ఆటోమొబైల్ సంస్థలు ఐషర్‌మోటార్స్ వంటివి నెలవారీ విక్రయాలు వెల్లడించడం, కేంద్ర బ్యాంక్ పాలసీ సమావేశం ప్రారంభంకావడం ఇందుకుకీలకమని తేలింది. ఎన్‌ఎస్‌ఇసూచి 35.77పాయింట్లుపెరిగి 10,114.65 పాయింట్లకు చేరితే బిఎస్‌ఇ సూచి 60.23 పాయింట్లు పెరిగి 32,575.17 పాయింట్లకు చేరింది. రెండుసూచీలు కూడా ఈవారంలో గరిష్ఠంగానే పెరిగాయి. ముందు స్వల్పంగా తగ్గినా ఆ తర్వాత పెరిగాయి. ఉత్పత్తిరంగసూచి జూలైలో 2009 ఫిబ్రవరినాటి కనిష్ఠస్థాయికి చేరింది. ప్రధానిమోడీ కొత్త పన్నులవిధానం ఉత్పత్తి రంగాన్ని దెబ్బతీసింది. బిఎస్‌ఇ విభాగ సూచీల్లో ఆటోసూచి ఎక్కువ పెరిగి 1.57 శాతం పెరిగింది. మెటల్1.02శాతం, ఇన్‌ఫ్రా 0.48శాతం, చమురుగ్యాస్ 0.36శాతం పెరిగాయి. విద్యుత్ 0.08శాతం, ప్రభుత్వ రంగసంస్థల సూచి 0.07శాతం చొప్పున పెరిగాయి. సెన్సెక్స్‌లో టాప్ ఐదు సంస్థల పరంగా హీరోమోటోకార్ప్ 2.05శాతం, మారుతి 1.96శాతం, విప్రో 1.82శాతం, మహీంద్ర 1.77శాతం, హిందూస్థాన్‌యూనిలీవర్ 1.73శాతం, లాభపడ్డాయి. లూపిన్ 1.36 శాతం, ఒఎన్‌జిసి 1.21శాతం, ఎస్‌బిఐ 1.2శాతం, ఏసియన్ పెయింట్స్ 0.98శాతం, కోటక్‌బ్యాంకు 0.67శాతం చొప్పున డీలపడ్డాయి. ఇన్వెస్టర్లు బ్యాంకింగ్ రంగంలో కొంత లాభాల స్వీకరణపై ఆసక్తి చూపించారు. బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరాబ్యాంకులు ఒకటిశాతం క్షీణించాయి. ఎస్‌బిఐ కూడా ఒకటి శాతం దిగజారింది. ఎస్‌బిఐ డిపాజిటురేట్లు తగ్గించినా ఇన్వెస్టర్లకు రుచించలేదు. ఆర్‌బిఐ వడ్డీరేట్లను 25బేసిస్ పాయింట్లు తగ్గిస్తుందన్న అంచనాలు ఎక్కువగా బ్యాంకింగ్ రంగంలో అలుముకున్నాయి. నిఫ్టీ ఆటోసూచి 1.2శాతం పెరిగింది. ఆటో



తయారీదారులు తన ఉత్పత్తిని పెంచుకున్నాయి. జిఎస్‌టి అమలుకుముందే తమ వద్ద ఉన్న నిల్వలను బైటికి పంపించేశాయి. డీలర్లకు మరిన్ని వాహానాలను పంపిణీచేయడం వల్ల కొంతమేర స్టాక్‌ను వదిలించుకోగలిగినట్లు ఫిన్‌క్వెస్ట్ సెక్యూరిటీస్ మహంతేష్ మారిలింగా వెల్లడించారు. మారుతిసుజుకి 2.2శాతంపెరిగింది. 21శాతం జూలై నెల అమ్మకాలుపెరిగాయి. ప్రారంభంలో నిఫ్టీ 23.95 పాయింట్లు ర్యాలీతీసి 10,101.05 పాయింట్లకు చేరింది. ఇంట్రాడేలో అంతకుముందు 10,085.90పాయింట్ల రికార్డును సైతం దాటింది. 30షేర్ సెన్సెక్స్ కూడా 100.51 పాయింట్లకు పెరిగి 32,615.45 పాయింట్లకు చేరింది. అంతకుముందు కూడా 205.06 పాయింట్లు పెరిగి ఆల్‌టైమ్ రికార్డు 32,514.94 పాయింట్లను సాధించింది. ఆసియా మార్కెట్ల పరంగాచూస్తే మంగళవారం కొంతపెరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్థిక గణాంకాలపై ఇన్వెస్టర్లు ఒక అంచనాకు రావడంతో అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థ సానుకూలంగా ఉందని, ద్రవ్యోల్బణం అనుకున్నస్థాయికి కట్టడి అవుతుందన్న అంచనాలే ఉన్నాయి. మోర్గాన్ స్టేన్లీ కేపిటల్ ఇంటర్నేషనల్ ఆసియా పసిఫిక్‌షేర్లు జపాన్ బైట ప్రాంతంలో 0.5శాతం పెరిగాయి. టోక్యోనిక్కీ మాత్రం 0.2శాతం పెరిగింది. డౌజోన్స్ పారిశ్రామిక సగటు బోయింగ్‌తో కొంతపెరిగింది. ఫేస్‌బుక్, ఆల్ఫాబెట్ కంపెనీల్లో అమ్మకాల ఒత్తిడి పెరిగింది. టెక్ కంపెనీలు ఎస్‌అండ్‌పి 500, నాస్‌డాక్ సూచీలను ఒత్తిడికి గురిచేసాయి. ఎస్‌అండ్‌పి 500 ఐటి సూచీ 0.53శాతం దిగజారితే ఫేస్‌బుక్ 1.86శాతం, ఆల్ఫాబెట్ 1.34శాతం దిగజారాయి.

మందగించిన ఉత్పత్తిరంగం

వడ్డీరేట్ల తగ్గింపు అనివార్యం

బెంగళూరు, ఆగస్టు 1: ఫ్యాక్టరీ కార్యకలాపాలు జూలై నెలలో కొంతమేర మందగించాయి. నిక్కీ,ఐహెచ్‌ఎస్ మార్కెట్ ఉత్పత్తి పిఎంఐ సూచీని పరిశీలిస్తే అంతకుముందు జూన్‌లో 50.9 పాయింట్లు ఉన్న సూచి 47.9పాయింట్లకు జూలైలో దిగజారింది. 50 పాయింట్లుదాటితే వృద్ధిదిశగా ఉన్నట్లు ఆర్థికవేత్తలు పరిగణిస్తారు. డిసెంబరు నుంచి కొంతమేర ఉత్పత్తిరంగం కుదలేవుతూనే ఉంది. అలాగే 2009 ఫిబ్రవరి నుంచి మందగమనంతోనే సాగుతున్నది. జులైలో 50.8 పాయింట్లు ఉన్నట్లు తేలింది. 2008 నవంబరునుంచి క్షీణిస్తోంది. లేమాన్‌బ్రదర్స్ ఆర్థికసంక్షోభంతో అంతర్జాతీయంగా ఆర్థిక మాంద్యం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఉత్పత్తి ఉపసూచి కూడా 46.3 పాయింట్లకు తగ్గింది. జూన్‌నెలలో 51.7 పాయింట్ల నుంచి క్షీణించిందని అంచనా. అన్నికీలక ఉపసూచీల్లో కూడా తగ్గుదలే కనిపించింది. కొత్త ఆర్డర్లు కొనుగోలు కార్యకలాపాలు, ఉపాధిపరంగా కూడా క్షీణించినట్లు నిక్కీ పిఎంఐ సూచి వెల్లడించింది. జిఎస్‌టి అమలు కారణంగా భారత ఉత్పత్తిరంగంపై భారంమోపిందని ఐహెచ్‌ఎస్ ఆర్థికవేత్త పాల్లియాన్నా డిలీమా వెల్లడించారు. కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి కూడా మొదటిసారిగా తగ్గిందని, పెద్దనోట్లరద్దు తర్వాత మరోసారి దిగువకు చేరిందని డీల్లీమా వెల్లడించారు. జూలై నెలలో ఉత్పత్తిదారుల్లో కొత్త పన్ను వ్యవస్థపై స్పష్టత లేకపోవడం వల్ల కూడా కొంత దెబ్బతిన్నదని ఫ్యాక్టరీలుతమ ఉత్పత్తుల ధరలు తగ్గించినా స్పష్టతలేనికారణంగా ఉత్పత్తిరంగం దెబ్బతిన్నట్లు నిక్కీ పిఎంఐ ఆర్థికవేత్త వెల్లడించారు. ముడివనరులు ధరలు పెరిగినా సంస్థలు తమతమ ధరలను తగ్గించి నీరసించిన డిమాండ్‌ను పునరుద్ధరించే ప్రయత్నాలుచేసాయి. రిటైల్ ద్రవ్యోల్బణం



ఐదేళ్ల కనిష్టస్థాయికి జూన్‌నెలలో వచ్చింది. వచ్చే నెలల్లో కూడా ఇదేతీరు ఉంటుందని అంచనా. బుధవారం జరిగే సమీక్షలో రిజర్వుబ్యాంకు తన వడ్డీరేట్లను తగ్గిస్తుందని అంచనా. డిమాండ్ ధోరణులు నీరసించడం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, ఫ్యాక్టరీ గేట్ ఛార్జీల డిస్కౌంట్లు వంటివి ఈ నెలలో నిర్వహించే మానిటరీ పాలసీ సమీక్షలో వడ్డీరేట్లు తగ్గించేందుకు దోహదం చేస్తాయని అంచనా.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	67
డ్రెస్డ్	(Dressed)	81
విత్ స్కిన్	(with skin)	113
స్కిన్‌లెస్	(Skinless)	134

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (2 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	310	Hyderabad
(రిటైల్ ధర రూ.3.70		(Retail Price Rs.3.70)
విజయవాడ	308	Vijayawada
గోదావరి	308	Godavari
విశాఖపట్నం	318	Visakha
వరంగల్	312	Warangal
చిత్తూరు	365	Chittoor
చెన్నై	372	Chennai
ముంబయి	360	Mumbai
న్యూఢిల్లీ	297	New Delhi
కోల్‌కతా	338	Kolkata
బెంగళూరు	360	Bangalore
నమక్కల్	360	Namakkal

బులియన్ ధరలు

	1 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29170	29170
22 క్యారెట్లు (10గ్రా)99.5	27290	27290
వెండి .999 (కేజి)	41252	41252
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29160	29160
22 క్యారెట్లు (10గ్రా)99.5	27280	27280
వెండి .999 (కేజి)	41239	41239
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29180	29180
22 క్యారెట్లు	27300	27300
వెండి బార్ (కేజి)	41266	41266
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29210	29210
22 క్యారెట్లు (10గ్రా)	27330	27330
వెండి (కేజి)	41258	41258
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29180	29180
22 క్యారెట్లు (10గ్రా)99.5	27300	27300
వెండి .999 (కేజి)	41252	41252
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29180	29180
22 క్యారెట్లు	27300	27300
వెండి బార్ (కేజి)	40658	40658

గ్లాండ్‌ఫార్మా టేకోవర్‌పై భారత్ అభ్యంతరం!

న్యూఢిల్లీ,ఆగస్టు 1: భారత్‌కు చెందిన గ్లాండ్‌ఫార్మాను 1.3బిలియన్ డాలర్లకు చైనాలోని షాంఘైఫోసెన్ ఫార్మాగ్రూప్ కొను గోలు చేయడం పట్ల భారత్ అభ్యంతరాలు వ్యక్తంచేసింది. సిసిఐ ఆమోదం పొందిన ఈ డీల్‌కు భారత్ విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహక మండలి అనుమతులు ఉన్నాయి. ప్రభుత్వం పెట్టుబడులమండలిని రద్దుచేసిన సంగతి తెలిసిందే. చైనా అధికార యంత్రాంగం ఇంజక్షన్ల తయారీ సంస్థ గ్లాండ్‌ఫార్మాను టేకోవర్‌చేసేందుకు అనుమతులు మంజూరు చేసాయి. అయితే భారత్‌లోని ఆర్థికవ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం పొందాలిన ఉందని షాంఘై ఫోసన్ వెల్లడించింది. ఈ డీల్ ఆమోదం పొందితే భారత్‌పరంగా చైనా ఇటీవలికాలంలో చేసిన అతిపెద్ద డీల్‌గా నమోదవుతుంది. అయితే ఆమోదం పొందే గడువు సెప్టెంబరు 26 వరకూ పొడిగించింది. షాంఘై ఫోసన్ ఛైర్మన్ చెన్‌కియు మాట్లాడుతూ భారత్ గ్లాండ్‌ఫార్మా కొనుగోలుకు సంబంధించిన నిర్ణయం తెలియజేయలేదని వెల్లడించారు.

డీల్ నిలిచిపోయినా ఫ్లిప్‌కార్ట్‌లో పెట్టుబడులు!

ముంబయి, ఆగస్టు 1: స్నాప్‌డీల్-ఫ్లిప్‌కార్ట్‌ల మధ్య డీల్ నిలిచిపోయినప్పటికీ జపాన్‌కు చెందిన ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు సాఫ్ట్‌బ్యాంకు ఫ్లిప్‌కార్ట్‌లో పెట్టుబడులు పెడుతోంది. తన విజన్‌ఫండ్ ద్వారా ఫ్లిప్‌కార్ట్‌లో పెట్టుబడులు పెడుతోంది. సాఫ్ట్‌బ్యాంకు భారతీయ ఆన్‌లైన్ కిరాణా స్టోర్‌గా ఉన్న గ్రోఫర్స్, క్యాబ్ రైడర్ ఓలా వంటి సంస్థల్లో భారీ పెట్టుబడులు పెట్టింది. స్నాప్‌డీల్-ఫ్లిప్‌కార్ట్ విలీనంపై కసరత్తులు చేసినా ఫలితం లేకపోవడంతో స్నాప్‌డీల్‌లో అతిపెద్ద ఇన్వెస్టరుగా ఉన్న సాఫ్ట్‌బ్యాంకు డీల్ నిలిచిపోయినా ఫ్లిప్‌కార్ట్‌లో పెట్టుబడులకు సిద్ధమైంది. సాఫ్ట్‌బ్యాంకు వ్యవస్థాపకులు మసయాషి సాన్ ఇప్పటికీ ఫ్లిప్‌కార్ట్‌లో తన విజన్‌ఫండ్‌ద్వారా విజన్‌ఫండ్ ద్వారా కనీసం 200 కోట్ల డాలర్లు పెట్టుబడులకు ప్రణాళికలు వేసింది. అయితే స్నాప్‌డీల్‌ఫ్లిప్‌కార్ట్ డీల్ బ్రేకప్ కొంతమేర పెట్టుబడులకు విఘాతం కలిగించింది.

బడ్జెట్ లక్ష్యానికి పదిరెట్లు పెరిగిన ప్రాథమికలోటు

కంట్రోలర్ జనరల్ అంచనాలు

న్యూఢిల్లీ,ఆగస్టు 1: కేంద్ర ఆర్థిక పరిస్థితి మరింతగా దిగజారే ప్రమాదం ఉందని తెలుస్తోంది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం తొలి త్రైమాసికంలో ప్రధాన ఆర్థికసలహాదారు అరవింద్ సుబ్రమ్మణియన్ సిఫారసులను అనుసరించి చూస్తే ప్రభుత్వం ఎక్కువగా ప్రాథమిక లోటు లేదా ఆర్థిక పునరేకీకరణపైనే దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుత వ్యయానికి సరిపడా ప్రభుత్వం ఏవిధంగా రుణపరపతిని తెస్తుందనేది ప్రాథమిక లోటుగా ఉంటుంది. సాంకేతికపరంగాచూస్తే ఆర్థికలోటు వడ్డీ చెల్లింపులు అని భావించాలి. ఏప్రిల్-జూన్ కాలంలో ప్రాథమిక లోటు బడ్జెట్ లక్ష్యంలో 1314శాతంగా ఉంది. కేంద్ర గణాంకశాఖ కంట్రోలర్‌జనరల్ వివరాలను పరిశీలిస్తే ఇదే స్పష్టం అవుతున్నది. ప్రాథమిక లోటు మొత్తం సంవత్సరానికి 23,454 కోట్లుగా



పరిగణిస్తే తొలిత్రైమాసికంలోనే రూ.3 లక్షల కోట్లకు దాటింది. గడచిన ఆర్థిక సంవత్సరంలో ఈ గణాంకాలు సక్రమంగానే ఉన్నాయి. మొత్తం బడ్జెట్ లక్ష్యంతో 527శాతంగా ఉన్నట్లు అంచనా. ఆర్థికసంవత్సరం ప్రారంభం నుంచే రాష్ట్రాలు వ్యయం చేసేందుకు వీలుగా బడ్జెట్ నివేదించడమే ఇందుకు కీలకం అయింది. వడ్డీచెల్లింపులు 1.33 లక్షలకోట్లుగా ఉన్నాయి. పూర్తిసంవత్సరానికి అంచనా వేసిన 5.23 లక్షలకోట్లలో 25.5శాతంగా ఉన్నాయి. ఈ పరిస్థితిలో వడ్డీ చెల్లింపులు పూర్తిసంవత్సరానికి సరిసమానంగా పంపిణీ అయ్యాయి. వ్యయం మరింత పెరిగింది. దీనివల్లనే ప్రాథమికలోటు పెరగడానికి దోహదంచేసింది. స్థూల దేశీయోత్పత్తికి ప్రాథమికలోటు గరిష్టస్థాయికి లేదు. జిడిపిలో 0.1శాతంగా ఉంటుందని అంచనా. 2017 ఆర్థికసంవత్సరంలో 0.3శాతంగా ఉంది. 2017 ఆర్థికసంవత్సరంలో ప్రాథమికలోటు 6.5 శాతంగా ఉంది. ఎఫ్‌ఆర్‌బిఎం ప్యానెల్ సూచించిన సిఫారసుల ప్రకారంచూస్తే వచ్చే ఐదేళ్లలో ప్రభుత్వం ప్రాథమిక లోటును భర్తీచేసుకోగలదని అంచనా. ఎన్‌కెసింగ్ ఆధ్వర్యంలోని ఎఫ్‌ఆర్‌బిఎం ప్యానెల్ సూచించిన అంశాల్లో ముఖ్యమైనవి ఆర్థికలోటు జిడిపిలో 2.5 శాతానికి తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అలాగే రుణం జిడిపి నిష్పత్తికి అనుగుణంగా రాబడి లోటును కూడా సిఫారసులు చేసారు. అయితే ప్రభుత్వం ఎఫ్‌ఆర్‌బిఎం ప్యానెల్ సిఫారసులను ఆమోదించాల్సి ఉంది.

ఆటోమొబైల్ రంగానికి జిఎస్‌టి బూస్ట్!

జూలైనెలలో ఊపందుకున్న అమ్మకాలు

ముంబయి, ఆగస్టు 1: ఆటోమొబైల్ కంపెనీలు తమతమ విక్రయాల గణాంకాలను విడుదలచేసాయి. అన్ని కంపెనీలు కూడా జిఎస్‌టికి ముందే తమతమ వద్ద ఉన్న స్టాక్ నిల్వలు కరిగించుకోవడంతో అంతగా విక్రయాల మాంద్యం లేదనే చెప్పాలి. జూలై నెలలో ఇంచుమించుగా అన్ని కంపెనీలు కూడా విక్రయాల్లో వృద్ధిని సాధించాయనే చెప్పాలి. టాటామోటార్స్ విక్రయాల్లో దేశీయ మార్కెట్‌లో 15శాతం వృద్ధినిసాధించినట్లు వెల్లడించింది. బిఎస్4 ఉత్పత్తిని పెంచడమే ఇందుకుకీలకం. జిఎస్‌టి ప్రయోజనాలు వినియోగదారులకు అందించడంలో విక్రయాల్లో వృద్ధిని నమోదుచేసాయి. మధ్యస్థాయి, భారీ వాణిజ్యవాహనాల విభాగంలో కూడా మెరుగుపడ్డాయి. కొత్త మోడళ్ల విడుదల కూడా ఇందుకు కారణం. 49 టన్నులు, 37 టన్నుల విభాగంలో కూడా మంచి మార్కెట్ సాధించింది. చిన్నవాణిజ్యవాహనాల్లో ఎక్సెల్ సిరీస్, పికప్‌వ్యాన్ టాటాయోధలు మంచివృద్ధిని సాధించినట్లు ప్యాసింజర్ యూనిట్ అధినేత మాయాంక్‌పారీక్ వెల్లడించారు. మొత్తం విక్రయాలు ఎగుమతులతో సహా 46,216 విక్రయాలు జరిగాయి. గత ఏడాది 43,160 వాహానాలకంటే ఏడుశాతం పెరిగింది. టాటా వాణిజ్య,ప్యాసింజర్ వాహనాలు విక్రయాలు 42,775 వరకూ విక్రయించారు. గత ఏడాది జులైతోపోలిస్తే 13శాతం పెరిగాయి. దేశీయమార్కెట్లలో 27,842 వాహనాలు విక్రయించామని పారీక్ వెల్లడించారు. 15శాతంపెరిగాయి. ట్రక్కుల విభాగంలో కూడా 3354 విక్రయించామని 28శాతం వృద్ధి ఉందన్నారు. టాటామోటార్ ప్యాసింజర్ క్యారీస్ 4472 యూనిట్లకు తగ్గాయి. 15శాతం క్షీణించి 5233 యూనిట్లకు చేరాయి. ఎగుమతులపరంగా చూస్తే 3441గా ఉన్నాయి. 36శాతం తగ్గాయి. శ్రీలంక, నేపాల్ దేశాల్లో తగ్గడమే ఇందుకు కీలకం.

19,473 యూనిట్లు టయోటా అమ్మకాలు

టయోటా కిర్లోస్కర్‌మోటార్స్ జూలై నెలలో 19,473 వాహనాలను విక్రయించింది. జిఎస్‌టి కొంతమేర కస్టమర్లనుంచి డిమాండ్‌ను పెంచింది. ఇన్నోవా, ఫార్చ్యూనర్ వాహనాలు కొత్త రికార్డును నమోదుచేసాయి. దేశీయ మార్కెట్లలో 17,750 యూనిట్లను నమోదుచేసి 43శాతం వృద్ధిని నమోదుచేసింది. కంపెనీ ఎటియోస్ సిరీస్‌లో 1723 వాహనాలను విక్రయించింది. టయోటాకిర్లోస్కర్ మోటార్ 12,404 యూనిట్లను దేశీయ మార్కెట్లలో విక్రయించి ఎగుమతులపరంగా 1344 యూనిట్లు జరిగినట్లు వెల్లడించింది. ఇన్నోవా క్రిస్టా ఆల్‌న్యూ ఫార్చ్యూనర్ వాహనాలు అమ్మకాల్లో మద్దతునిచ్చినట్లు కంపెనీ వివరించింది.

సుజుకి టూవీలర్స్62% వృద్ధి

సుజుకిమోటార్‌సైకిల్స్ జూలై విక్రయాల్లో 62శాతం వృద్ధిని నమోదుచేసింది. మొత్తం 40,038 యూనిట్లను విక్రయించింది. గత ఏడాది ఇదేకాలంలో 24,703యూనిట్లను విక్రయించిన కంపెనీ ఈ ఏడాది 62శాతం వృద్ధిని సాధించింది. సుజుకి టూవీలర్స్ మొత్తంగా గత ఏడాది చూస్తే 78శాతం అమ్మకాలు పెరిగాయి. ఏటికేడాది చొప్పున సుజుకి టూవీలర్లు మంచి వృద్ధిని సాధించాయి. ఏప్రిల్ జూలైలో కూడా 40.6 శాతం వృద్ధిని నమోదుచేసింది. మొత్తం ఐదు లక్షల యూనిట్లను విక్రయించేలక్ష్యంతో డీలర్‌షిప్ నెట్‌వర్క్‌ను పెంచింది. సుజుకినుంచి వస్తున్న అత్యుత్తమనాణ్యతకగలిగినఉత్పత్తులే అమ్మకాల వృద్ధికి కీలకం అవుతున్నట్లు వివరించారు.

అశోక్‌లేలాండ్ అమ్మకాలు 40,479

అశోక్‌లేలాండ్ విక్రయాలుమొత్తంగా జూలై నెలలో 11,981 విక్రయించింది. గత ఏడాదితో పోలిస్తే 14శాతం వృద్ధి నమోదుచేసింది. తొలి త్రైమాసికంలో గత ఏడాదితో పోలిస్తే 40,479 యూనిట్లను విక్రయించినట్లు ప్రకటించింది. 22శాతం వృద్ధిని నమోదుచేసింది. భారీ మధ్యతరహా వాహనాలు 9026 విక్రయిస్తే తేలికపాటి వాహనాలు 2955 విక్రయించింది. మొత్తం జూలైలో 11,981 విక్రయిస్తే తొలి త్రైమాసికంలో భారీ మధ్యతరహా వాహనాలు 28,906 యూనిట్లు, తేలికపాటి వాహనాలు 11,573 మొత్తం 40,479 యూనిట్లు విక్రయించినట్లు వెల్లడించింది.

ఫోర్డ్ ఇండియా 26,075 యూనిట్ల విక్రయం

దేశీయమార్కెట్‌లో ఎక్కువ వృద్ధినిఆశిస్తున్న ఫోర్డ్ ఇండియా జూలైనెలలో 26,075 వాహనాలు విక్రయించింది. దేశీయంగా 8418 యూనిట్లు విక్రయిస్తే ఎగుమతులు 17,657 యూనిట్లకు పెరిగాయి. ఎగ్జిక్యూటివ్ మార్కెటింగ్ డైరెక్టర్‌గా వినయ్‌రైనాను నియమించింది. సేల్స్ ఉపాధ్యక్షుడుగా లక్ష్మీరామ్‌కుమార్‌ను నియమించింది. గత ఏడాది జూలైలో 10,666 యూనిట్లతో పోలిస్తే



భారీ వృద్ధిని సాధించిందనే చెప్పాలి. జిఎస్‌టి ప్రయోజనాలన్నింటినీ కస్టమర్లకే కేటాయించడంలో అమ్మకాల్లో భారీ వృద్ధిని సాధించినట్లు ఫోర్డ్ ఇండియా మోటార్స్ వెల్లడించింది.

హుండై దేశీయ విక్రయాల్లో 4.4% వృద్ధి

హుండైమోటార్స్ విక్రయాల్లో 4.4శాతం వృద్ధిని నమోదుచేసింది. దేశీయంగా 43,007 యూనిట్లను విక్రయించింది. హుండై నెలవారీగాచూస్తే 14.5శాతం వృద్ధిని సాధించిందని, వార్షిక పద్ధతిలో చూస్తే 4.4శాతం వృద్ధితో ఉందని డైరెక్టర్ రాకేష్ శ్రీవాస్తవ వివరించారు. గ్రాండ్ ఐ10, ఐ20, క్రెటా వంటి మొత్తం విక్రయాలు 1.25 మిలియన్ యూనిట్లకు చేరాయని ఇదొకమంచి పరిణామంగా పేర్కొన్నారు. జిఎస్‌టి అమలు వల్ల ధరలను తగ్గించడం, రుతుపవనాలు సానుకూలం కావడంతో గ్రామీణ మార్కెట్లు సైతం పెరిగినట్లు వివరించారు. హుండై మోటార్స్ దేశీయంగా గతఏడాది జూలైలో 41,201 యూనిట్లు విక్రయిస్తే ఈసారి43,007 విక్రయించిందని రాకేష్ వెల్లడించారు.

అమ్మకాల్లో 'హీరో'

ఇక టూవీలర్స్ కంపెనీల్లో హీరోమోటోకార్ప్ జులైలో 6,23,269 యూనిట్లను విక్రయించింది. 17శాతం వృద్ధిని నమోదుచేసింది. వరుసగామూడోనెలలో కూడా ఆరులక్షల యూనిట్లను అధిగమించింది. టూవీలర్ ఉత్పత్తిలో 16 సంవత్సరాలుగా అద్వితీయ ప్రగతితో ఉన్నట్లు కంపెనీ వివరించింది. అంతకుముందు ఏడాదికంటే 17.1శాతం వృద్ధిని సాధించినట్లు వివరించింది. గతఏడాది 5,32,113 యూనిట్లను విక్రయించింది. మేనెలలో కూడా హీరో 6,33,884 యూనిట్లు విక్రయించింది. ఇదే తీరు రానున్ననెలల్లో సాధించగలమని హీరో వెల్లడించింది.

అమ్మకాల్లో టివిఎస్ జూమ్!

ఇక టివిఎస్ మోటార్స్ జూలై విక్రయాలు 9.34 శాతం పెరిగి 2.71 లక్షల యూనిట్లను విక్రయించింది. కంపెనీ అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 2,48,002 యూనిట్లు విక్రయించింది. మొత్తంగాటూవీలర్లు 2,63,336 యూనిట్లుగా ఉన్నాయి. గత ఏడాది ఇదేనెలలో 2,40,042 యూనిట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. దేశీయంగా విక్రయాలు 2,19,396 యూనిట్లుగా ఉన్నాయి. మోటార్‌సైకిల్స్ పరంగా 1,09,429 యూనిట్లు విక్రయించింది. 15.1శాతం వృద్ధితో ఉన్నట్లు వెల్లడించింది. స్కూటర్ల పరంగాచూస్తే 35.8శాతం పెరిగి 92,378 యూనిట్లు విక్రయించింది. త్రిచక్రవాహనాలు కూడా 7835 యూనిట్లు విక్రయించింది. మొత్తం ఎగుమతులు 50,957 యూనిట్లు జరిగాయని అంచనా వేసింది. టూవీలర్ ఎగుమతులు 31.4శాతం పెరిగినట్లు కంపెనీ ప్రకటించింది.

ఈశాన్య రాష్ట్రాలకు వరద సాయం రూ.2000 కోట్లు

సమీక్షా సమావేశంలో ప్రధాని మోడీ

అసాం వరద ప్రాంతాలలో సిఎంతో కలిసి ఏరియల్ సర్వే

దేశంలో వరద ప్రభావ పరిష్కారాలపై 100 కోట్లతో అధ్యయనం

వంతెనలు, రోడ్లు మౌలిక సదుపాయాలకు రూ. 1200 కోట్లు

నీటి వనరుల నిర్వహణ మెరుగుకు ఉన్నతస్థాయి కమిటీ



మంగళవారం గువాహతిలో ఈశాన్య రాష్ట్రాల వరదలపై ప్రత్యేకంగా సమీక్షించిన ప్రధాని నరేంద్రమోడీ. చిత్రంలో ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉన్నతాధికారులు

గువాహతి, ఆగష్టు 1 : గత కొద్ది రోజులుగా వరదల భీభత్సంతో అతలాకుతలమైన ఈశాన్య రాష్ట్రాలకు తక్షణ వరద సహాయంగా రెండు వేల కోట్ల రూపాయలు అందిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. మంగళవారం ఆయన అస్సాంలోని వరద ప్రాంతాలలో ఏరియల్ సర్వే అనంతరం గువాహతిలో ఈశాన్య రాష్ట్రాల వరదలపై ప్రత్యేకంగా సమీక్షించారు. అసోం, అరుణాచల్ ప్రదేశ్ నాగాలాండ్ మణిపూర్ ముఖ్యమంత్రులు, ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరుకాగా, మిజోరాం ముఖ్యమంత్రి మాత్రం తమ రాష్ట్రంలో వరదనష్టానికి సంబంధించిన నివేదికను పంపారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ బ్రహ్మపుత్రా నది ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో వరద ఉధృతి ఎక్కువై అనేక రోడ్లు, వంతెనలు, ప్రజల మౌళిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వీటన్నింటినీ పునర్నిర్మించేందుకు, మరామత్తులు చేయటం ద్వారా బలోపేతం చేసేందుకు వీలుగా 1200 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రధాని చెప్పారు. అలాగే బ్రహ్మపుత్ర వరదలను ప్రజా అవసరాలకు అనుగుణంగా మార్చుకునేలా నీటినిల్వలను మరింత పెంచేందుకు వీలుగా వరదకట్టలు, ఇతర నిర్మాణాలు చేపట్టేందుకు మరి 400 కోట్ల రూపాయలతో సహా రెండు వేల కోట్లు వరదబాధిత రాష్ట్రాలకు సహాయంగా అందిస్తున్నట్లు వివరించారు. ఇవికాక కేంద్ర ప్రభుత్వం సిడిఆర్ఎఫ్ క్రింద 600 కోట్ల రూపాయలు ఇప్పటికే కేటాయించగా 345 కోట్ల రూపాయలు విడుదల జరిగిందని మిగిలిన నిధులు తక్షణం విడుదల చేయనున్నట్లు వివరించారు. తను మాన్‌కి బాత్‌లో పేర్కొన్న విధంగా వరద బాధిత రాష్ట్రాలన్నింటిలో ఉపశమనం, పునరావాస కార్యక్రమాలలో కేంద్రం సంపూర్ణంగా సహాకరిస్తుందని చెప్పారు ప్రధాని. మరోవైపు వరదల ప్రభావ ప్రాంతాలలో దీర్ఘకాల పరిష్కారాలు గుర్తించేందుకు ఓ అధ్యయనం చేయించనున్నామని ఇందుకు 100 కోట్ల రూపాయలు కేటాయించనున్నట్లు తెలిపారు. దేశ నీటి వనరులో మూడోవంతు ఉత్తర, తూర్పు భారత్‌లలోని భూభాగం ఉందని, ఈ నీటి వనరుల నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు కేంద్రం, ఆయా రాష్ట్రాల మంత్రిత్వశాఖల నుంచి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు ప్రధాని మోడీ.

ఈ సందర్భంగా అస్సాంలోని వరదలు, భారీ వర్షాల కారణంగా 76 మంది మృతి చెందారని, కనీసం 3వేల కోట్ల రూపాయలు నష్టం జరిగినట్లు అధికారులు వివరించారు. 29 జిల్లాల్లో 25లక్షల పైచిలుకు ప్రజలు వరదల్లో చిక్కుకున్నారని, వారిని సహాయ శిబిరాలకు ఏకబిగిన పనిచేయటం వల్ల మృతుల సంఖ్య తగ్గించగలినట్లు ప్రధానికి తెలిపారు. కాగా ఆయా రాష్ట్రాలలో వర్షాలు, వరదలలో చిక్కుకుని మృతి చెందిన వారికి రెండు లక్షల రూపాయలు, క్షతగాత్రులకు 50వేల రూపాయలు చొప్పున ప్రధాని జాతీయ సహాయనిధి నుంచి అందిస్తామని వివరించారు ప్రధాని మోడీ. అంతకుముందు అస్సాంలో పలు వరద ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సర్బానంద సోనోవాల్ ప్రధానితో కలిసి వరద ప్రాంతాల పరిస్థితిని వివరించారు.

వంటగ్యాస్‌పై భగ్గుమన్న విపక్షం

రాయితీల ఉపసంహారణలపై రాజ్యసభలో రగడ

మంత్రి వివరణ అంగీకరించని సభ్యులు

పోడియంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు



న్యూఢిల్లీ, ఆగష్టు 1: ప్రజల నిత్యావసరాలలో భాగమైపోయిన వంటగ్యాస్‌పై రాయితీలు క్రమక్రమంగా ఎత్తి వేస్తోందని ఆరోపిస్తూ, విపక్ష రాజ్యసభసభ్యులు కేంద్రంపై మండిపడ్డారు. మంగళవారం రాజ్యసభ ప్రారంభం కాగానే గ్యాస్ ధరలు క్రమంగా పెరుగుతున్న వ్యవహారాన్ని తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుడు డెరెక్ ఓ బెరైన్ ప్రస్తావించారు. ఇందుకు మద్దతుగా విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయటంతో సభలో గందరగోళం నెలకొంది. శాంతించాలని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ కోరినా ఫలితం లేకుండా పోయింది. తక్షణమే గ్యాస్ ధరలపై సభలో చర్చించాలని సభ్యులు డిమాండ్‌చేస్తూ పోడియంను చుట్టుముట్టారు. ఈ సందర్భంగా బెరైన్ మాట్లాడుతూ, సహజవాయు మంత్రిత్వ శాఖ ధరల పెరుగుదల విషయమై ప్రభుత్వ తీరును తప్పుపడ్డారు. దేశంలో సబ్సిడీ ధరలపై వినియోగదారులకు అందిస్తున్న గ్యాస్ ధరలు పెంచుకునేందుకు కేంద్ర చమురు కంపెనీలకు ఆదేశాలు జారీచేసినట్లు మంత్రి ధర్మేంద్ర పధాన్ సభలో ప్రకటించడంపై మండిపడ్డారు.రాయితీల ఎత్తివేత విషయమై కనీసం సభకు సమాచారం అందించకుండా మంత్రి ఎలా ప్రకటన చేసారని నిలదీసారాయన. ధరల తగ్గింపే తమ ప్రభుత్వ లక్ష్యమని అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఏ సర్కారు, ఇప్పుడు ప్రజలకు వెన్నుపోటు పొడుస్తోందని విమర్శించారు. ఈ దశలో మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ కలుగ జేసుకుని పేదల రాయితీలను కొనసాగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వీటిపైఅనుమానాలు అనవసరమని స్పష్టంచేసారు. మంత్రి వివరణలను విపక్షాలు పట్టించుకోకుండా సభ కార్యక్రమాలకు అడ్డుతగల టంతో సభ రేపటికి వాయిదా పడింది. కాగా కేంద్ర మంత్రి ప్రకటన మేరకు 2016లోనే ఈ రాయితీ మొత్తాలను తగ్గించుకునేలా ప్రతినెల రూ.2లు చొప్పున పెంచేందుకు కంపెనీలకు వెసులుబాటు కల్పించింది. అయితే మార్చి 2018 నాటికి రాయితీ పూర్తిగా తొలగించేందుకు నిర్ణయించుకున్న ప్రభుత్వం ఇకపై నెలకు రూ.4లు పెంచుకునేందుకు అనుమతించి చనట్లు మంత్రి సభలో సోమవారం తెలిపిన క్రమంలో ఇకపై గ్యాస్‌బండ ధర స్థానిక పన్నులతో కలుపుకుని దాదాపు 700 రూపాయలు కావచ్చని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ విషయమై దేశవ్యాప్తంగా అన్ని పక్షాలతో ఆందోళన చేపడతామని హెచ్చరించాయి.

అయేషా హత్య కేసు పునర్విచారణ జరపాలి

కోర్టులో ప్రజాప్రయోజనవాజ్యం దాఖలు చేస్తా: రమామెల్కోటే



మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న రమా మెల్కోటె, అయేషా తల్లిదండ్రులు

హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 1, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం రేపిన అయేషామీరా హత్య కేసును పునర్విచారణ చేయాలని ప్రముఖ సామాజికవేత్త రమా మెల్కోటి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో అయేషా తల్లిదండ్రులతో కలిసి అయేషా హత్యకేసుపై న్యాయం కోసం ప్రజాప్రయోజనవాజ్యం దాఖలుచేసినట్లు మీడియాకి తెలిపారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ అయేషా హత్యజరిగి ఏళ్లుగడుస్తున్నా హత్యకు కారకులైన వారు ఇప్పటివరకూ శిక్షింపబడకపోవడం బాదాకరమన్నారు. ఎనిమిది సంవత్సరాలు జైల్లో శిక్ష అనుభవించి సత్యంబాబు విడుదలయ్యాక కూడా ఈ కేసులో పురోగతి లేకపోవడం సరికాదన్నారు. దర్యాప్తు చేసి నిజాలను వెలికి తీయాల్సిన పోలీసులు, ప్రభుత్వాలు ఈ కేసుపట్ల ఇంత నిర్లక్ష్యం వహించడం ఆవేదన కలిగిస్తుందన్నారు. న్యాయంకోసం ఏళ్ల తరబడి పోరాడుతున్న అయేషా తల్లి ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోలేకపోయిందన్నారు. ఈ క్రమంలో ఈ కేసులో నిజాలను వెలికి తీసేందుకు హైకోర్టులో పిల్ వేయగా నేడు కోర్టు ఈ కేసును వారంరోజుల్లో పునర్విచారణ మొదలు పెట్టాలని చీఫ్ జస్టిస్ ఆదేశాలు జారీచేసినట్లు ఆమె పేర్కొన్నారు. మహిళా సంఘాల నేత సంధ్య మాట్లాడుతూ కూతురు మృతిపై న్యాయంకోసం అయేషా తల్లి ఏళ్లతరబడి పోరాడుతోందని ఎంతోమంది నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పినప్పటికీ అయేషా తల్లి తనకు డబ్బు ముఖ్యంకాదని న్యాయం కావాలంటూ పోరాటం చేయడం గమనార్హం. ఈ క్రమంలో దేశంలో ప్రజాస్వామ్యం బ్రతికేఉందన్న నమ్మకంతో ఈ కేసులో నిజాలు వెల్లడి చేసేందుకు కోర్టులో ప్రజా సంఘాల తరపున పిల్ దాఖలు చేసినట్లు వివరించారు. తమకు కోర్టు కూడా మద్దతు తెలిపిందని త్వరలో నిజనిజాలను వెలికితీయాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీచేసినట్లు వివరించారు. అయేషా తల్లి షంషాద్ బేగం మాట్లాడుతూ తన కూతురు మృతికి కారణమైన అసలు నిందితులకు శిక్ష పడేంతవరకు తన పోరాటం ఆగదన్నారు. న్యాయంకోసం పోరాడుతున్న తనకు మద్దతు పలుకుతున్న ప్రజా సంఘాలు, సామాజికవేత్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన కూతురు కేసును సరైనరీతిలో విచారించి దోషులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్డీయే గూటికి అన్నాడీఎంకే?

చెన్నై, ఆగస్టు 1, ప్రభాతవార్త : బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్..ఆర్జేడీ అధినేత లాలూతో ఉన్న అనుబంధాన్ని వదులుకుని ఎన్డీయేతో పొత్తు పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు నితీష్ బాటలో అన్నాడీఎంకే కూడా ఉన్నట్లు తెలుస్తోంది. తమిళ వర్గాల సమాచారం ప్రకారం...ఎన్డీయేతో పొత్తు విషయమై ఆగస్టు 4న అన్నాడీఎంకేలోని సీనియర్ నేతలు సమావేశమై ఏ విషయం అన్నది ప్రకటించనున్నట్లు సమాచారం. తమిళనాడు ముఖ్యమంత్రి పళనిస్వామి కేబినెట్‌కి చెందిన ఓ సీనియర్ మంత్రి ఏ విషయమన్నది కచ్చితంగా చెప్పలేమని, శుక్రవారం సమావేశమై నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. తమిళనాడులో ప్రస్తుతం 2.5 శాతం ఓట్లు కలిగిన భాజపా..అన్నాడీఎంకేతో పొత్తుతో మరింత బలోపేతమయ్యే అవకాశం ఉంది. 2019 సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అన్నాడీఎంకేను కలుపుకొని పోవడం ద్వారా బలపడాలని భాజపా సన్నాహాలు చేస్తోంది.1998 నుంచి 1999 వరకు ఎన్డీయేలో భాగమైన అన్నాడీఎంకే..2004-06 నాటికి భాజపా, కాంగ్రెస్ తర్వాత లోక్‌సభలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఈ పార్టీకి రెండు సభల్లో ప్రస్తుతం 50 మంది సభ్యులున్నారు.


ఈజీ ఆఫ్ డూయింగ్‌లోకి రహదారులు, ఖాళీ స్థలాలు

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: ఈజీ ఆఫ్ డూయింగ్‌లో రహదారుల సమాచారాన్ని కూడా అందుబాటులో తీసుకుని వచ్చేవిధంగా చర్యలు తీసుకున్నారు. దీనికి సంబంధించిన చీఫ్ సెక్రటరీ ఎస్.పి.సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధానంగా రహదారుల సమాచారం, రోడ్ కటింగ్‌లకు సంబంధించి పూర్తిసమాచారాన్ని ఆన్‌లైన్‌లో ఉంచనున్నారు. రహదారుల, ఖాళీ స్థలాలు, రోడ్ కటింగ్‌లకు సంబంధించిన అందులో భాగంగానే ఆర్ అండ్, పంచాయితీ, మున్సిపాలిటీలకు సంబంధించి అర్బన్ లోకల్‌బాడీ, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, టిఎస్ఐఐసి ట్రైబల్ వెల్ఫేర్, జిల్లా కలెక్టర్‌లకు సంబంధించి రహదారులను ఈఓబిడికి కిందకు రానున్నారు. రోడ్ కటింగ్, సింగిల్ పేమెంట్ విధానాలకు సంబంధించి పలు నిబంధనలు ఉన్నాయి. డిస్కంలు రహదారులను తవ్వకాలు చేయాలంటే వాటికి సంబంధించిన సమాచారంతో పాటు వాటికి సంబంధించి అవసరమైన మొత్తాలను వారం రోజుల్లోగా చెల్లించే విధంగా పారదర్శకంగా ఉండే విధంగా తయారు చేశారు. టిఎస్ఎస్‌పిడిసిఎల్, టిఎస్ఎన్‌పిడిసిఎల్, సెస్ నోడల్ ఏజెన్సీలుగా వ్యవహరించనన్నారు.

ఒక దేశం ఒకే పన్ను జీఎస్టీ

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ

అవగాహన కోసం దేశమంతటా సదస్సులు



చెన్నైలో జీఎస్టీపై జరిగిన సదస్సులో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి అరుణ్‌జైట్లీ

చెన్నై, ఆగస్టు 1, ప్రభాతవార్త : ఒక దేశం ఒకే పన్ను విధానం ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ అమలుతో దేశ ఆర్ధికాభివృద్ధి ప్రగతి బాటలో పయనిస్తోందని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ తెలిపారు. చెన్నై, మెరీనా తీరంలోని మద్రాసు విశ్వవిద్యాలయం సెంటినరీ హాలులో నిర్వహించిన జీఎస్టీ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ ప్రసంగిస్తూ దేశంలో ఏ కొత్త చట్టం అమల్లోకి వచ్చినా ప్రశంసలతో పాటు విమర్శలు తప్పవన్నారు. జీఎస్టీ అమలుపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, వాటిని నవృత్తి చేయడం కోసమే దేశమంతటా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మునుపటి యూపీఏ ప్రభుత్వం జీఎస్టీని ప్రవేశపెట్టడానికి ప్రయత్నించి వెనుకంజ వేసిం దని, ఎన్డీఏ ప్రభుత్వం దేశమంతటా ఉన్న 17 రకాల పన్నులను తొలగించి జీఎస్టీని ప్రవేశపెట్టిందన్నారు. జీఎస్టీ వల్ల పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరిగి ఆర్థిక ప్రగతికి దోహదమవుతుందని ఆయన అన్నారు. ఉత్పత్తి ప్రాధాన్యతా రాష్ట్రంగా ఉన్న తమిళనాడులో జీఎస్టీకి అపూర్వ స్పందన లభించడం ప్రశంసనీయమని కేంద్రమంత్రి జైట్లీ పేర్కొన్నారు. సదస్సులో కేంద్ర కామర్స్ అండ్ ఇండస్ట్రీ మినిస్టర్ నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ 29 రాష్ట్రాలను, ఏడు యూనియన్ పాలిత ప్రాంతాలను జీఎస్టీ అనే ఆయుధంతో ఒక్కతాటిపై తెచ్చిన ఘనత అరుణ్‌జైట్లీకే దక్కుతుందని తెలిపారు. ఒక దేశం ఒకే పన్ను అమలులోకి వచ్చాక దేశంలో ఉత్పత్తి రంగం వేగం పుంజుకుందని, దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించే జీఎస్టీని వ్యతిరేకించడం తగదంటూ జీఎస్టీపై అనుమానాలుంటే నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. జీఎస్టీ అవగాహన సదస్సులో పాల్గొనడానికి చెన్నై విచ్చేసిన కేంద్ర మంత్రులు అరుణ్‌జైట్లీ, నిర్మలా సీతారామన్‌లు ముందుంగా మెరీనా బీచ్‌కి వెళ్లి మాజీ ముఖ్యమంత్రి జయలలిత సమాధి వద్ద నివాళులర్పించారు. జీఎస్టీ అవగాహనా సదస్సులో ఫైనాన్స్ కార్పొరేట్ ఎఫైర్స్ మినిస్టర్ అర్జున్‌రామ్ మెగ్వాల్, స్టేట్ ఫైనాన్స్ మినిస్టర్ సంతోష్ కుమార్ గాంగ్వార్, తమిళనాడు రాష్ట్ర ఆర్థికమంత్రి జయకుమార్, అపోలో హాస్పిటల్స్ మేనేజింగ్ పార్టనర్ డాక్టర్ ప్రీతారెడ్డి, వీఐటీ చాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్, పలువురు పారిశ్రామికవేత్తలు, ఆర్థికరంగ నిపుణులు హాజరయ్యారు.

పాక్ తాత్కాలిక ప్రధానిగా షామిద్‌ఖాన్ అబ్బాసీ

221 ఓట్లుతో ఎన్నుకున్న పార్లమెంట్

అబ్బాసీపైనా అవినీతి కేసుందన్న న్యాయ నిపుణులు

ఇస్లామాబాద్, ఆగష్టు 1 : పాక్ తాత్కాలిక ప్రధానిగా షామిద్ ఖాన్ అబ్బాసీ ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం సమావేశమైన పార్లమెంట్‌లో జరిగిన ఎన్నికలలో 341 మంది పాల్గొనగా, అబ్బాసీ 221 ఓట్లు దక్కించుకున్నారు. ప్రతిపక్ష పక్షాల తరపున మరి ఐదుగురు పోటీపడగా విజయానికి అవసరమైన 172 ఓట్లను మించి అబ్బాసీకి ఓట్లు దక్కాయి. విపక్షాలలో పాకిస్తాన్ పీపుల్స్ పార్టీకి చెందిన నవేద్ కమర్ 47 ఓట్లు, పాకిస్తాన్ తెహ్రిక్ ఇ ఇన్సాఫ్ అభ్యర్థి 33 ఓట్లు, జమాతే ఇస్లామీ అభ్యర్థి కేవలం నాలుగు ఓట్లు మాత్రమే పొందారు. విపక్ష పార్టీల అభ్యర్థులందరికి కలిపి 84 ఓట్లు వచ్చాయి. అక్రమాస్తుల వ్యవహారంలో పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్, ఆతని కుటుంబ సభ్యులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపిన పాక్ సుప్రీంకోర్టు ధర్మాసనం షరీఫ్‌ని పదవికి అనర్హుడిగా ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో షరీఫ్ స్థానంలో కొత్త ప్రధానిగా ఆతని చిన్న సోదరుడు షాబాజ్ షరీఫ్ పదవి స్వీకరించాల్సి ఉన్నప్పటికీ ప్రస్తుతం పంజాబ్ గవర్నర్‌గా పనిచేస్తున్న ఆయన జాతీయ అసెంబ్లీలో సభ్యుడు కాకపోవటంతో ఆతని ఎన్నిక జరిగే వరకు తాత్కాలిక ప్రధానిగా అబ్బాసీ పదవీ బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ మేరకు మంగళ వారం పార్లమెంట్ అబ్బాసీని ప్రధానిగా ఎన్నుకుంది. ఆరువారాలపాటు అబ్బాసీ ప్రధానిగా కొనసాగుతారు.

అబ్బాసీపైనా కేసు...

అవినీతి ఆరోపణల క్రమంలో నవాజ్ షరీఫ్ ప్రధాని పదవికి రాజీనామా చేయగా, 22 వేల కోట్ల రూపాయల సహజవాయు ఒప్పందాలలో పెద్ద ఎత్తున అప్పటి మంత్రి వర్గంలో పనిచేసిన అబ్బసీపైనా ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై 2015లో జాతీయ జవాబుదారిసంస్థ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తోంది. తాజా పరిణామాలక్రమంలో అబ్బాసికి తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలందటంపట్ల పాక్ న్యాయనిపుణులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. సంస్థ తన దర్యాప్తు వేగవంతం చేయాలని అబ్బాస్ అవినీతిపై సుప్రీం ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌పై

కేసు విచారణకు సుప్రీం ఓకే

కాంగ్రెస్ నేత హత్య కేసులో నిందితుడని పిటీషనర్ ఆరోపణ

ఎమ్మెల్సీ ఎన్నికల అఫిడవిట్‌లో కేసు వివరాలు ఇవ్వలేదని ఫిర్యాదు



న్యూఢిల్లీ, ఆగష్టు 1 : మహాకూటమికి మంగళం పాడేసి బీహార్‌లో బిజెపితో జతకూడి తిరిగి సిఎం పీఠ మెక్కిన నితీష్‌కుమార్ శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ని అనుమ తిస్తున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. మంగళవారం న్యాయమూర్తులు దీపక్ మిశ్రా, అమిత్‌రాయ్, ఎ.ఎం. ఖన్విల్కర్‌లతో కూడిన ధర్మాసనం సుప్రీం న్యాయవాది ఎం.ఎల్.శర్మ దాఖలు చేసిన పిటీ షన్‌ని విచారణకు స్వీకరించింది. ఈ సందర్భంగా పిటీషన్‌లో 1991లో బార్హ్ నియోజకవర్గంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు సీతారాంసింగ్ హత్య, అనంతర అల్లర్ల వెనుక నితీష్‌కుమార్ ప్రమేయం ఉన్నట్లు ఆరోపించారు. ఈ హత్య కేసుపై వాస్తవాలు తెలిసినా పోలీసులు కేసులతో సరిపుచ్చేలా చూసారని, నేటికీ చర్యలు లేవని తెలిపారాయన. 2002 ఎన్నికల సంఘ చట్ట నిర్దేశాల మేరకు అభ్యర్థులు తమపై ఉన్న క్రిమినల్ కేసులను సైతం ఎన్నికల అఫిడవిట్‌లలో పేర్కొనాల్సి ఉండగా నితీష్ ఎలా2004 నుంచి 2014 వరకు జరిగిన ఎన్నికలలో తమపై ఎలాంటి కేసులులేనట్లు దరఖాస్తు నింపారని తెలి పారు. నితిష్‌కుమార్‌పై కేసులు ఉన్నట్లు కేంద్ర ఎన్నికల సంఘానికి తెలిసినా, ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని రద్దు చేయలేదని, ఇందుకు ఇసిని కూడా బాధ్యులని చేయాలంటూ పిటీషన్‌లో రెస్పాండెట్-2గా ఇసిని పేర్కొన్నారు. క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి ఇసి నిర్లక్ష్యం కారణంగా రాజ్యాంగబద్ధమైన ముఖ్యమంత్రి పదవిని అనుభవిస్తున్నాడని, తక్షణం సిఎం పదవితో సహా ఎమ్మెల్సీ పదవిని కూడా రద్దు చేయాలని పిటీషనర్ సుప్రీం ధర్మాసనాన్ని అభ్యర్థించారు. ఈ క్రమంలోనే పిటీసన్ పరిశీలించిన ధర్మాసనం విచా రణకు ఆమోదయోగ్యమైనదేనని నిర్ధారిస్తూ విచారణకు స్వీకరించినట్లు ప్రకటించింది. దీంతో నితీష్ పదవికి ఎసరొచ్చిందని, బిజెపి నేతలే ఈ కేసు నమోదు చేయించి ఉంటారన్న వాదనలూ వినిపిస్తుండటం విశేషం.

బీహార్ సిఎం ఓ 'ఫాల్తు-రామ్'

నితీష్‌పై ఆర్జేడి అధినేత లాలూ సెటైర్లు

పదే పదే వైఖరులు మార్చుకోగల నేతని మండిపాటు

లోక్‌సభ ఎన్నికలలో జెడియుకి శిక్ష తప్పదని వ్యాఖ్య



పాట్నా, ఆగష్టు 1 : తన రాజకీయ చరిత్రలో బీహార్ సిఎంలా పదే పదే వైఖరులు మార్చుకునే నేతని ఇప్పటివరకు చూడలేదని ధ్వజమెత్తారు ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్. మంగళవారం ఆయన మీడియాలో మాట్లాడుతూ, నిన్న, మొన్నటివరకు ప్రధాని మోడీ పేరెత్తితేనే మండి పడ్డ నితీష్ ఇప్పుడు పొగడ్తలతో ముంచెత్తుతుండటమే ఆతని ద్రోహ బుద్ధిని బైట పెడుతోందని, నితీష్ లాంటి 'ఫాల్తు-రామ్' వేరొకరు ఉండరంటూ విరుచుకుపడ్డారు. నావల్లే లాలూ పార్టీకి ఓట్లు వచ్చాయంటూ సిఎం పదేపదే చెప్తున్న నితీష్ వాస్తవాలు పరిశీలించుకోవాలని అన్నారు. ఇలా చెప్పడానికి ఆయనకు సిగ్గుండాలి, నితీష్‌కన్నా నేను రాజకీయాలలో అనుభవం ఎక్కువ ఉన్నవాడిని, నీ బలమెంతో 2010లోనే ప్రజలు నీకు రుచి చూపించారు మరచిపోతే ఎలా అని లాలూ నిలదీసారు. శాసనసభ ఎన్నికలలో గెలవలేని దౌర్భాగ్యంలోనే శాసనమండలి సభ్యుడిగా సభలోకి వచ్చిన నితీష్‌ని అభిమానించి ముఖ్యమంత్రి పీఠం ఇచ్చిన విషయాన్ని గుర్తెరగాలని ఎద్దేవా చేసారు. మోడీ ఓటమే తన లక్ష్యంగా ప్రకటించుకున్న ఆయన ఇప్పుడు ప్రధానిని ఓడించగల ధీరుడు లేడన్న తీరుగా భజన చేస్తుండటం పూర్తిగా అవకాశవాద రాజకీయానికి ప్రతీకగా అభివర్ణించారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలో బిజెపితో పొత్తు పెట్టుకుని పోటీకి దిగినా ఆ పార్టీని ప్రజలు మట్టికరిపించడం ఖాయమన్నారాయన. మహాకూటమి ప్రభుత్వం నుంచి తప్పుకున్నట్లు నితీష్ ప్రకటించిన రెండో క్షణమే ఇంతకాలం వ్యతిరేకించిన మతతత్వ శక్తులతో చేతులు ఎందుకుకలపాల్సి వచ్చిందో ప్రజలకు వివరించలేక తన కుటుంబంపై వచ్చిన అవినీతి ఆరోపణల కారణంగా వత్తిళ్లను తట్టుకోలేక పోతున్నానని కారణాలు వెతుక్కున్నాడని ఆగ్రహం వ్యక్తం చేసారు లాలూ.

వంటగ్యాస్‌పై సబ్సిడి తొలగింపు ఆపండి

సిపిఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: వంటగ్యాస్ సబ్సిడీ సిలిండర్‌పై ప్రతి నెల నాలుగు రూపాయలు పెంచడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండించింది. ఈ నిర్ణ యాన్ని తక్షణమే ఉపసంహారించు కోవాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకిస్తున్న సబ్సిడీలను తగ్గించాలనే ప్రపంచబ్యాంకు ఆదేశాలను అనుగుణంగా కేం ద్రంలోని బీజేపీ ప్రభుత్వం వివిధ పథకాలపై అందిస్తున్న సబ్సిడీలను క్రమంగా తగ్గించేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపిం చారు. గత మూడేళ్ళల్లో సబ్సిడీలను 3వ వంతు తగ్గించారని తెలిపారు. జూలై 1వ తేదీన ఏకంగా సిలిండర్ ధరను ఏకంగా 32 రూపాయలు పెంచిన ప్రభుత్వం ఇప్పుడు సబ్సిడీని పూర్తిగా తొలగించే వరకు ధరల పెంపు ఉం టుందని కేం ద్ర చమురుశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రకటించారన్నారు. దీన్ని చాలా దుర్మార్గపు చర్యగా తమ్మినేని అభివర్ణించారు. ఇప్పటికే పేదలపై అనేక రూపాల్లో కేంద్రం బారాలను మోపుతున్నదని మండిపడ్డారు. ఈ భారాలను భరించలేక పేదలు జీవన్మరణ సమస్యతో కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల పేద మహిళలకు కేంద్రం ఇచ్చిన గ్యాస్ వాడకం దార్లు సైతం ఇబ్బందులో పడతారని తెలిపారు. ప్రభుత్వ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 20 కోట్ల మంది గ్యాస్ వినియోగదారులపై ఈ భారం పడుతుందని తెలిపారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నా కేంద్రం మాత్రం పెంచుతూనే ఉండడం విడ్డూరంగా ఉందన్నారు. పేదలకు ఇబ్బడిముబ్బ డిగా భారాలు వేస్తున్న కేంద్రం కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయల రాయితీలనిస్తుందన్నారు. ఒకవైపు నిత్యావసరస ధరల పెరుగుదలతో ప్రజలు సతమతమవుతుంటే మరోవైపు గ్యాస్ ధర పెంపు నిర్ణయం వారిని మరింత కృం గదీస్తుందన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం కేంద్రంపై ఒత్తిడి పెంచాలని తమ్మినేని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

వర్షాలతో పలు రైళ్ల దారి మళ్లింపు

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: వర్షాలు, వరదల నేపథ్యంలో రైల్ ట్రాక్‌లపై ప్రమాదాలు నెలకొనే అవకాశముందనే ఉద్దేశ్యంతో పలు రైళ్లను దారిమళ్ళించినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ప్రధానంగా ఈస్టు కోస్టు రైల్వే డివి జన్ పరిధిలోని సంబ ల్‌పూర్ డివిజన్‌లో రాయగడ్ - తిట్లఘర్ సెక్షన్ మధ్య ప్రమాదకర పరిస్థితులు తలెత్తినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పలు రైళ్లను దారి మళ్ళించినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు ఇదే పరిస్థితి కొనసాగు తుందని అధికారులు వివరించారు. ఆయా రైళ్ళ వివరాలు.... హతియా - యశ్వంత్‌పూర్ - హతియా (12835, 12846), అసన్‌సోల్ - చెన్నయ్ సె ంట్రల్ - అసన్‌సోల్ (12376, 12375), టాటానగర్ - యశ్వంత్‌పూర్ - టాటానగర్ (12889, 12890), హతియా - యశ్వంత్ పూర్ - హతియా (18637, 18638), హతియా - ఎర్నాకులం - హతియా (22837, 22838) తిట్లఘర్, విశాఖపట్నం మీదుగా వెళ్లాల్సిన రైలును బలాస్‌పూర్, రాయ్‌పూర్, బాలార్షా, విజయవాడకు మీదుగా మళ్ళించా రు. దీంతో పాటు బిలాస్‌పూర్ - తిరుపతి (17481) రైలును ఆగస్టు 12, 15, 19, 22, 26, 29, సెప్టెంబర్ 2వ తేదీలలో తిట్లఘర్, విశాఖపట్నం మీదు గా బయలుదేరాల్సిన రైలును రాయ్‌పూర్, గండియా, బాలార్షా, విజయవాడ మీదుగా మళ్ళించి రాకపోకలు సాగించనున్నట్లు అధికారులు తెలిపారు.

బిసి బిల్లు వ్యతిరేకిస్తే పార్టీలను పాతరేస్తాం

రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు:బిసి సంక్షేమ సంఘం

హైదరాబాద్,ఆగస్టు 1 ప్రభాతవార్త : జాతీయ బిసి కమిషన్ బిల్లును లోక్‌సభలో ఆమోదించిన రాజకీయ పార్టీలు సోమవారం జరిగిన రాజ్యసభ సమావేశాల్లో మాత్రం పొమ్మనలేక పొగబెట్టిన చందంగా మద్దతు ఇచ్చినట్లే ఇచ్చి సవరణల పేరుతో మళ్లీ లోక్‌సభకు వెనక్కి పంపించడం దేశంలోని ఆరవైకోట్ల మంది బిసిలను దగా చేయడమే అవుతుందని తెలంగాణ బిసి సంక్షేమం సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు.మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ బిజెపి,కాంగ్రెస్ పార్టీలోని అగ్రవర్ణాల నాయకులు కుమ్మకై బిసి కమిషన్ బిల్లుకు జవసత్వాలు లేకుండా చేశారని విరుచుకపడ్డారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న బిసి కమిషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన తూట్లు పొడిచారని, బిజెపిలోని కొందరు ప్రదాని మోడీ మాటలను,ఆదేశాలను లెక్కచేయలేదన్నారు. రాజ్యసభలో బిల్లు పెడుతున్న సందర్భంలో 30మంది బిజెపి సభ్యులు గైర్హాజరు కావడమే ఇందుకు నిదర్శ్యమన్నారు. సవరల పేరుతో కాంగ్రెస్,స్పష్టమైన విధానమంటూ కమ్యూనిస్టుపార్టీ సభ సాక్షిగా బిసిలకు వ్యతిరేకంగా కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడ్డారని,అనేక కుట్రలు కుతంత్రాలతో బిల్లును వెనక్కి పంపించి దేశంలోని బిసి సమాజాన్ని అవమానించి,చరిత్రలో బిసిలను మరోసారి మోసిగించారని తీవ్రంగా విమర్శించారు.కేంద్ర ప్రభుత్వానికి బిల్లు పట్ల చిత్తశుద్ధి ఉంటే రాజ్యసభలో హాజరుకాని ఎంపీలను పార్టీనుంచి సస్పెండ్ చేయాలని ,రెండుమూడు రోజుల్లో మళ్లీ రాజ్యసభలో ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీలను మోసం చేసి పబ్బం గడుపలనే ఆలోచన అన్నిరాజకీయపార్టీలు మానుకోవాలని,బిసిలకు వ్యతిరేక పార్టీల కార్యాలయాలను ముట్టడిస్తాం. ఈనెల 4న తెలంగాణ వాప్తంగా నిరసనలు తెలిపాలని ఆయన పిలుపునిచ్చారు.ఈనెల 7న డిల్లీలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

నర్సింగ్ విద్యలో అరకొర వేతనాలు.. చాలక విద్యార్థుల వెతలు..

❖ కేరళ ప్రైవేటు ఆస్పత్రుల్లో నర్సులకు రూ.20 వేల వేతనం తప్పక ఇవ్వాలని నిబంధన

❖ నర్సింగ్ విద్యార్థుల శ్రమదోపిడి చేస్తున్న వైనం..

❖ సిఎం కెసిఆర్ తమ మొర ఆలకించి న్యాయం చేయాలని విజ్ఞప్తి



హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి శిక్షణ పూర్తి చేసుకున్న నర్సింగ్ నిరుద్యోగ యువతీ, యువకుల శ్రమను ప్రైవేటు ఆసుపత్రులు దోచుకుంటున్నాయి. 'సమాన పనికి సమాన వేతనం' ఇవ్వాలని ఇటీవల దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా...దాని అమలుకు ప్రభుత్వాలు శ్రద్ధ తీసుకోక పోవడంతో అనేక ఆసుపత్రుల్లో రంగాల్లోని నిరుద్యోగులు నిలువునా శ్రమదోపిడికి గురవుతూ... చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతున్నారు. కేరళలో నర్సింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖచ్చితంగా రూ.20 వేలకు తగ్గకుండా ప్రతినెల వేతనం ఇవ్వాలని నిబంధనను విధించి అమలు చేస్తుంది. రాష్ట్రంలో అలాంటిదేమీ లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు రోగుల నుంచి మాత్రం వే..లక్షల రూపాయలను వివిధ పరీక్షల పేరిట...ట్రీట్మెంట్ పేరిట దోపిడి చేస్తున్నారనే ఆరోపణలు పెద్దఎత్తున వస్తున్నాయి. కానీ రోజుకు 10 గంటలకు పైగానే విధులు నిర్వహిస్తున్న ఆయా ఆసుపత్రుల్లోని నర్సింగ్ మహిళా, పురుష నర్సులకు మాత్రం రూ.10 వేలకు మించి వేతనం ఇవ్వటం లేదని సదరు అసోయేషన్ చెబుతోంది. ఈదుర్భర పరిస్థితుల్లో తమ సమస్యలను ఆలకించి..కేరళ తరహాలో రాష్ట్రంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో మినిమం 20 వేల రూపాయల వేతనం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు సిఎం కేసిఆర్కు విజ్ఞప్తి చేస్తున్నారు. నిత్యం వచ్చే రోగులకు చిరునవ్వుతో వైద్యం సాయం చేస్తూ వారు త్వరగా కోలుకునేలా చేస్తున్న నర్సుల వెనుకాల కన్నీటి గాధలు ఉన్నాయి. ఇంటర్మీడియట్ (బైపిసి) ఉత్తీర్ణులైన తర్వాత నాలుగేళ్ల నర్సింగ్ చదువు చదివి ఇందుకు స్తోమత లేకున్నా బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని రూ.3 నుంచి రూ.4 లక్షల వరకు ఖర్చు పూర్తిచేసి బయటకు వచ్చి ప్రభుత్వ ఉద్యోగం రావడానికి చాలా సమయం పడుతున్నందున ఈలోపుగా ఉపాధి కోసం ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరితే వారు అడ్డంగా తమ శ్రమను దోపిడిచేస్తూ మొదటి రూ.8 వేల జీతం ఇస్తున్నారు. ఐదేళ్ల దాటితే 10 వేల కు మించి ఇవ్వరు. ఎన్ఏబీహెచ్ పేరుతో నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని ఆస్పత్రుల్లో ఫీజులు వసూలు చేయటంతో ఆఫీసులో నర్సింగ్ చార్జెస్ రోజుకు రూ800 నుండి రూ.1500 వరకు వసూలు చేస్తున్న ప్రైవేటు వైద్యశాలలు నర్సులకు నెలకు వారు ఇస్తున్న జీతం రూ.8 వేలు అంటే నెలకు 26 రోజులు పనిచేసే వారికి రోజుకు రూ.307 పైగా చెల్లిస్తున్నారు. భవన నిర్మాణ కార్మికులకు దినసరి వేతనం రూ.750, మేస్త్రీకి రూ.1500 ఉండగా హైస్కిల్ ప్రొఫెషనల్గా పిలవబడుతున్న నర్సింగ్ ప్రొఫెషన్ వారికి ఇంత తక్కువ జీతం ఇవ్వడం సమంజసమా? అని వారు ప్రశ్నిస్తున్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత మొదటి సారిగా సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రైవేటు వైద్యశాలల్లో పనిచేస్తున్న నర్సుల జీతాలపై అధ్యయనం చేసింది. ఆకమిటీ (ఎక్స్ పర్ట్ కమిటీ) కేంద్ర ప్రభుత్వానికి అందించిన మార్గదర్శకాల ప్రకారం ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేసే నర్సులకు కనీస వేతనాలు రూ.20 వేలు ఉండాలని 2016లో నివేదిక సమర్పించింది. దీంతో కేంద్రం అన్ని రాష్ట్రాలకు ఎక్స్ పర్ట్ కమిటీ ఇచ్చిన మార్గదర్శకాలను అమలు చేయాలని ఆదేశిస్తే.. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమలు చేయకుండా పక్కనపెట్టాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాని కేరళలో గత కొన్ని రోజులుగా ప్రైవేటు వైద్యశాలల్లో పనిచేస్తున్న నర్సులకు రూ. 20 వేలువేతనం ఖచ్చితంగా ఇవ్వాలని అక్కడి ప్రభుత్వం ఆదేశించింది.

క్రికెట్ బెట్టింగ్ కేసులో ఇద్దరు డిఎస్పీలపై వేటు

- పోలీస్శాఖ సంచలన నిర్ణయం
- నెల్లూరు జిల్లా ప్రజల్లో హర్షాతిరేకాలు
- అసలు పోలీస్ బాస్ సంగతేమిటి?



గూడూరు డిఎస్పీ శ్రీనివాస్లు, నెల్లూరు నగర డిఎస్పీ జి వెంకటరాముడు

నెల్లూరుక్రైం, ఆగస్టు 1 ప్రభాతవార్త: జిల్లాలో సంచలనం రేకెత్తించిన క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు డిఎస్పీలపై వేటు పడింది. రాష్ట్ర పోలీస్శాఖ ఈ మేరకు సంచనాత్మక నిర్ణయం తీసుకొంది. డీజీపీ నండూరి సాంబశివరావు ఈ మేరకు మంగళవారం డిఎస్పీల ఇరు వురిని విఆర్కు పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నెల్లూరునగర డిఎస్పీ జి వెంకటరాముడు, గూడూరు డిఎస్పీ శ్రీనివాస్లు విఆర్కు పంపిన వారిలో ఉన్నారు. నగర డిఎస్పీ వెంకటరాముడు బెట్టింగ్ వ్యవహారంలో బుకీల నుంచి ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణలను ఎదుర్కొన్నారు. అదేవి ధంగా గూడూరు డిఎస్పీ శ్రీనివాస్ ఇసుకమాఫియా, క్రికెట్ బెట్టింగ్ వ్యవ హారాల్లో ఆది నుంచి వివిధ విమర్శలు ఎదుర్కొంటూనే ఉన్నారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పిహెచ్డి రామకృష్ణ జిల్లాలో శాంతిభద్రతలను క్రమబద్ధీకరించే క్రమంలో తీసుకుంటున్న సంచలన నిర్ణయాలు ప్రజలను ఆలోచింప చేస్తు న్నాయి. తొలుత ఎర్రచందనం అక్రమ రవాణాపై దృష్టిసారించిన అనంతరం ప్రస్తుతం క్రికెట్ జూదంపై పంజా విసిరారు. ఇందులో తవ్వేకొద్దీ ఎన్నో ఆసక్తికరమైన అంశాలు వెలుగుచూసినట్లు సమా చారం. క్రికెట్ బెట్టింగ్ ముఠా నాయకుడు కృష్ణసింగ్ను తొలుత అదుపులోకి తీసుకున్న పోలీసులు ఆయన్ను అత్యంత గోప్యంగా విచారించగా మరెంతో మందికి ఈ బెట్టింగ్ రాకెట్లో ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలు ఉన్నట్లు తెలి యవచ్చింది. సంబంధాలు ఉన్న వారిలో రాజకీయ నాయకులే కాకుండా పురప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వారిఅనుచరులు ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు మరింత మందిని అదుపులోకి తీసుకోగా నమ్మలేని నిజాలు వెలుగుచూశాయి. బుకీలు, పంటర్లతోపాటు వైకాపాకు చెందిన ఫ్లోర్లీడర్ రూప్కుమార్యాదవ్ కూడా పోలీస్ అదుపులో ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇంకా పోలీస్కు దొరకాల్సిన బుకీల కోసం అన్వేషణ కొన సాగుతోంది. దొరకాల్సిన బుకీలు నగరానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్య అధికార పార్టీ నాయకుల అనుచరులు కావడం గమనార్హం. అయితే ఈ బెట్టింగ్ వ్యవహారంలో పోలీస్ ఎవరెవ్వర్ని నిందితులుగా చూపిస్తారన్న విషయంపై సర్వత్రా సందిగ్ధం నెలకొంది. పోలీసుల అదుపులో ఉన్నవారిలో అటు అధికార పార్టీ, ఇటు ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు ఉండటంతో పోలీస్ నిర్ణయం ఏ విధంగా ఉంటుంది అన్న అంశంపై ఆసక్తికరమైన చర్చలు జరుగుతున్నాయి.

పోలీస్ బాస్ సంగతేమిటీ?: జిల్లాలో కొనసాగిన క్రికెట్ బెట్టింగ్ వ్యవహారానికి సంబంధించి చేయూతనిచ్చారన్న ఆరోపణలను ఎదుర్కొంటున్న ఓ పోలీస్ బాస్ సంగతేమిటీ అన్న అంశంపై జనాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. డిఎస్పీలు ఇద్దరిపై వేటు వేసిన నేపథ్యంలో ఉన్నతాధికారిని కూడా విచా రిస్తారా..అన్న మిమాంస జిల్లా వాసుల్లో నెలకొంది. ముడుపుల నుంచి ఆడి కారు వరకు ఆ బాస్ వ్యవహారం ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా అటు సోషల్ మీడియా, ఇటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో హాట్టాఫిక్గా మారిన నేపథ్యంలో రాష్ట్ర పోలీస్శాఖ, ప్రభుత్వం ఈ విషయమై ఎటు వంటి నిర్ణయం తీసుకుంటారు అన్నవిషయం ప్రజలను ఆలోచింపచేస్తుంది.

రెండురోజుల్లో మరింత మందిపై వేటు: క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంకు సంబంధించి మరో రెండురోజుల్లో మరికొంత మంది పోలీస్ అధికారులు, సిబ్బందిపై వేటు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పిహెచ్డి రామకృష్ణ ఇప్పటికే 32 మంది సిఐలకు వివిధ ఆరోపణలకు సంబంధించి చార్జ్మెమోలు దాఖలు చేసిన విషయం తెలిసిందే.

నెలాఖరునుంచి చేప పిల్లల పంపిణీ

మత్స్య శాఖ కమిషనర్ సువర్ణ

హైదరాబాద్, అగస్టు 1, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఈనెలాఖరు నుండి మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేయనున్నట్లు ఆశాఖ కమిషనర్ సి.సువర్ణ తెలిపారు. 2017-18 సంవత్సరానికిగాను ఎండిపోవు నీటి వనరులలో 35 నుండి 40 మిల్లీ మీటర్ల పరిమాణం కలిగిన సుమారు 50 కోట్ల చేప పిల్లలను, అలాగే ఏడాది పొడవునా నీరు ఉండే చెరువులు, జలాశయాల్లో 80 నుండి 100 మిల్లీ మీటర్ల పరిమాణం కలిగిన సుమారు 17 కోట్ల చేప పిల్లలను సేకరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈమేరకు మంగళవారం ఒక ప్రకటనలో ఈ చేప పిల్లలను సేకరించేందుకు జిల్లాల వారీగా కలెక్టర్ అధ్యక్షులుగా ఉన్న జిల్లా కొనుగోలు కమిటీ ఆధ్వర్యంలో ఇ-ప్రొక్యూర్మెంట్ పద్ధతి ద్వారా ధరలను నిర్ణయించామన్నారు. వీటి విలువ దాదాపు 52.5 కోట్ల రూపాయలుగా అంచనా వేసినట్లు చెప్పారు జిల్లా స్థాయి కమిటీలు బిడ్డర్కు సంబంధించి ఉత్పత్తి కేంద్రాల్లోని చేప పిల్లల సంఖ్య, నాణ్యతలను పరిశీలించి సప్లై ఆర్డరు ఇవ్వడం జరుగుతున్నట్లు ఆమె వివరించారు. గత ఏడాది చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని అక్టోబర్ 3వ తేదీన ప్రారంభించగా, మత్స్య శాఖ ఆధీనంలోని 74 జలాశయాలు, 3,865 చెరువుల్లో 22 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 27 కోట్ల చేప పిల్లలను వదలినట్లు తెలిపారు. గత ఏడాది రాష్ట్రంలో సెప్టెంబర్ 22 నుండి 25 తేదీ వరకూ కురిసిన భారీ వర్షాలకు జలాశయాలు, చెరువుల్లో నీరు చేరడంతో చేప పిల్లల పంపిణీని ప్రారంభించామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా పరిమితికి మించి చేప పిల్లలను పంపిణీ చేయలేదని స్పష్టం చేశారు. కేంద్ర మత్స్య పరిశోధన సంస్థలు ఇచ్చిన శాస్త్రీయ అంచనాల ప్రకారం త్వరితగతిన పెరిగే చేపల జాతులను నిర్ధారించి వాటిని మాత్రమే పంపిణీ చేశామని చెప్పారు. వీటికి సంబంధించి సుమారు 500 కోట్ల రూపాయల విలువైన దాదాపు 80 వేల టన్నుల మేర దిగుబడి వచ్చినట్లు కమిషనర్ సువర్ణ వెల్లడించారు.

పంపిణీకి రాజస్థాన్ గొర్రెలు

అధ్యయనానికి బృందాన్ని పంపాలి

సిఎం కెసిఆర్కు రామదాసప్ప నాయుడు లేఖ

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: రాజస్థాన్లోని బలీయమైన ఆరోగ్యంగాఉన్న గొర్రెలను మాత్రమే అర్హులైన లబ్ధిదారుకు పంపిణీ చేయాలని ముద్ర వ్యవసాయ, నైపుణ్యాభివృద్ధి బహుళార్థ సహకార సంఘం ఛైర్మన్ తిప్పినేని రామదాసప్ప నాయుడు సీఎం కె.చంద్రశేఖర్రావుకు రాసినలేఖలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలను లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కుల వృత్తుల అభివృద్ధి, గ్రామీణ స్థాయిలో ఉపాధిని పెంచడంలో భాగంగా గొర్రెల పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కాగా గొర్రెలను సరపరా చేయడంలో ఆంధ్రా, కర్ణాటక, మహారాష్ట్రలకు వెళ్లి పెంపకందారుల నుంచి అధికారులు గొర్రెలను కొనుగోలు చేస్తున్నప్పుడు రకరకాల సమస్యలు ఎదురవుతున్నట్లు ఆయన లేఖలో వెల్లడించారు. ఆంధ్రా, కర్ణాటక, మహారాష్ట్రల్లో రూ.9వేలు ఖరీదు చేసే గొర్రెలు... రాజస్థాన్లోని మేలైన గొర్రెలు రూ.4 వేలకు వస్తున్నాయని, వీటిని కొనుగోలు చేయడానికి తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక బృందాన్ని పంపి పరిశీలించవలసిందిగా ఆయన కోరారు. ఆ రాష్ట్రంలోని రైతులకు ముఖ్య ఆదాయ వనరు గొర్రెల పెంపకమే. అక్కడ సగటు వర్షపాతం 200-400 మి.మీ ఉన్నందున ప్రత్యామ్నాయంగా పశుసంపద, జంతు సంపద మేద దృష్టి కేంద్రీకరించినట్లు లేఖలో వివరించారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో గొర్రెలు చాలా చవకగా లభిస్తాయని, గొర్రెలు కూడా ఆరోగ్యంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. దీనిపై ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఆ రాష్ట్రానికి పంపించాలని ఆయన లేఖలో మనివి చేశారు. జూన్ 22 నుంచి జూలై 22 వరకు తలపెట్టిన 'రైతు చైతన్య యాత్ర'లో భాగంగా ఢిల్లీ, హర్యాన, రాజస్తాన్, గుజరాత్ నాలుగు రాష్ట్రాలలో నెల రోజుల పాటు దాదాపు 900 కి.మీ యాత్రను చేసినట్లు ఆయన వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలపై అవగాహనను కల్పించేందుకు ఈ యాత్రలో భాగంగా గొర్రెలపై ప్రత్యేక అధ్యయనం చేసినట్లు ఆయన తెలిపారు. మేలైన గొర్రెలను పంపిణీ చేయడంలో ఆ రాష్ట్ర ప్రజలు సుముఖత వ్యక్తం చేసినట్లు సిఎం కెసిఆర్కు రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు.

మైక్రోఇరిగేషన్కు నిధులు

హైదరాబాద్, అగస్టు 1, ప్రభాతవార్త: రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్ అమలు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం 138 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన పథకం కింద ఒక చుక్క అధిక పంట పేరుతో రాష్ట్రంలో అమలు జరుగుతున్న బిందు, తుంపర సేద్యాని ఈ నిధులను ఉపయోగిస్తుంది. రాష్ట్రంలో బిందు, తుంపర సేద్యం అమలు చేసేందుకు నిధుల కొరత ఉన్న దృష్ట్యా దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈనిధులను మంజూరు చేసింది. ఈమేరకు నిధులను విడుదల చేస్తున్నట్లు వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి సిపార్థసారధి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

'కాంగ్రెస్ చర్యలు తెలంగాణకు మచ్చ'

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: అధికార దాహంతో విచక్షణమరిచిన కాంగ్రెస్ నాయకుల చర్యలు తెలంగాణ రాష్ట్రప్రతిష్టనే దెబ్బతీసేలా ఉన్నాయని ఎమ్మెల్యే శ్రీనివాస్గౌడ్ ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 70ఏళ్లుపాలించిన పార్టీలు, టిఆర్ఎస్ మూడేళ్లపాలనచూసి కుళ్లు పెంచు కొని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయన్నారు. సుపరిపాలన, సిఎం కేసిర్ వినూత్న నిర్ణయాలతో అంతర్జాతీయంగా రాష్ట్రానికి వస్తున్న పేరు ప్రతిష్టలు చూసి కాంగ్రెస్ నాయకులు జీర్ణించు కోలేక పోతున్నారన్నారు. మూడేళ్ల పాలనకే ఇంత హైరానా పడుతున్న కాంగ్రెస్ నాయకలు ఏళ్లు గడిచేకొద్దీ గాలిల కలిసిపోతారన్నారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు మారకపోతేవారి పార్టీ పూర్తిగా కనుమరుగ వుతుందని ఆయన హెచ్చరించారు.

తెలంగాణలో ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు షురూ

- డాక్యుమెంట్ రైటర్ల వ్యవస్థకు మంగళం

- కొత్త విధానంపై అవగాహన లేమిలో రెవెన్యూ సిబ్బంది

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: తెలంగాణ రెవెన్యూ శాఖ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. మంగళవారం నుంచి ఈ కొత్త విధానం రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. ప్రస్తుత పన్నులు చెల్లించడం, ఆన్లైన్లో స్లాట్లు బుకింగ్ మాదిరిగానే ఆన్లైన్లో 15 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. గతంలో రిజిస్ట్రేషన్ కోసం డాక్యుమెంట్ రైటర్లపై ఆధారపడటంతో ఈ తతంగమంతా అక్కడే నడిచి చివరికి భారీ భూకుంభకోణాల దిశగా దారితీసింది. డాకు ్యమెంట్ రైటర్లు, సబ్ రిజిస్ట్రార్ల కలసి చాలా చోట్ల రూ. వేల కోట్ల భూ కుంభకోణలకు తెరలేపారు. ముఖ్యంగా భూదాన్ భూముల వ్యవహారం ప్రభుత్వానికి తలనొప్పి తెచ్చి పెట్టడంతో ప్రభుత్వం ఈ కొత్త విధానానికి రూపకల్పన చేసింది. ఇక రిజిస్ట్రేషన్ శాఖ వెబ్సైట్లో పబ్లిక్ డేటా ఎంట్రీ అనే ఆప్షన్ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతభూములైనా క్రయవిక్రయాలతో సహా వివిధ రకాల రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకునేలా నిత్యం స్లాట్లను బుక్ చేసుకునే అవకాశం కలుగుతుంది. కొత్తగా అమలులోకి తీసుకొచ్చిన ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పద్ధతి ద్వారా రిజిస్ట్రేషన్లు పారదర్శకంగా జరగడంతో పాటు క్రయవిక్రయాల నమోదులో తప్పులకు అవకాశం ఉండదని, రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన అవసరం ఉండదనీ, అధికారులు స్పష్టం చేస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద బోర్డుల ఏర్పాటు చేయకపోవడం, ప్రచార, ప్రసార సాధనాల్లో అవగాహన కలిగించకపోవడంతో ప్రజలు అయోమయానికి గురయ్యే అవకాశం ఉంది. దీనిపై ప్రభుత్వం రెవెన్యూ సిబ్బంది, ప్రజలకు అవగాహన కలి ్పంచకుంటే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. అయితే రిజిస్ట్రేషన్ సమయంలో వివరాలన్నీ క్రయవిక్రయదారులే నమోదు చేస్తారు కనుక తప్పులు జరిగితే రిజిస్ట్రేషన్ శాఖ బాధ్యత వహించక పోవటంతో ప్రజలు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉంది.

రాచకొండ పరిధిలో మరో నేరగాడిపై పిడి అమలు

మట్కా కింగ్ మహేష్ జైలుకు తరలింపు

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: రాచకొండ కమిషనరేట్ పరిధిలో కరుడుగట్టిన నేరగాళ్లపై పిడి అమలు కొనసాగుతూనే వుంది. గడచిన కొన్ని నెలలుగా 15 మందికి పైగా నేరగాళ్లపై పిడి అమలు చేసి జైలుకు తరలించిన ఉన్నతాధికారులు తాజాగా మట్కా కింగ్గా పేరొందిన కుక్కల మహేష్ అనే మరో పాత నేరగాడిపైనా ఈ చట్టాన్ని వర్తింప చేసి చర్లపల్లి జైలుకు తరలించారు. రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నగర శివార్లలోని మల్కాజిగిరి పరిధి లో గల ఉప్పరిగూడకు చెందిన మహేష్ (36) 15 ఏళ్లకు పైగా నేరాలు చేస్తున్నాడు. వృత్తిరీత్యా పళ్ల వ్యాపారి అయిన ఇతను ఇందులోలా భాలు లేక పోవడంతో చా టుమాటుగా గుడుండా అమ్మకాలు చేయడం, మట్కా, సట్టా నిర్వహించడం చేసేవాడు. ఇదే సమయంలో తనకు ఎదురు తిరిగిన వారిపై భౌ తిక దాడులకు దిగేవాడు. భార్య ఇద్దరు పిల్లలు వున్న మహేష్ను పోలీసులు 11 సార్లు అరెస్టు చేయగా ఇందులో రెండు కేసుల్లో జైలు శిక్ష కూడా అనుభవించాడు. మి గతా కేసుల్లో ట్రయల్స్ నడుస్తున్నాయి. మహేష్ ప్రవర్తనలో మార్పు తెచ్చేందుకు పోలీసులు చాలాసార్లు ప్రయత్నించినా కుదరలేదు. దీంతో ఇతనిపై పిడి అమలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీని తరువాత నిందితుడిని మంగళవారం అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు తరలించారు.

30మంది నిరుద్యోగులకు కారుణ్య నియామకాలు

హైదరాబాద్ ఆగస్టు 1, ప్రభాతవార్త: ప్రింటింగ్ మరియు స్టేషనరీ సంస్థలో పనిచేస్తూ చనిపోయిన 30మంది ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామక పత్రాలను మంగళవారం జిఎడి ప్రిన్సిపల్ సెక్రటరీ అదర్సిన్హా అందచేశారు. ఉద్యోగాలు పొందిన వారంతా అంకిత భావంతో పనిచేయాలని ఆయన తెలిపారు. వీరి ఉద్యోగాలకు సంబంధించిన ఫైలు 5 ఏళ్లుగా పెండింగ్లో ఉండగా ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎస్పిసింగ్ ఆదేశాల మేరకు తెరిచి క్లియర్చేసి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ అభ్యర్థులకు సాధారణ పరిపాలనశాఖ ద్వారా వివిధ హెచ్ఓడి కార్యాలయాల్లో పోస్టింగులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జిఎడి(సర్వీసులు) జాయింట్ సెక్రటరీ అప్పారావు, అడిషనల్ సెక్రటరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ అడ్మిషన్ల గడువు పెంపు

హైదరాబాద్, ఆగష్టు 1 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజీల్లో అడ్మిషన్లకు గడువును ఈనెల 5వ తేదీ వరకు పొడిగించారు. ఈమేరకు ఇంటర్ బోర్డు మంగళవారం తెలిపింది. రాష్ట్రంలోని ఇంటర్ కాలేజీల్లో ఉచితంగా పుస్తకాలు..పరీక్ష ఫీజును మినహాయింపు వల్ల ఎక్కువ మంది విద్యార్థులు చేరారని పేర్కొంది. ఇంకా ఎక్కువ మందికి అవకాశం ఇవ్వాలని అడ్మిషన్ గడువు పెంచినట్లు బోర్డు తెలిపింది.

నెరవేరని 'జిల్లాకో మెడికల్ కాలేజీ హామీ'!

కరీంనగర్లో మాజీ ఎంపి పొన్నం నిరాహారదీక్ష

హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త: తెలంగాణ జిల్లాల్లో వైద్య కళాశాలల ఏర్పాటు చేస్తామన్న టిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఆ మాట మరిచిపోయిందని మూడేళ్ల పాలన పూర్తయినా.. ప్రభుత్వ హామీ ఏమైందో తెలియదని మాజీ ఎంపీ, టిపిసిసి ఉపాధ్యక్షుడు పొన్న ప్రభాకర్ విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల కోసం కరీంనగర్, నల్గొండ జిల్లాల్లో ఆందోళనలు ఉధృతంగా సాగుతున్న నేపథ్యంలో కరీంనగర్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటుడిమాండ్తో త్వరలో నిరాహారదీక్షకు దిగనున్నట్లు ఇప్పటికే పొన్నం వెల్లడించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో వైద్య కళాశాలలు ఉన్న చోట సౌకర్యా లను మరిం తగా విస్తరించడంతో పాటు ప్రతీ జిల్లాలోనూ కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే మంజూ రైన మహబూబ్నగర్ వైద్య కళాశాల మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చసేందుకు రూ. 450 కోట్లను మంజూరు చేసింది. రెండో దశలో నల్లగొండ, కరీంనగర్, మెదక్ జిల్లాలలో వైద్య కళాశాలల ఏర్పా టుపై దృష్టి సారించి స్థల సేకరణకు స్థానిక అధికారులను ఆదేశించించింది.

నియంతృత్వ పాలనపై ఐక్య పోరాటం

- తెలంగాణ ప్రజాస్వామిక వేదిక పిలుపు

హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 1, ప్రభాతవార్త: గోదావరీ పరివాహక ప్రాంతంలో అరాచకాల పరిశీలనకు వెళ్ళిన నిజనిర్ధారణ బృందాన్ని అరెస్ట్ చేయడం అత్యంత హేయనీయమని తెలంగాణ ప్రజాస్వామిక వేదిక ఆరోపించింది. సోమాజీగూడ ప్రెస్క్లబ్లో చత్తీస్ఘడ్ జైల్ నుంచి విడుదలైన ఏడుగురు నిజనిర్ధారణ సభ్యులతో కలిసి తెలంగాణ ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరరావు, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ దశాబ్దాల తరబడ త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో ప్రజాస్వామిక హక్కులు ప్రజలకు దక్కట్లేదని నియంతృత్వ పాలన సాగిస్తుందని ఆరోపించారు. అధికారంలోని వచ్చిన నాలుగు రోజులకే బూటకపు ఎన్కౌంటర్లతో ప్రారంభమైన ప్రభుత్వ పాలన నేడు తెలంగాణ ప్రజాస్వామిక వేదిక నాయకులను చత్తీస్ఘడ్ పోలీసులకు అప్పజెప్పి అక్రమ అరెస్ట్ చేయించడం వరకు దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రజల హక్కుల గురించి మాట్లాడితే లాఠీ చార్జీలు, అక్రమ అరెస్టులు, లాకప్ హత్యలు, బూటకపు ఎదురు కాల్పులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. గత డిసెంబర్ 24న తెలంగాణ రాష్ట్ర, చత్తీస్ఘడ్ రాష్ట్ర పోలీసులు ఏడుగురు సభ్యులతో కూడిన న్యాయవాదులు, జర్నలిస్టులు, గిరిజన నాయకులు, విద్యార్థుల బృందాన్ని అరెస్ట్ చేసి చత్తీస్ఘడ్లోని కుంట పోలీస్స్టేషన్లో అక్రమంగా నిర్బంధించారని ఆపైన డిసెంబర్ 26న అక్రమ కేసులు బనాయించి సుకుమా న్యాయస్థానం ముందు హాజరుపరచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా జైల్ నుంచి విడుదలైన ప్రజా సంఘాల నాయకులు చత్తీస్ఘడ్లోని జైల్లో అనుభవించిన ఇబ్బందుల గురించి మీడియాకు వివరించారు. కనీసం చత్తీస్ఘడ్ పోలీసులు ఏ కేసులో తమను అరెస్ట్ చేశారో కూడా వివరించలేకపోయారని, అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ జైల్లోని పరిస్థితులు దయనీయంగా ఉన్నాయని ఎంతోమంది నిరక్షరాసులు అక్రమకేసుల్లో అరెస్టై ఏళ్ళ తరబడి జైల్లో మగ్గుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాస్వామిక వేదిక

విద్యుత్ కార్మికుల క్రమబద్ధీకరణపై కోర్టుకు వెళ్లడాన్ని నిరసిస్తూ ఆందోళన

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: విద్యుత్ కార్మికుల క్రమబద్ధీకరణపై కోర్టుకు వెళ్లడాన్ని నిరసిస్తూ తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జెఎసి ఆధ్వర్యంలో విద్యుత్సౌధలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహబూబ్నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్గౌడ్, విద్యుత్ సంఘాల నేతలు అంజయ్య, శివాజీ, జానయ్య, రవి, రాజేష్, వాణి, సత్యనారాయణ, టిఆర్వికెఎస్ రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షులు కమలాకర్రావు, బండారు బాస్కర్, కరెంట్రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నో ఏళ్ల కలలు సాకారం చేస్తుంటే అడ్డుపడడం సరికాదని విమర్శించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున కార్మికులు హాజరై కోర్టుకు వెళ్లిన వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

వైజాగ్ ఎయిర్పోర్టు సదుపాయాల కల్పనపై

రెండు వినతులు: కేంద్ర సహాయ మంత్రి జయంత్ సిన్హా

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: విశాఖపట్టణం విమానాశ్రయంలో ప్రయాణీకులకు మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ నుంచి ఈ యేడాది రెండు విజ్ఞప్తులు వచ్చాయని పౌర విమానయాన శాఖ సహాయమంత్రి జయంత్ సిన్హా మంగళవారం రాజ్యసభలో వెల్లడించారు. వైఎస్సార్సీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం మిస్తూ, విశాఖ ఎయిర్పోర్టులో ప్రయాణీకుల సౌకర్యార్థం అదనంగా కుర్చీలు, మందుల షాపు, డిమెస్టిక్ సెక్యూరిటీ ప్రదేశం పెంపు, అదనపు ఎంట్రీ పాయింట్లు, సెక్యూరిటీ చెక్ పాయింట్లు, అంతర్జాతీయ పర్యాటకులు, మహిళా పర్యటకుల సౌకర్యం కోసం పోలీసు ఔట్పోస్టు శిక్షితులైన టూరిస్టు గైడ్లు వంటి సదుపాయాలను కల్పించాల్సిందిగా విజ ్ఞప్తి వచ్చినట్లు మంత్రి తెలిపారు. విశాఖపట్టణం ఎయిర్పోర్టు 24గంటలు పనిచేస్తుందని, దీనిపై నేవీ ఎలాంటి ఆంక్షలు విధించలేదని, ఎయిర్పోర్టులో ఆరు విమానాలు నిలిపిఉంచడానికి పార్కింగ్ బేల పూర్తయినట్లు మరో ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపారు.

రేరాకు మోక్షం, నిబంధనలను విడుదల చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: ఎట్టకేలకు రియల్ చట్టానికి మోక్షం కలిగిస్తూ జి.ఓ.నెంబర్.202ను పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేయటంపై సర్వత్రా హర్షం వెల్లువెత్తుతోంది. కేంద్ర చట్టం ప్రకారం నిబంధనలు రూపొందించిన ఈ ఉత్తర్వులు ఈ ఏడాది జనవరి నుంచి ఇది అమలులోకి వస్తుందని పేర్కొంది. ఇందుకోసం హైకోర్టు చీఫ్ జస్టిస్ అధ్యక్షతన సెలక్షన్ కమిటీ రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ అథారిటీని ఏర్పాటుచేస్తుంది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారిని చైర్మన్గా 25 సంవత్సరాల రియల్ రంగంలో అనుభవం ఉన్న వారు సభ్యులుగా ఇందులో ఉంటారు అథారిటీ ఏర్పడే వరకు పురపాలక శాఖ కార్యదర్శి చైర్మన్గా ఉండనున్నారు. కొత్త ప్రాజెక్టులు అథారిటీలో రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా క్రయ విక్రయాలు చేసుకోవడానికి వీలుండదు. ఏ ప్రాజెక్టు కోసం బ్యాంకు అకౌంట్ తెరవాలని, 70శాతం నిధులను డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. సకాలంలో ప్రాజెక్టును పూర్తిచేయకుంటే బ్యాంకు వడ్డీ రేట్లతో పాటు 2% పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. లే ఔట్ పర్మిషన్కు ప్రతి చదరపు మీటర్కు రూ.5లు రూపాయలు, గరిష్టంగా రెండు లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. రెసిడెన్షియల్ నిర్మాణం అయితే 1000 చదరపు మీటర్ వరకు చదరపు మీటర్కు రూ.5రూపయలు, అంతకంటే ఎక్కువ అయితే చదరపు మీటర్కు రూ.10 రూపాయలు గరిష్టంగా రూ.5లక్షలు అథారిటీలో రిజిస్ట్రేషన్ కోసం కట్టాల్సి ఉంటుంది.

బి, డి ఫార్మా ఫస్టు ఫేజ్లో 7367 సీట్ల కేటాయింపు

హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త: రాష్ట్రంలోని బి, డి ఫార్మసీ సీట్ల తొలివిడత కేటాయింపు మంగళవారం చేశారు. టిఎస్ఎంసెట్లో క్వాలిఫై అయిన బిపిసి అభ్యర్థులకు ఈ సీట్లను కేటాయించారు. మొత్తం 67,343 మంది ఈకోర్సులకు క్వాలిఫై కాగా..13,176 మంది ఈ ఫస్టు పేస్కు సర్టిఫికేట్ వెరిఫికేషన్కు హాజరయ్యారు. వీరిలో 12,250 మంది ఆప్షన్లు పెట్టుకోగా..మొత్తం సీట్లు 7367 అంతమందికి పూర్తిగా కేటాయించారు. ఒకవేళ ఇందులోఎవరైనా జాయిన్ కాకపోతే తుది విడత కేటాయింపు ఉంటుందని అధికారులు తెలిపారు. కాగా ఈనెల 7వ తేద వరకు ఆయా ఫార్మసీ కాలేజీల్లో కేటాయించిన సీట్లలో చేరాలని ఎంసెట్ కన్వీనర్ వాణిప్రసాద్ కోరారు.

సరికొత్త చర్చకు తెరదీసిన రవిశాస్త్రి

ఎవరు గ్రేట్! కోహ్లీ..ధోనీ?





ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: టీమిండియా హెడ్ కోచ్ రవిశాస్త్రి కొత్త వాదనకు తెరతీశాడు. కోహ్లీ, ధోనీల్లో ఎవరు గొప్ప అన్నదే ఆ చర్చ..! టెస్టుల్లో అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా ఉన్న ధోని రికార్డుని ప్రస్తుత కెప్టెన్ విరాట్ కోహ్లీ తప్పకుండా అధిగమిస్తాడని ప్రధాన కోచ్ రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు. ఆనంద్ బజార్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రవిశాస్త్రి పలు విషయాలు వెల్లడించారు. కెప్టెన్‌గా కోహ్లీ ఎదుగుతున్న తీరు ధోనీని అందుకునేలా ఉంది. కోచ్‌గా, ప్లేయర్‌గా, కామెంటేటర్‌గా గత 35 ఏళ్లుగా క్రికెట్‌తో ముడిపడి ఉన్నాను. సచిన్ టెండూల్కర్ మినహాయిస్తే, కోహ్లీ లాగా రికార్డులు బద్దలు కొట్టే ఆటగాడిని చూడలేదు. కెరీర్ సగంలోనే అతడు దిగ్గజాలను చేరకున్నాడు. అసలు కోహ్లీ ఎక్కడ ఆగుతాడో అని నాకు ఇప్పటికీ ఆశ్చర్యం వేస్తోంది. ధోనీ ఎదిగిన బాటలో కోహ్లీ పయనిస్తున్నాడు. కెప్టెన్‌గా డాన్ బ్రాడ్‌మన్ 101.51, స్టీవ్ స్మిత్ 73.27 తర్వాత అత్యుత్తమ సగటు కోహ్లీదే (61.09) కావడం విశేషం. అతడు వారిద్దరినీ దాటేయడం మనం చూడొచ్చు అని రవిశాస్త్రి అన్నాడు.గతంలో ఏ భారత జట్టుకి సాధ్యం కాని ఘనతలను సాధించే సత్తా ఇప్పటి జట్టుకు ఉందని శాస్త్రి చెప్పాడు. గత రెండేళ్లుగా ఇదే జట్టు కలిసి ఆడుతోందని, మంచి ఫలితాలను సాధించడానికి ఇది బాగా కలిసొస్తుందని శాస్త్రి చెప్పాడు. 22ఏళ్ల తర్వాత 205లో ఇదే జట్టు శ్రీలంకలో 2-1తో టెస్టు సిరీస్ గెలిచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశాడు. గత రెండు దశాబ్దాలలో ఎంతో మంది గొప్ప క్రికెటర్లు భారత జట్టులో ఉన్నప్పటికీ, ఎవరికీ ఈ ఘనత సాధ్యం కాలేదని అన్నాడు. ధోని కెప్టెన్సీలో టీమిండియా 60 టెస్టు మ్యాచ్‌లాడగా అందులో 27 టెస్టుల్లో విజయం సాధించగా, 18 టెస్టుల్లో ఓటమి, 15 టెస్టులు డ్రాగా ముగిశాయి. ధోని భారత్‌కు రెండు ప్రపంచ కప్‌లు (వరల్డ్ కప్, టీ20 వరల్డ్ కప్) అందించాడు. మరో వరల్డ్ టీ20లో జట్టుని రన్నరప్‌గా నిలిచేలా చేశాడు. మరో వరల్డ్ టీ20 సెమీ ఫైనల్స్ ఆడటంతో పాటు, వరల్డ్ కప్‌లో సెమీ ఫైనల్ కూడా ఆడేలా చేశాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అతడి రికార్డుల గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు. సరిగ్గా ఇప్పుడే కోహ్లీ కూడా అదే దారిలో పయనిస్తున్నాడు అని రవిశాస్త్రి అన్నాడు. కోహ్లీ కెప్టెనీ ్సలో ఇప్పటివరకు 20 టెస్టులకు పైగా కెప్టెనీ ్స వహించగా భారత్ 17 టెస్టు విజయాలను సొంతం చేసుకోగా, మూడు టెస్టుల్లో ఓటమి, ఏడు టెస్టులు డ్రాగా ముగిశాయి. టెస్టుల్లో ధోని 60మ్యాచుల్లో 27 విజయాలు (45శాతం), గంగూలీ 49 టెస్టుల్లో 21 విజయాలు (42.85) అందించారని రవిశాస్త్రి పేర్కొన్నాడు.



మిథాలీరాజ్‌కు బిఎండబ్ల్యు కారు బహూకరణ

గచ్చిబౌలి, ఆగస్టు 1 ప్రభాతవార్త: భారత క్రికెట్ మహిళల జట్టు కెప్టెన్ మిథాలీరాజ్ బీఎండబ్ల్యు కారును బహుమతిగా అందుకుంది. భారత మహిళల క్రికెట్ జట్టు వరల్డ్‌కప్‌లో ఫైనల్ వరకు చేరి రన్నరప్‌గా నిలువడంతో కెప్టెన్ మిథాలీరాజ్‌కు తెలంగాణ బాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వి.ఛాముండేశ్వరీనాథ్ మంగళవారం గచ్చిబౌలిలోని పుల్లెల గోపిచంద్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో ఈకారును బహుకరించారు. ప్రపంచ మహిళా క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసి రికార్డు సృష్టించిన మిథాలీరాజ్‌కు కారును బహుకరిస్తానని గతంలోనే చాముండేశ్వరీనాథ్ వాగ్దానం చేశారు. ఈమేరకు తాజాగా ప్రపంచ కప్‌లో భారత మహిళలు ఫైనల్‌కు చేరుకోవడం, కెప్టెన్‌గా మిథాలీరాజ్ జట్టును విజయపథంలో నడిపించడంతో మంగళవారం ఛాముండేశ్వరీనాథ్ ఈ కారును అందజేశారు. గతంలో 2005లో భారత మహిళల క్రికెట్‌జట్టు ప్రపంచ కప్ ఫైనల్‌కు వెళ్లిన సందర్భంగా సైతం చాముండేశ్వరీనాథ్ మిథాలీరాజ్‌కు అప్పట్లో కారు బహుకరించారు. ఈ సందర్భంగా మిథాలీరాజ్ మాట్లాడుతూ మహిళల క్రికెట్‌కు మంచి రోజులు వచ్చాయన్నారు. తమకు సైతం తగిన గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. క్రీడాకారులను గుర్తించి ప్రోత్సాహం అందిస్తున్న ఛాముండేశ్వరీనాథ్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఛాముండేశ్వరీనాథ్ మాట్లాడుతూ కెప్టెన్‌గా మహిళల జట్టును ప్రపంచ కప్ ఫైనల్‌కు తీసుకువెళ్లడంతోపాటు మిథాలీరాజ్ 6వేల పరుగులు పూర్తి చేసుకున్న మొదటి మహిళా క్రికెటర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్ మాట్లాడుతూ ప్రపంచ కప్‌లో మహిళల జట్టును మిథాలీరాజ్ కెప్టెన్‌గా విజయవంతంగా నడిపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులతో పాటు గోపిచంద్ అకాడమీ సభ్యులు పాల్గొన్నారు.

తొలి రెండు స్థానాల్లో భారత్ స్పిన్నర్లు



దుబాయి: గాలే వేదికగా ఆతిథ్య శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో కోహ్లీసేన 304 పరుగుల తేడాతో ఘన విజయం సాధించడంతో ఐసిసి ప్రకటించిన తాజాగా ర్యాంకుల్లో భారత ఆటగాళ్లు తమ ర్యాంకులను మెరుగుపరుచుకున్నారు. మంగళవారం ఐసిసి ప్రకటించిన టెస్టు ర్యాంకుల్లో భారత స్పిన్నర్లు తొలి రెండు స్థానాల్లో నిలిచారు. టెస్టుల్లో టాప్ బౌలర్ల జాబితో రవీంద్ర జడేజా 897 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవగా, రవిచంద్రన్ అశ్విన్ శ్రీలంక స్పినర్ రంగనా హెరాత్‌ని వెనక్కినెట్టి రెండోస్థానంలో ఉన్నారు. గాలె టెస్టులో జడేజా ఆరు వికెట్లు పడగొట్టిన విషయం తెలిసిందే. జడేజా తర్వాత అశ్విన్ (849), జేమ్స్ అండర్‌సన్ (828), రంగనా హెరాత్ (828), హెజిల్ వుడ్ (826) తర్వాత స్థానాల్లో ఉన్నారు. ఇక బ్యాట్స్‌మెన్ల విషయానికి వస్తే పుజారా నాలుగో స్థానంలో నిలవగా, కెప్టెన్ విరాట్ కోహ్లీ ఐదో స్థానంలో నిలిచారు. తొలి స్థానంలో ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్‌స్మిత్ (941)తో నిలవగా., తర్వాత జోరూట్ (885), కేన్ విలియమ్సన్ (880), ఛతేశ్వర పుజారా (866), విరాట్ కోహ్లీ (826) ఉన్నారు. లంకతో జరిగిన తొలి టెస్టులో ఈ ఇద్దరూ సెంచరీలు చేయడం విశేషం. గాలె టెస్టులో సెంచరీతో చెలరేగిన ఓపెనర్ శిఖర్ ధావన్ 21స్థానాలు ఎగబాకి 39వ స్థానంలో నిలిచాడు. ఇక శ్రీలంక ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్ రెండు స్థానాలు ఎగబాకి 17వ స్థానంలో నిలిచాడు. గాలె టెస్టులో మాథ్యూస్ 83 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. ఇక టెస్టు జట్టు ర్యాంకింగ్స్‌లో టీమిండియా నంబర్‌వన్ స్థానంలోనే కొనసాగుతోంది. దక్షిణాఫ్రికాతో సోమవారం ముగిసిన మూడో టెస్టులో 112, 31 పరుగులతో ఇంగ్లాండ్ విజయంలో కీలక పాత్ర పోషించిన బెన్ స్టోక్స్ అనూహ్యంగా 12 స్థానాలు ఎగబాకి 25వ స్థానానికి చేరుకున్నాడు.

రెండో టెస్టుకు శ్రీలంకకు మరో ఎదురుదెబ్బ



కొలంబో: సొంతగడ్డపై తొలి టెస్టులోనే భారత్ చేతిలో ఓడిపోయిన శ్రీలంక జట్టుని గాయాల బెడద వీడటం లేదు. ఇప్పటికే అసేల గుణరత్నె గాయం కారణంగా ఏకంగా సిరీస్‌కే దూరమవగా, తాజాగా పేస్ బౌలర్ సురంగ లక్మల్ వెన్నునొప్పితో రెండో టెస్టుకి దూరం కానున్నాడు. అయితే గాయంతో తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కి దిగలేకపోయిన స్పిన్నర్ రంగనా హెరాత్ ఫిట్‌నెస్ సాధించినట్లు శ్రీలంక జట్టు మేనే జ్‌మెంట్ వెల్లడించింది. కొలంబో వేదికగా గురువారం నుంచి రెండో టెస్టు ఆరంభం కానుంది. గాలె వేదికగా జరిగిన తొలిటెస్టుకి కెప్టెన్ దినేశ్ చండీమాల్ అనారోగ్యం కారణంగా దూరమవడంతో రంగనా హెరాత్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈమ్యాచ్‌లో శిఖర్ దావన్, ఛతేశ్వర్ పుజారా శతకాలు బాదడంతో తొలి ఇన్నింగ్స్‌లో 600 పరుగులు చేసి మ్యాచ్‌పై పట్టుబిగించిన భారత్ చివరికి 304పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. లక్మల్ స్థానంలో లాహిరు తిరుమానే గాయపడిన అసేల గుణరత్నె స్థానంలో దినేశ్ చండీమాల్ జట్టులోకి రానున్నారు.

కోహ్లీ జెర్సీకి రూ.3.25లక్షలు



లండన్: పాక్ క్రికెటర్ జట్టు మాజీ సారథి షాహిద్ అఫ్రిది తనవద్ద ఉన్న విరాట్ కోహ్లీ జెర్సీకి వేలం నిర్వహించారు. అఫ్రిది 'ఎస్ఏ ఫౌండేషన్' పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థను నిర్వహిస్తున్నాడు. ఈనేపథ్యంలో ఆదివారం లండన్‌లో అఫ్రిది ప్రత్యేక విందు కార్యక్రమం ఏర్పాటు చేశాడు. అనంతరం తన దగ్గర ఉన్న భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ జెర్సీకి వేలంపాట నిర్వహించాడు. వేలంలో ఈజెర్సీ 4,300 యూరోలకు(సుమారు రూ. 3,25,740) అమ్ముడు పోయింది. దీంతో పాటు తన దగ్గర పలువురి ఆటగాళ్లకు చెందిన జెర్సీలను అఫ్రిది వేలంలో ఉంచాడు. వేలం ద్వారా వచ్చిన నగదును తన ఫౌండేషన్ ద్వారా చిన్నారుల విద్య కోసం వినియోగించనున్నట్లు ఈ సందర్భంగా అఫ్రిది తెలిపాడు. 2016లో భారత్‌లో టీ20 ప్రపంచకప్ టోర్నీ సమయంలో కోహ్లీ, అఫ్రిదికి తన జెర్సీని కానుకగా అందజేశాడు. టోర్నీలో భాగంగా గ్రూప్ స్టేజ్‌లో ఇరు జట్ల మధ్య మ్యాచ్ అనంతరం కోహ్లీ జెర్సీపై భారత ఆటగాళ్లు కోహ్లీ,యువరాజ్ సింగ్, నెహ్రా, బూమ్రా, రైనా, పవన్ నేగి, సమి, జడేజా, భువనేశ్వర్, రహానే, ధావన్, అశ్విన్, పాండ్య సంతకాలు చేసిన జెర్సీని అఫ్రిదికి అందజేశారు. అఫ్రిది లండన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి క్రికెటర్లు మహ్మద్ అమిర్, ఇమాద్ వసీం కూడా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో వారిద్దరూ కలిసి అఫ్రిది ఫౌండేషన్ తరుపున థార్ ఆస్పత్రికి 20 మంచాలను అందజేస్తున్నట్లు ప్రకటించారు.

డెఫ్ అథ్లెట్ల ఆవేదన: స్వాగత ఏర్పాట్లు లేవని ఎయిర్‌పోర్టులో నిరసన





న్యూఢిల్లీ: గతేడాది రియోలో ఒలింపిక్స్, పారా ఒలింపిక్స్ పోటీల్లో పతకాలు గెలిచి స్వదేశానికి చేరుకున్న క్రీడాకారులకు అభిమానులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్రహ్మరథం పట్టాయి. వారం రోజుల క్రితం మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఓటమి చవిచూసి భారత్‌కు చేరుకున్న మిథాలీ సేనకు ముంబయిలో ఘనస్వాగతం పలికారు. తాజాగా టర్కీలో ముగిసిన డెఫ్లింపిక్స్‌లో ఐదు పతకాలు (ఒక స్వర్ణం సహా) గెలిచి భారత్ చేరకున్న క్రీడాకారులకు ఢిల్లీ విమానాశ్రయంలో నిరాశ ఎదురైంది. దీంతో వారు విమానాశ్రయం నుంచి బయిటకు వచ్చేదిలేదని తేల్చిచెప్పారు.క్రీడాకారులు సహాయ సిబ్బంది సహా మొత్తం 46మంది డెఫ్లింపిక్స్ పోటీలను ముగించుకుని మంగళవారం ఉదయం ఢిల్లీ చేరుకున్నారు. అభిమానులు, ప్రభుత్వం నుంచి తమకు ఊహించని రీతిలో స్వాగతం లభిస్తుందని వారంతా అనుకున్నారు. కానీ, వారిని విమానాశ్రయంలో గుర్తించిన వారే లేరు. ఇక స్వాగత ఏర్పాట్లు ఎక్కడా కనిపించలేదు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన క్రీడాకారులు, సిబ్బంది, తాము సాధించిన పతకాలను తిరిగి వెనక్కి ఇచ్చేస్తామని తెలిపారు. ఆగస్టు 1న స్వదేశానికి చేరుకుంటామని కేంద్రమంత్రిత్వ శాఖకు ముందుగానే తెలియజేశామని వారుచెప్పారు. డిఫ్లెంపిక్సలో గతంలో ఎన్నడూ సాధించని రీతిలో మన క్రీడాకారులు ఇప్పుడు స్వర్ణంతో సహా ఐదుపతకాలు కైవసం చేసుకున్నారన్నారు. ఈసందర్భంగా ఆల్ ఇండియా డెఫ్ కౌన్సిల్ ప్రతినిధి షా మాట్లాడుతూ ఒలింపిక్స్, పారా ఒలింపిక్స్‌లో పతకాలు సాధించి ఆటగాళ్లు స్వదేశం చేరుకున్న సమయంలో సంబరాలు చేసుకున్నాం. గతంలో ఎన్నడూలేని విధంగా ఈసారి మనక్రీడాకారులు ఐదు పతకాలతో తిరిగి వచ్చారు. మరి ఇప్పుడు ఆ వేడుకలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. జూలై 25న క్రీడల మంత్రి విజయ్ గోయల్‌కి ఆగస్టు 1న భారత్ చేరకుంటామని మెయిల్ చేశాం. వారి నుంచి ఎలాంటి స్పందన లేదు. అని ఆయన తెలిపారు. డెఫ్లింపిక్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో శేఖర్‌తో జోడీ కట్టిన తెలంగాణ అమ్మాయి జఫ్రీన్‌కాంస్య పతకం సాధించిన విషయం తెలిసిందే.

ఉమెన్ సూపర్ సిరీస్‌కు హర్మన్ ప్రీత్ కౌర్ దూరం



న్యూఢిల్లీ: గాయం కారణంగా భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ ఉమెన్స్ సూపర్ సిరీస్ టీ20కి దూరమైంది. ఇంగ్లాండ్ వేదికగా ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 1వరకు ఈ లీగ్ జరగనుంది. ఈ లీగ్ హర్మన్‌ప్రీత్ కౌర్ సుర్రే స్టార్స్ తరుపున ప్రాతినిధ్యం వహిస్తోంది. ఇటీవలే ఇంగ్లాండ్‌లో ముగిసిన ఐసిసి ఉమెన్ వరల్డ్ కప్‌లో భాగంగా జరిగిన రెండో సెమీ ఫైనల్లో ఆస్ట్రేలియాపై 171 పరుగులతో అజేయంగా నిలిచి టీమిండియా ఫైనల్‌కు అర్హత సాధించడంలో కౌర్ కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈసమయంలో హర్మన్ భుజం నొప్పితో బాధప డింది. ఒకానొక సమయంలో లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌లో జరిగే ఫైనల్లో ఆడుతుందా? లేదా అనే అనుమానాలు కూడా తలెత్తాయి. ఫైనల్ కావడంతో తప్పనిసరిగా ఆడాలని భావించినా హర్మన్ నొప్పిని భరిస్తూ బరిలోకి దిగింది. ఫైనల్లో హర్మన్ 51 పరుగులు చేసి అవుటైన సంగతి తెలిసిందే. ఈమ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ చేతిలో భారత మహిళల జట్టు 9 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ పర్యటన ముగించుకుని గత వారంలో మిథాలీసేన భారత్ చేరుకున్న సంగతి తెలిసిందే. బిసిసిఐ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం అనంతరం హర్మన్ ముంబైలోని ఓ ఆస్పత్రిలో స్కానింగ్ తీయించుకోగా డాక్టర్లు ఆమెకు నెలరోజుల పాటు విశ్రాంతి తీసుకోమని సూచించారు. దీంతో ఆమె ఆగస్టు 10 నుంచి ప్రారంభమయ్యే ఈ టీ 20 లీగ్‌కు దూరమైంది.



చైనా సత్తా చూపిస్తా : జుల్ఫికర్

న్యూఢిల్లీ: ఓటమి ఎరుగని ప్రొ బాక్సర్ విజేందర్ సింగ్ చేసిన చైనా ప్రొడక్ట్ వా ్యఖ్యలపై అతడి చైనా ప్రత్యర్థి జుల్ఫికర్ మైమైతియాలి ఘాటుగా స్పందించాడు. ఈ ఇద్దరూ ఆగస్టు 5న ముం బయిలో బ్యాటిల్ గ్రౌండ్ ఆసియా పేరుతో నిర్వహించే భారీ బౌట్‌లో తలపడనున్నారు. బౌట్ కు ముందు ఒకర్నొకరు మాటలతో కవ్వించు కుం టున్నారు. నా కోసం ప్రార్థించండి. మరో నాకౌట్ చేసేందుకు 100 శాతం పోరాడతా. ప్రత్యర్థి (జుల్ఫికర్)ని 45 సెకన్లలో నాకౌట్ చేసేందుకు ప్రయత్నిస్తా. ఎందుకంటే చైనా ఉత్పత్తులు ఎక్కువకాలం మన్నికగా ఉండవు మరి..!అని విజేందర్ అన్నాడు. దీనిపై స్పందించిన జుల్ఫి కర్ చైనీయుల సత్తా ఏంటో విజేందర్‌కు చూపిస్తా. సమయం వచ్చినప్పుడు చైనా సామర్థ్యం ఏంటో చూపించాం. విజేందర్ గుణపాఠం నేర్చుకోవడానికి సమయం ఆసన్నమైంది. విజేందర్ ఆగస్టు 5న మీ ఇంటికొస్తున్నా..నాబెల్ట్‌తో మీ బెల్డ్ కూడా తీసు కెళ్తా..తొలి రౌండ్‌లోనే నిన్ను ఓడిస్తానని ఘాటుగా బదులిచ్చాడు.

తెలుగు టైటాన్స్ వరుసగా మూడో ఓటమి

యుపి చేతిలో పరాజయం

మరో మ్యాచ్‌లో ఢిల్లీపై గుజరాత్ గెలుపు

హైదరాబాద్: ప్రో కబడ్డీ 5వ సీజన్‌లో తెలుగు టైటాన్స్ జట్టు వరుస ఓటములతో కొట్టుమిట్లాడుతోంది. ఇప్పటికే బెంగుళూరు, పాట్నా జట్లపై ఓడిపోయిన తెలుగు టైటాన్స్ తాజాగా మంగళవారం యు.పి.యోదా జట్టు చేతిలో పరాజయం పాలైంది. టోర్నీలో భాగంగా యుపి జట్టు తెలుగు టైటాన్స్ మధ్య జరిగిన పోరులో పై 31-18 తేడాతో యుపి జట్టు విజయం సాధించింది. టైటాన్స్ జట్టు 13 రైడ్ పాయింట్లు, 4 టాకిల్ పాయింట్లు, ఒక అదనపు పాయింట్ సాధించగా యుపి జట్టు 17 రైడ్ పాయింట్లు, 11 టాకి పాయింట్లు, రెండు ఆల్ అవుట్ పాయింట్లు, ఒక అదనపు పాయింట్ సాధించింది. తెలుగు టైటాన్స్‌లో రాహుల్ చౌదరి అత్యధికంగా 7పాయింట్లు సాధించగా...యుపి జట్టులో నితిన్ తోమర్ 6, రిశాంక్ దేవడిగా, నితీష్ కుమార్‌లు చెరో 5పాయింట్లు సాధించారు. మ్యాచ్ ఆరంభం నుంచి యుపి జట్టు ఆధిపత్యం కొనసాగించింది.

తొలి అర్థభాగంలో యుపి 12 పాయింట్లు సాధించగా...తెలుగు టైటాన్స్ 11 పాయింట్లు సాధించింది. మలి అర్థభాగంలో యుపి 19పాయింట్లు సాధించగా తెలుగు టైటాన్స్ కేవలం 7పాయింట్లు సాధించింది. దీంతో యుపి జట్టు 13 పాయింట్ల ఆధిక్యంతో గెలుపొందింది. మరోమ్యాచ్‌లో గుజరాత్ పర్యానె జియెంట్స్, దబాంగ్ ఢిల్లీ కెసి జట్ల మధ్య జరిగిన పోరులో ఢిల్లీపై గుజరాత్ 26-20తో గెలుపొందింది. గుజరాత్ జట్టు 10 రైడ్ పాయింట్లు, 9టాకిల్ పాయింట్లు, 4 ఆల్ అవుట్ పాయింట్లు, 3 అదనపు పాయింట్లు సాధించగా....ఢిల్లీ జట్లు 11 రైడ్ పాయిం ట్లు, 5టాకిల్ పాయింట్లు, 2 ఆల్ అవుట్ పాయింట్లు, 2 అదనపు పాయింట్లు సాధించింది. గుజరాత్ జట్టులో ఫజెల్ 4, సచిన్ 3 పాయింట్లు సాధించగా...ఢిల్లీ జట్టుఓ ఆర్ శ్రీరామ్ 5, సునీల్ 2పాయింట్లు సాధించారు. మ్యాచ్ తొలి అర్థభాగంలో గుజరాత్ 15పాయింట్లు, ఢిల్లీ 5పాయింట్లు సాధించగా, మలి అర్థభాగంలో గుజరాత్ 11, ఢిల్లీ 15పాయింట్లు సాధిం చింది. దీంతో ఢిల్లీపై గుజరాత్ 6పాయింట్ల తేడాతో విజయం సాధించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.